Lalithaa
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 144, పేజీలు : 12 వెల : 6.50

Lalithaa
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

Lalithaa

# వజ్రాభరణాల వేడుక!

## అన్ని షోరూంలలో




క్యారెట్‌కు
రూ.4000 తగ్గింపు
రూ.~~62000~~ రూ.58000

## V.A. గ్రాముకు రూ.1500 మాత్రమే

ఈ సదావకాశం కొన్ని రోజులు మాత్రమే!

### తయారీధరకే వజ్రాభరణాలు

మార్కెట్‌లోని ఇతర షోరూంలతో మా డిజైన్లను,
ధరలను పోల్చిచూస్తే సంభ్రమాశ్చర్యానికి గురవుతారు!
మునుపెన్నడూ చూడనిస్థాయిలో విస్తృతశ్రేణి వజ్రాభరణాల
కలెక్షన్లు. హారం, నెక్లెస్, చోకర్లు, గాజులు, జుమ్కీలు, ఉంగరాలు..
ఇంకా ఎన్నెన్నో ప్రత్యేకమైన డిజైన్లు.



### మా ధరలతో చెక్ చేయండి!

లలితాలో మార్కెట్‌లో కంటే క్యారెట్‌కు అతి తక్కువ ధర. ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు. V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

### నాణ్యత సర్టిఫికెట్

షోరూంవాళ్ల సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

### కలర్ & క్లారిటి

E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటి వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

### ఎక్స్ఛేంజ్ పాలసి

వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

## లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

బంగారం • వజ్రం • వెండి

KIRAN'S LIFE STORY
https://youtu.be/YxLdltxfQN4

# బంగారు నగలు కొనే విధానంలో మార్పు రావాలి!

మీరు కష్టపడి సంపాదించిన డబ్బుతో నగలు కొంటున్నారు. అందువల్ల తగిన సమయం కేటాయించి కొనండి. లలితా జ్యువెల్లరిలో ఎస్టిమేట్ స్లిప్ మరియు మొబైల్ ఫొటో తీసుకుని నాలుగైదు షోరూంలలో పోల్చి చూడండి. ఎక్కడ తక్కువ ధరకు లభిస్తుందో అక్కడ కొనండి. అధిక తరుగుకు, అధిక ధరలకు స్వస్తి పలకండి.

**చెయిన్, గాజులు, నెక్లస్, చోకర్స్, హారం, వంకీ, ఒడ్డాణం, ఉంగరాలు, కమ్మలు, జుమ్కీలుతో పాటు పలురకాల నగలు లక్షలాది సంఖ్యలో మా కొత్త షోరూంలలో ఉన్నాయి.**

11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

## ధన వందనం

**బంగారం ధర పెరిగినా మీకే లాభం, తగ్గినా మీకే లాభం**

| ఏ నగ అయినా కానీ | ఒక నెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో |
|---|---|
| **50%** తరుగు(V.A.) లేదు | **50%** బోనస్ |

చిన్న వాయిదాలు: రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000 / రూ.10000

అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్

**ఖర్చు లేకుండా, ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!**

**100% V.A. లేదు!**

5 నుంచి 11 నెలలలోపు ఎప్పుడైనా ఈ పథకాన్ని ముగించుకుని లబ్ధి పొందొచ్చు!

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.

పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!

**99%**

**వెండి వస్తువులకు తరుగు లేదు!**



## లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

BIS 916 హాల్‌మార్క్ | లక్షలాది డిజైన్లు!

వైజాగ్: 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. విజయవాడ: 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133.
గాజువాక: 10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 91333 23009. విజయనగరం: ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 08922-256123.
రాజమహేంద్రవరం: 20-25-3, కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799.
కాకినాడ: 21-9-16, బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123. శ్రీకాకుళం: 8-12-8, గొర్లెవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799.
గోపాలపట్నం: 2-122, బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550. అనంతపురం: 15/340, సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
ఒంగోలు: 37-1-175(1), కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224405. నరసారావుపేట: 9-1-93, రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123.
చిత్తూరు: 15-359, చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 91333 23018. అనకాపల్లి: 14-9-5, ట్రంక్ రోడ్. ఫోన్: 0892-4226678 / 79.
సూళ్లూరుపేట: 12-153, జీఎన్‌టీ రోడ్. ఫోన్: 9966100553 / 0862-3243244. గూడూరు: 1 & 3, హాస్పిటల్ రోడ్. ఫోన్: 9966100551 / 0862-4229699.
నెల్లూరు: 1490, మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్. ఫోన్: 9966100556 / 0861-2314233.

హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్- అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040 29334505.
సోమాజిగూడ- 6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.
కూకట్‌పల్లి- 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040 - 2384 2277 / 2200 / 2299.
చందానగర్ - 2-132, ఇన్ఫినిటి మాల్ ఫోన్: 7799775815
నిజామాబాద్: ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

Lalithaa®

www.lalithaajewellery.com

Customer Care
90 99 999 916

24-06Pg3exHMNWJQE:Layout 1 6/24/23 12:37 AM Page 1

సామాజిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
24-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 144, పేజీలు : 12 వెల : 6.50

2050 నాటికి 130 కోట్ల మందికి డయాబెటిస్

ఒడిశా దుర్ఘటన.. 5గురు అధికారులపై వేటు

## బిజెపిపై సమర శంఖారావం



# 17 విపక్షాల ఉమ్మడి పోటీ

### మహాకూటమి తొలి భేటీ నిర్ణయం

### తదుపరి సమావేశం వచ్చేనెల సిమ్లాలో

### ఆర్డినెన్స్‌పై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలన్న ఆప్

### వేర్వేరు ప్రణాళికలతో సమైక్యంగా ముందుకు: ఖర్గే

### బిజెపిని గద్దె దించడమే మా ప్రణాళిక: మమత



శుక్రవారం పాట్నాలో జరిగిన విపక్ష కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, నితీష్, లాలూ యాదవ్

**పాట్నా, జూన్ 23:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసి ఓడించి మహాకూటమి ప్రభుత్వం ఏర్పాటుదిశగా ముందుకు సాగాలని విపక్ష ఐక్యకూటమి నిర్ణయించింది. శుక్రవారం పాట్నాలో జరిగిన 17 పార్టీల అధినేతల సమావేశంలో 2024 లోక్‌సభ ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొనాలని, బిజెపిని కట్టడిచేసేందుకు అభిప్రాయభేదాలను పక్కనపెట్టాలని సూచించారు. నాలుగు గంటలపాటు జరిగిన సమావేశంలో 17 పార్టీల నాయకులు వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేసారు. సమిష్టిపోరాటానికి స్పష్టమైన ప్రణాళికతో మరోసారి కూటమి సమావేశం జరుగుతుందని, సామరస్యవాతావరణంలో సమావేశం జరిగిందని, నేతలు మంచి అభిప్రాయాలు వ్యక్తంచేసారని బీహార్‌సిఎం నితీష్‌కుమార్ పేర్కొన్నారు. 17 పార్టీలు సమష్టిగా పోరాడి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని నిర్ణ ≫4



అమెరికన్ కాంగ్రెస్ ఉభయసభల్లో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

## విభిన్న జాతుల విశిష్ట మాలిక.. అమెరికా

### భారతీయ మూలాలున్నవారు ఇక్కడ లక్షల్లో..

### చరిత్ర సృష్టించిన కమలా హ్యారిస్

### ఉభయసభల ప్రసంగంలో ప్రధాని మోడీ

### మోడీ ప్రసంగాన్ని ఉత్సుకతతో ఆలకించి చప్పట్లు చరిచిన చట్టసభల సభ్యులు

**వాషింగ్టన్‌డిసి:** అమెరికా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విభిన్న జాతులను అక్కున చేర్చుకుని సమానత్వం పాటించిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. అమెరికా కలల్లో వారిని భాగస్వాములు చేసిందన్నారు. భారతీయ మూలాలున్న లక్షలమంది అమెరికాలో ఉన్నారని, వారిలో కొందరు ఈసభలో ఉన్నారన్నారు. నావెనుక ఉన్న వ్యక్తి కమలా హ్యారిస్ చరిత్ర సృష్టించారని అన్నారు. అమెరికా కాంగ్రెస్ ఉభయసభల నుద్దేశించి ప్రధాని మోడీ గంటసేపుపైగా ప్రసంగించారు. ఆయన భిన్నమైన అంశాలను ప్రస్తావించారు. ప్రసంగంలో అనేకసార్లు సభ్యులు లేచి నిలబడి చప్పట్లు చరిచారు. రాజకీయ నాయకులుగా విభేదాలు ఉండవచ్చని కానీ దేశానికి సంబంధించి ఒకే స్వరంతో ఉండాలన్నారు. ఆలోచనలు ≫4

## అర్హులకు సంక్షేమ ఫలాల కోసమే

# జగనన్న సురక్ష

### లాంఛనంగా ప్రారంభించిన సిఎం జగన్

### 'జగనన్నకు చెబుదాం'కు అనుసరణే తాజా కార్యక్రమం

### 'నవరత్నాలు' ద్వారా రూ.2.16కోట్ల మందికి లబ్ధి

### జులై1 నుంచి సురక్ష క్యాంపులు: సిఎం జగన్



శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వర్చువల్‌గా జగనన్న సురక్షను ప్రారంభిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వచ్చినట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. రేషన్ కార్డులు, పెన్షన్లు కోసమే అందించగలుగుతున్నామన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని సీఎంజగన్ లాంఛనంగా ప్రారంభించారు. వర్చువల్ పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన తరువాత ఆయన వివిధ జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, ఎంఎల్ఎలతో ఈ సందర్భంగా ≫4

### కడపలో పట్టపగలే దారుణం..

### కత్తులతో పొడిచి

## వైఎస్సార్సీ కార్యకర్త హత్య

### భూ తగాదాలు, సెటిల్‌మెంట్లే కారణమా?

**కడప క్రైం, జూన్ 23, ప్రభాతవార్త:** ఏపీ ముఖ్యమంత్రి సొంతజిల్లా అయిన వైఎస్ఆర్ జిల్లాలో శుక్రవారం ఉదయం దారుణం చోటు చేసుకుంది. పట్టపగలే కడప నగరం సంధ్యా సర్కిల్‌లో వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన చిన్న నాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి(42)ని గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాతకంగా కత్తులతో దాడి చేసి హత్య చేశారు. ఇతను రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు. ఈ ఘటన కడపలో తీవ్ర కలకలం రేపింది. పట్టపగలే నలుగురు వ్యక్తులు విచక్షణారహితంగా కత్తులతో దాడి చేయడంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. దాడి జరుగుతున్న సమయంలో ఏమి చేయాలో తెలియక భయంతో పరుగులు తీశారు. ఇటు స్థానికులు, అటు పోలీసులను ఒక్క సారి ఉలిక్కిపడేలా చేసింది. వివరాల్లోకి వెళ్తే.. వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డి పల్లెకు చెందిన చిన్ననాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి వైసీపీ కార్యకర్తగా పని చేస్తున్నాడు. ఇతను కడప నగరంలోని మారుతీనగర్‌లో గత 12 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. శ్రీనివాసులు రెడ్డికి మరో వర్గానికి చెందిన వారితో భూ తగా దాలో మనస్పర్థలున్నాయి. ≫4

## టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

### రాష్ట్ర వ్యాప్తంగా 63.10శాతం మంది ఉత్తీర్ణత

**విజయవాడ,జూన్23, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ టెన్త్‌అడ్వాన్స్‌డ్ సప్లిమెంటీ ఫరీక్షల ఫలితాలను విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. ఈనెల రెండు నుంచి 10వ తేదీవరకు ఈ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను కేవలం 12రోజుల వ్యవధిలో విడుదల చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.87 లక్షల మంది విద్యార్థులుసప్లిమెంటరీ పరీక్షలురాసారు. వీళ్ళలో 118588మంది విద్యార్థులు పరీక్షలు పాసయ్యారు. ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి ఈ విషయాన్ని తెలియజేసారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత శాతం 63.10శాతంఉంది. 110210మంది బాలురు పరీక్షలు రాయగా 65372 మంది ఉత్తీర్ణులయ్యారు. 77713మంది బాలికలు పరీక్షలు రాయగా వారిలో 53216 మంది పరీక్షలు పాసయ్యారు. ఈ పరీక్షలో బాలురకంటే 9.16శాతంమంది బాలికలు అధికంగా ఉత్తీర్ణత సాధించారు. మొత్తం ఫలితాల్లో అత్యధికంగా ప్రకాశంలో 91.21శాతంఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా కృష్ణాజిల్లాలో 40.56 శాతం ఉత్తీర్ణతను సాధించారు. టెన్త్‌అడ్వాన్స్‌డ్ సప్లిమెంటీ ఫరీక్షల ఫలితాలను సంబంధిత వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

## ప్రపంచ స్థాయిలో పాఠశాల విద్యార్థులు

### ఇటిఎస్‌తో సర్కార్ ఒప్పందం

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ స్థాయి విద్యా విధానాన్ని(గ్లోబల్ ఎడ్యుకేషన్) ప్రభుత్వ పాఠశాలల్లోకి అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహ నరెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యారంగంలో మరో విప్లవాత్మక అడుగుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ విద్యార్థులకు టోఫెల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంలో శిక్షణ, నిర్వహణలకు ప్రముఖ అంతరా జతీయ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్(ఈ టీఎస్)తో రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్ సమ క్షంతో ఒప్పందం చేసుకుంది. ఈటీఎస్ తరపున సీఆరోవో లీజో సామ్ ఓమెన్, సీనియర్ డైరెక్టర్ అలాన్ డామస్ ప్రభుత్వం తరపున సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావులు ఒప్పందంపై సంతకాలు చేసారు. ఈ సందర్భంగా సీఎం జగన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పూర్వ ప్రాథమిక వ్యవస్థ నుంచే అను హ్యామైన మార్పులు తీసుకుని వచ్చామన్నారు. మూడవ తరగతి నుంచి విద్యార్థులకు సబ్జెక్ట్ టీ చర్లతో బోధన చేయిస్తున్నట్లు తెలిపారు. విద్యా ర్థులకు 8వ తరగతి నుంచి ట్యాబ్‌లు అంది స్తున్నట్లు తెలిపారు. టోఫెల్‌తో ఒప్పందంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య ≫4

## ఆలయ నిర్మాణాలకు రూ.120కోట్లు

### రూ.861కోట్ల విరాళాలు, రూ.603కోట్లు బ్యాంకుల్లో డిపాజిట్లు



### శ్రీవాణి ట్రస్ట్ విరాళాలపై శ్వేతపత్రం

### తిరుమలలో టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా నూతన ఆలయాల నిర్మాణం, పాడుబడిన ఆలయాల పునరుద్ధరణ కోసం ఏర్పాటుచేసిన "శ్రీవాణిట్రస్ట్"విరాళాలు, డిపాజిట్లు, వ్యయంచేసిన నిధులవివరాలపై సమగ్రంగా శ్వేతపత్రం విడుదల చేశారు. 2019వ సంవత్సరం నుంచి గత మేనెలాఖరు వరకు శ్రీవాణి ట్రస్ట్‌కు 861 కోట్ల రూపాయలు విరాళాల రూపంలో రాగా, ఇందులో 603కోట్లు రూపాయలు బ్యాంకుల్లో డిపాజిట్లు రూపంలో ఉన్నాయి. డిపాజిట్లపై 36కోట్ల రూపాయలు వడ్డీ లభించగా ఇందులో దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణానికి 120కోట్ల రూపాయలు వ్యయం చేశారు. శ్రీవాణిట్రస్ట్ విరాళాలపై, నిధుల వ్యయంపై రూపొందించిన శ్వేతపత్రాన్ని శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాకు విడుదలచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి తీర్మానం 388 ప్రకారం దేశవ్యాప్తంగా ఎస్‌సి, బిసి, గిరిజన, మత్స్యకారుల నివాసముంటున్న ప్రాంతాల్లో నూతన ఆలయాలు నిర్మించడం, పురాతన దేవాలయాల పునరుద్ధరణ, చిన్నఆల యాల (భజన మందిరాలు)నిర్మాణానికి తోడ్పాటు అందించే ప్రధాన లక్ష్యంతో శ్రీవాణికి 10వేల రూపాయలు విరాళమిచ్చిన దాతలకు ఒకసారి విఐపి బ్రేక్ దర్శనం కల్పించాలని, 500 రూపాయలు దర్శన టిక్కెట్ వసూలు చేయా లని నిర్ణయించిందన్నారు. 2019వ సంవత్సరం నుండి ట్రస్ట్ కార్యాచరణ ప్రారంభమైందన్నారు. ఈ ఏడాది మే నెల 31వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో భక్తులు 861కోట్లు రూపాయలుపఐగా విరాళాలు అందించారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా 8.25లక్షలమంది భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. 176 పురాతన ఆలయాల పునరుద్ధరణకు 93కోట్లు రూపాయలు మంజూరు చేశామన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఒక్కొక్కటి 10 లక్షల రూపాయలతో 2,273 ఆలయాల నిర్మాణానికి ఆమో దం తెలిపామన్నారు. వీటిలో 1,953 ఆలయాలను రాష్ట్ర దేవాదా యశాఖ, 320 ఆలయాలను సమరసత సేవా ఫౌండేషన్ నిర్మిస్తున్నాయని వివరించారు.

**పూర్తి పారదర్శకంగా శ్రీవాణిట్రస్ట్ నిర్వహణ:** హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన పూర్తి పారదర్శకంగా నడుస్తోందని, శ్రీవాణిట్రస్ట్‌ను కూడా పారదర్శకంగా నిర్వహిస్తున్నామనడానికి తార్కాణమే శ్వేతపత్రం విడుదల చేయడం జరిగిందని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పష్టం చేశారు. శ్రీవాణి నిధుల వినియోగంపై సందేహాలను నివృత్తి చేసేం దుకు తాము సిద్ధంగా ఉన్నామని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కొందరు స్వార్థప్రయోజనాల కోసం చేస్తున్న నిరాధర ఆరోపణలపై నమ్మ వద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఆలయాల నిర్మాణానికి ,దళారీ వ్యవ స్థను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్‌లో దర్శన విధానాన్ని ప్రారంభిం చామన్నారు. 70మంది దళారులను అరెస్టుచేసి, దళారులపై 214 కేసులు నమోదు చేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కు భక్తులుఇచ్చిన విరాళాలకు రెండు రశీదులు ఇస్తున్నామని వివరించా ≫4



## టైటాన్ అన్వేషణా విషాదాంతమే

### ఐదుగురు సాహసయాత్రికులూ మృతి





శుక్రవారం పి.గన్నవరంలో అభిమానుల మధ్య పవన్

## అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం మారాలి

### అంబాజీపేట, పి.గన్నవరంలో పవన్

### వారాహి యాత్ర కొనసాగించిన జనసేనాని

**అంబాజీపేట (పి.గన్నవరం)జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని పాలించే నాయకుడు భాధ్యతగా లేకుంటే అవినీతి, అరాచకం రాజ్యమేలుతుందని, వైసీపీ ప్రభుత్వం కళ్ళకు గంతలు కట్టుకుని పాలన సాగిస్తూ అంతా మంచే జరుగుతుందని మురిసిపోతోందని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ తీవ్రంగా విమర్శించారు. ఈ నెల 14 నుండి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో చేపట్టిన వారాహి యాత్రలోభాగంగా అంబాజీపేట నుండి పి.గన్నవరం వరకూ శుక్రవారం రోడ్‌షో నిర్వహించారు. అడుగడుగునా వీర మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా పి.గన్నవరంలో జనసేనాని పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభు త్వంపై తీవ్ర విమర్శలు చేసారు. రాష్ట్రంలో అభివృద్ధిని విస్మరించి పాలన చేసిందని, గూం డాలను, రౌడీ లను పోషిస్తూ అరాచకం సృష్టిస్తోందని దుయ్యబట్టారు. అంకుశంగా గుచ్చేవాడు ≫4

24-06Pg7exHMNWJQE:Layout 1 6/24/23 12:34 AM Page 1





శుక్రవారం పాట్నాలో విపక్ష సమావేశానికి హాజరైన రాహుల్ను ఆహ్వానిస్తున్న నితీష్ కుమార్

# 17 విపక్షాల ఉమ్మడి పోటీ

యించినట్లు నితీష్ వెల్లడించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ఖర్గే మాట్లాడుతూ తదుపరి కూటమి సమావేశం వచ్చేనెలలో హిమాచల్ప్రదేశ్లోని సిమ్లాలో జరుగుతుందని ప్రకటించారు. ముందుకు పోయేందుకు వీలుగా ఒక సమిష్టి వ్యూహాన్ని అజెండాను రూపొందించి వచ్చే సమావేశంలో చర్చిస్తామని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. ప్రతిపక్షాలు వేరువేరు ప్రణాళికలతో ముందుకువెళుతున్నాయని, దీనివల్ల కేంద్రంలో బిజెపిని గద్దెదించడం సులువవుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ మామధ్య అభిప్రాయభేదాలున్నప్పటికీ కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, కొన్ని సడలింపులతోపాటు మా సిద్ధాంతాలను విస్తరించని విధానంతో ముందుకుపోతున్నట్లు తెలిపారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి టీఎంసి అధినేత్రి మమత బెనర్జీ మాట్లాడుతూ పాట్నాలో చేపట్టిన మొదటి సమావేశం ఏదైనా సరే జాతీయ స్థాయి ఉద్యమాలకు పునాదులు వేసిందని మేమంతా సమిష్టి కృషితో బిజెపి వ్యతిరేకపోరాడేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆర్జెడి నేత లాలూప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు సమైక్యంగా బిజెపి, ఆర్ఎస్ఎస్లకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకునారని తెలిపారు. ప్రజలు మద్దతుతోనే తాము బిజెపి ఆర్ఎస్ఎస్లతో పోరాటానికి తెగించినట్లు తెలిపారు. దేశ సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే ప్రధానిమోదీ అమెరికాలో మంచిగంధం పంపిణీచేస్తున్నారని ఇపుడు నేను ఆరోగ్యంగా ఉన్నానని, మోదీపై పోరాటానికి సిద్ధమేనన్నారు.

**ఆర్డినెన్స్పోరాటంపై కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేయాలి: ఆప్ కేజ్రీవాల్**

ఢిల్లీప్రభుత్వంలోని పాలనా వ్యవస్థపై అధికారుల బదలీలు, మార్పులకుసంబంధించి తీర్పునకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన ఆర్డినెన్స్పై పోరాటానికి కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేయాలని ముఖ్యమంత్రి కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్మాన్లు స్పష్టంచేసారు. భవిష్యత్లో ఐక్యకూటమి నిర్వహించే సమావేశాలకు ఆమ్ ఆద్మీపార్టీ హాజరుకావాలంటే కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేసేంతవరకు తాము కూటమికి దూరంగానే ఉంటామని చెప్పారు. కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్ను బ్లాక్ ఆర్డినెన్స్గా నిర్ణయించి రాజ్యసభలోని 31 మంది ఎంపిలు తమకు మద్దతిస్తే తప్ప తాము కూటమి సమావేశంలో పాల్గొనేదిలేదని అన్నారు. మోదీ ప్రభుత్వంతో వెళుతుందా లేక ఢిల్లీ ప్రజలతోనా అన్నది కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకోవాలని అన్నారు. కాగా శుక్రవారం నాటి సమావేశంలో ఎక్కువమంది నాయకులు ఆర్డినెన్స్ను తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేసారు. కాంగ్రెస్ మౌనం అనుమానాలకు తావిస్తోందని, కాంగ్రెస్ ఈ బిల్లుపై ఓటింగ్కు దూరంగా ఉంటే ప్రజాస్వామ్యంపై మరింత దాడి జరుగుతుందని ఇద్దరు సిఎంలు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ ఇలాంటి అంశాలప్రస్తావనకు ఈ సమావేశం వేదిక కాదని, పార్లమెంటు సమావేశాల సమయంలోనే ఈబిల్లుపై చర్చిస్తామని స్పష్టంచేసారు. మద్దతివ్వాలా వద్దా అన్నది బయట నిర్ణయించకూడదని, పార్లమెంటులోనే నిర్ణయించాలన్నారు. పార్లమెంటు సమావేశాలకు ముందు అన్ని పార్టీలు కూడా ఏఏ అంశాలు లేవనెత్తాలని, సమిష్టిగా ఎదుర్కొనాలని నిర్ణయిస్తాయని ఖర్గే పేర్కొన్నారు. అఖిలపక్ష సమావేశాల్లో పార్టీ నేతల ప్రస్తావిస్తారన్న అంశం వారికికూడా తెలుసని అన్నారు.

# జగనన్న సురక్ష

మాట్లాడారు. ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలకు అర్హులందరికి ఉండాలన్నారు. వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచి చేయడమూ జగనన్న సురక్ష తీసుకొచ్చామన్నారు. అర్హత ఉండి కూడా, చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్లకు లబ్ధి చేకూరుస్తామన్నారు. 'నవరత్నాలు' ద్వారా రూ.2.16 కోట్లు మందికి లబ్ధి అందించామన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా బటన్ నొక్కి అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. పేదవాడికి మంచి జరగాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. పేదల వల్ల ప్రేమ చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. లంచాలకు తావులేకుండా 600 రకాల పౌర సేవలు అందిస్తున్నామన్నారు. అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ,వార్డు సచివాలయాల్లో నెల రోజులపాటు 'జగనన్నకి చెబుదాం' కార్యక్రమానికి కొనసాగింపుగా జగనన్న సురక్ష జరుగుతుందన్నారు. ప్రతి సచివాలయంలోను క్యాంప్ నిర్వహించే విధంగా ఏర్పాటు చేసామన్నారు. దీనికోసం 1902 హెల్ప్డెస్క్ కూడా ఏర్పాటు చేసామన్నారు. సమస్యలేమైనా ఉంటే ఈ నెంబర్కు డయల్ చెయవచ్చన్నారు. జూలై 1వ తేది నుంచి ఈ క్యాంపులు జరుగుతాయన్నారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో ప్రధానంగా 11 సేవలు, ధ్రువీకరణ పత్రాలు జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని నిర్ణయం తీసుకున్నామన్నారు. నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ముందుగా మనం ప్రకటించినట్టే ఈ నెల 24 నుంచే వాలంటీర్లతో పాటుగా సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్తి ఈ కార్యక్రమాన్ని వివరిస్తారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు(కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆన్లైన్లో భూవివరాలు నమోదులో మార్పులు, చేర్పులు (భూకొనుగోలు అనంతరం ఆన్లైన్లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధృవీకరణపత్రాలు, ఫ్యామిలీ మెంటరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్లో మొబైల్ నంబర్ అప్డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సీసీఆర్సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు. సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతిపౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమంటున్నారు. ఈ క్యాంపు ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయనుందన్నారు. రాష్ట్రంలోని 1.6కోట్ల కుటుంబాల వద్దకే అధికారులు వెళ్ళనున్నారు. ఈ సురక్ష క్యాంపులు, 15వేల సచివాలయాల్లో నిర్వహిస్తామని సీఎం జగన్ పునరుద్ఘాటించారు. ముందుగా గుర్తించబడిన పత్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు. 100 శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలను సత్వర పరిష్కారం చూపడమూ ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్లి సమస్యలను పరిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికారులు, 26 ప్రభుత్వ అధికారులు పాల్గొంటారు. వారంతా ఇంటింటికి సందర్శించనున్నారు. 2.6లక్షలకుపైగా వాలంటీర్లు, 7.5 లక్షలకు పైగా గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, 1.6కోట్ల కుటుంబాలను కలుసున్నారు. మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు. 75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరించనున్నారు. క్యాంపులు జరుగుతున్నప్పుడు ఎంఎల్ఏలు వాటిని సందర్శిస్తారన్నారు. అన్ని క్యాంపుల్లో కుడా జరిగే సేవలపై జిల్లా కలెక్టర్లు రోజు వారి సమీక్ష చేస్తారన్నారు. వారానికి ఒక రోజు సీఎంఓ, చీఫ్ సెక్రటరీలు మానిటరింగ్ చేస్తారు. సచివాలయాల్లో క్యాంపులో నిర్వహించేప్పుడు సదుపాయల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాంపులు జరుగుతున్నప్పుడు కచ్చితంగా ఎమ్మెల్యేలు సందర్శించాలన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన సమస్యలను ఇదే కార్యక్రమంలో మిళితం చేసి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, పురపాలకశాఖ మంత్రి ఆది మూలపు సురేష్, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాథ్రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్ సమక్షంలో ఇటీఎస్తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పంద దృశ్యం

# ప్రపంచ స్థాయిలో పాఠశాల విద్యార్థులు

అందుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగం మారబోతుందన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతిభను కనపర్చిన 22,710మంది విద్యార్థులను సత్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పెత్తందార్ల చేతిలో బందీ అయిన విద్యా వ్యవస్థలో ప్రస్తుతం తమ ప్రభుత్వం మంచి మార్పులు తెచ్చిందన్నారు. రూ.లక్షల్లో విద్యార్థులనుంచి డబ్బులు గుంజే కార్పొరేట్ పాఠశాలల కన్నామిన్నగా పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ బడుల్లో వసతులు కల్పించిందన్నారు. ఇంగ్లీషు మీడియం తీసుకొచ్చి, డిజిటల విద్యను ప్రవేశపెట్టి మెరుగైన విద్యనందిస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబం నుంచి ఒక డాక్టర్, ఒక ఇంజినీర్, ఒక కలెక్టర్, ఒకసైంటిస్ట్, ఒక ఎంటర్ప్రైన్యూర్, ఒక లీడరు వంటి ఆణిముత్యాలు రావాలన్న తపన, తాపత్రయంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆన్లైన్తో పాటు ఆఫ్లైన్లో బైజూస్ సంస్థతోచేసుకున్న ఒప్పందం ద్వారా కరిక్యులమ్లో బైజూస్ కంటెంట్ను అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డైరెక్టర్ అలాన్ డామస్ మాట్లాడుతూ ఏపీలో విద్యారంగ స్వరూపాన్ని మార్చే కార్యక్రమం ఇదన్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో నైపుణ్యాల వృద్ధికి ఈటీఎస్ 75 ఏళ్ళగా పని చేస్తోందన్నారు. విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, సర్వశిక్షాభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టరష్ నిధి మీనా, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# ప్రభుత్వం మారాలి

నాయకుడిగా ఉంటే అందరూ బాద్యతగా పనిచేస్తారన్నారు. కోనసీమలో నూతనంగా ఏర్పడిన జిల్లాకు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పేరు పెట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బాద్యతగా వ్యవహరించక పోవడంతో ఎంతో మంది యువత భవిష్యత్ నాశనమయ్యిందన్నారు. యువతులు, మహిళలను హత్యలు, మానభంగాలు చేసేవారిని ఉదాశీనంగా వదిలిపెట్టి కోనసీమలో జరిగిన అల్లర్లలో పాల్గొన్నారని సుమారు 250 మంది యువకులపై అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు. అల్లర్లు, అరాచకం చేసినట్లు నిరూపితమైతే తప్పకుండా శిక్షించాలని, అక్రమంగా యువకులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం గంజాయిని ప్రోత్సాహిస్తుందని, గంజాయికి గేట్వేగా' కాకినాడ' విరాజిల్లుతోందని ఆరోపించారు. అధికార పక్షం అండగా లేకుంటే గంజాయి వ్యాపారం జరగదన్నారు. గంజాయిని అరికట్టే బాద్యతను తీసుకున్న నిజాయితీ కలిగిన పోలీస్ అధికారులను బదిలీల బాట పట్టించారన్నారు. దళితులకు మేనమామగా చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి దళితులకు చెందిన ఎన్నో పథకాలను ఎందుకు రద్దు చేసారని ప్రశ్నించారు. డాక్టర్ బి.అర్.అంబేడ్కర్ విదేశీ విద్యగా ఉన్న పేరులో అంబేడ్కర్ పేరును తొలగించి జగనన్న విదేశీ విద్యగా పేరు పెట్టుకున్నారన్నారు. అంబేడ్కర్ కంటే గొప్పవాడివా నువ్వు ..అంటూ సీఎంను ప్రశ్నించారు. రాష్ట్రంలో కుల వివక్ష కంటే మహిళా వివక్షే అధికంగా ఉందని, యువతులు, మహిళలకు ప్రాణ, మాన రక్షణలేకుండా పోయిందన్నారు. దశల వారీగా మద్యపానంను నిషేదిస్తానని, సొంత బ్రాండ్లతో నాసిరకం మద్యంను అధిక ధరలకు అమ్మకుంటున్నారని ఎద్దేవా చేసారు. కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ను చాలెంజ్గా తీసుకుంటానని, ఒక్కసారి జనసేన పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు. సీపీఎస్ను రద్దు చేస్తానని ఉద్యోగులను నిలువునా మోసం చేసారన్నారు. సీపీఎస్ రద్దుకు జనసేన కృషి చేస్తుందన్నారు. ఆరుగాలం కష్టించి పంటలు పండించే అన్నదాతలను కన్నీళ్ళు పెట్టిస్తున్నారని, రైతు బరోసా కేంద్రాలను రైతులకు భద్రత కల్పించే కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని పవన్కల్యాణ్ తెలిపారు. యువత అలోచించి ఓటు వేయాలని కోరారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:23/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 745243
2nd Prize Rs.7000/- 61474
3rd Prize Rs.3500/-
23794 29476 47498 49533 61268
68720 72328 77826 79915 80286
4th Prize Rs.200/-
0932 1131 1174 1767 2479 3942 4143
6064 7817 9299
5th Prize Rs.100/-
1056 1203 5590 6470 7913 8110 8292
8399 8716 8853
6th Prize Rs.50/-
0293 1206 2563 4796 6015 7208 9180
0360 1243 2757 4888 6033 7267 9499
0482 1330 2920 5002 6109 7614 9535
0500 1336 2932 5026 6151 7683 9733
0571 1399 2970 5044 6180 8059 9763
0604 1454 3099 5073 6293 8089 9796
0648 1506 3935 5148 6370 8141 9819
0660 1691 4153 5406 6378 8168 9889
0668 1975 4189 5456 6446 8261 9953
0816 2020 4414 5481 6473 8301 9997
0843 2022 4520 5594 6895 8375
0921 2027 4534 5651 6984 8537
0941 2358 4565 5689 7035 8653
1106 2386 4587 5981 7041 8677
1114 2431 4726 5997 7148 8765

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 531729
2nd Prize Rs.7000/- 25993
3rd Prize Rs.3500/-
12213 17094 29417 30151 37457
57130 69478 75293 88046 99166
4th Prize Rs.200/-
2110 2591 3348 4124 4172 4181 6936
8201 8308 9420
5th Prize Rs.100/-
0015 0669 0860 2562 4082 5314 5849
6547 7851 8481
6th Prize Rs.50/-
0005 1493 3578 4785 5975 7330 8601
0086 1540 3806 4805 6024 7444 8650
0221 2283 3892 4906 6129 7520 8761
0298 2288 3903 4970 6236 7681 9014
0305 2311 3981 5008 6323 7820 9100
0390 2741 3983 5041 6362 7843 9231
0453 2747 3992 5315 6774 7869 9235
0641 2773 4148 5417 6818 7921 9260
0846 2919 4209 5438 6901 8116 9927
0894 2933 4230 5579 6925 8176 9934
1129 3001 4448 5637 7060 8328
1206 3026 4539 5657 7065 8382
1336 3227 4601 5697 7162 8450
1337 3437 4614 5737 7167 8477
1389 3517 4668 5901 7291 8551

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:23/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 455497
2nd Prize Rs.7000/- 91669
3rd Prize Rs.3500/-
08393 27092 39887 48669 67632
73781 79537 80317 86845 99578
4th Prize Rs.200/-
1536 2992 3097 3529 3600 5007 5310
6730 6734 7187
5th Prize Rs.100/-
0770 2442 2813 3953 3988 4822 5014
5186 5927 9224
6th Prize Rs.50/-
0201 2128 3932 4981 6499 7591 8734
0293 2147 4019 5147 6546 7615 8757
0747 2225 4072 5485 6781 7697 8977
0902 2248 4132 5531 6810 7716 9241
1024 2648 4185 5637 6867 7804 9371
1126 2775 4328 5742 6875 7837 9396
1262 2847 4339 5833 6889 7838 9492
1399 2874 4383 6021 6935 7865 9592
1401 2963 4390 6208 7007 7946 9652
1705 3231 4465 6244 7111 8289 9960
1869 3478 4506 6320 7168 8464
1883 3557 4540 6369 7344 8554
1953 3662 4566 6382 7430 8660
2017 3742 4880 6397 7501 8688
2127 3913 4890 6418 7583 8724

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 689861
2nd Prize Rs.7000/- 27340
3rd Prize Rs.3500/-
03878 04331 05472 17604 49080
51607 69284 79961 81519 88570
4th Prize Rs.200/-
0162 0325 1656 1837 3302 4875 6419
7105 8636 9142
5th Prize Rs.100/-
0031 0744 1124 1776 2566 5865 7121
9028 9202 9756
6th Prize Rs.50/-
0038 1629 3340 4848 6951 7961 9226
0101 1658 3492 4985 7004 8196 9227
0329 1702 3590 5297 7040 8360 9257
0354 1792 3663 5324 7250 8424 9269
0572 1926 3707 5486 7304 8452 9323
0585 2176 3730 5569 7306 8477 9655
0653 2225 3828 5843 7374 8543 9672
0757 2550 3979 6038 7394 8568 9716
0828 2743 4069 6058 7508 8582 9788
1247 2856 4159 6364 7513 8695 9804
1360 2973 4288 6456 7543 8870
1442 3138 4460 6493 7657 8934
1490 3182 4659 6526 7842 9058
1496 3267 4675 6669 7851 9113
1510 3300 4733 6823 7861 9192

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:23/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 327358
2nd Prize Rs.7000/- 76478
3rd Prize Rs.3500/-
32042 38591 50425 51337 58477
70646 73747 75831 97727 97817
4th Prize Rs.200/-
0010 0516 1124 1927 1941 3014 3554
3733 4487 9639
5th Prize Rs.100/-
1480 1685 1930 2110 2389 2598 6877
6931 8627 9463
6th Prize Rs.50/-
0006 1405 3135 4480 5963 7499 9319
0033 1472 3388 4718 6031 7511 9433
0133 1486 3400 4765 6055 7536 9445
0504 1629 3414 4858 6248 7637 9561
0513 1735 3567 4934 6563 7685 9682
0616 1908 3586 5025 6709 7708 9711
0934 1915 3629 5079 6741 7838 9885
0935 1926 4037 5196 6905 7880 9906
1032 2123 4131 5411 6990 7979 9936
1147 2261 4190 5634 7095 8340 9951
1237 2270 4223 5643 7215 8758
1310 2643 4277 5736 7278 8761
1322 2691 4346 5854 7312 9034
1351 2931 4379 5890 7339 9085
1356 2933 4393 5930 7373 9288

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 175150
2nd Prize Rs.7000/- 39056
3rd Prize Rs.3500/-
06966 29169 31190 33038 36817
36980 50699 51575 57781 77643
4th Prize Rs.200/-
0931 2476 2645 3571 3947 4583 6530
7536 8455 9961
5th Prize Rs.100/-
0059 1843 2502 2540 2852 4105 5113
6327 6367 8284
6th Prize Rs.50/-
0005 1348 2838 4704 6189 7584 8885
0070 1381 2847 4753 6416 7706 8887
0227 1625 2870 4829 6460 7758 8954
0599 1663 2896 4833 6528 7870 9022
0670 1764 2945 5084 6853 7938 9290
0693 1920 3164 5278 6900 7993 9341
0702 1930 3303 5346 6910 8144 9355
0764 2007 3679 5442 6972 8283 9755
0800 2020 3864 5624 7011 8312 9882
0823 2152 4058 5763 7227 8320 9981
0828 2281 4131 5909 7254 8378
0994 2486 4307 5915 7307 8408
1001 2559 4322 6002 7313 8593
1119 2684 4625 6093 7337 8764
1250 2758 4691 6145 7532 8772

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:23/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 113918
2nd Prize Rs.7000/- 17962
3rd Prize Rs.3500/-
11162 30152 38320 49778 54341
62492 82817 83588 90000 96299
4th Prize Rs.200/-
0915 1878 3284 3667 3909 4755 5830
7565 9315 9376
5th Prize Rs.100/-
0530 0739 2984 3041 3541 5995 7017
8509 9649 9859
6th Prize Rs.50/-
0013 1109 2403 4707 5808 6894 9306
0017 1305 2901 4802 5873 7097 9400
0055 1326 3003 4931 5930 7637 9594
0154 1361 3127 4970 5981 7660 9674
0169 1396 3165 4998 6023 7907 9691
0289 1557 3230 5033 6030 8377 9749
0577 1643 3403 5109 6153 8451 9808
0646 1752 3488 5243 6184 8578 9844
0672 1788 3659 5269 6195 8753 9855
0913 1830 3736 5288 6232 8799 9885
0958 1861 3897 5318 6250 9012
0960 1986 4070 5434 6555 9014
0995 2150 4253 5528 6607 9052
1042 2309 4271 5548 6764 9111
1108 2310 4638 5801 6847 9270

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 783243
2nd Prize Rs.7000/- 33047
3rd Prize Rs.3500/-
06146 16930 21387 46078 51645
54511 57594 75878 77173 87348
4th Prize Rs.200/-
0354 1714 3058 5080 5887 7372 7633
8217 8660 9771
5th Prize Rs.100/-
0722 3600 4065 4854 5043 5098 7333
9223 9226 9313
6th Prize Rs.50/-
0018 1313 2745 4868 6321 8249 9350
0134 1551 2800 4890 6447 8295 9429
0218 1593 2861 4969 6460 8454 9516
0269 1772 2921 4991 6794 8523 9585
0327 2089 2980 5004 6865 8593 9632
0378 2152 3009 5026 6866 8606 9672
0439 2241 3071 5066 6871 8721 9709
0475 2263 3549 5295 6957 8757 9748
0701 2266 3793 5343 7084 8768 9826
0703 2277 3993 5604 7216 8780 9900
0870 2390 4040 5626 7334 8799
1076 2424 4089 5683 7374 8856
1103 2473 4120 5815 7664 9115
1156 2481 4640 6010 7802 9164
1242 2592 4770 6013 7942 9253

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:23/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 638374
2nd Prize Rs.7000/- 58421
3rd Prize Rs.3500/-
01261 02763 13654 20532 46648
68607 69552 76496 87844 94568
4th Prize Rs.200/-
0467 0579 0870 1379 1586 2056 4727
5100 5178 9279
5th Prize Rs.100/-
1514 1885 3022 3148 3776 5507 5759
6277 7560 8386
6th Prize Rs.50/-
0384 2462 3860 5075 6276 8024 9186
0689 2728 3970 5145 6340 8106 9262
0954 2814 4065 5157 6398 8113 9300
1329 2851 4195 5320 6549 8202 9354
1351 2881 4299 5531 6610 8321 9447
1370 2915 4340 5657 6637 8444 9768
1465 2923 4348 5719 6788 8569 9787
1705 3163 4516 5848 6832 8709 9834
1777 3207 4586 5898 6963 8891 9863
1860 3241 4624 5920 7178 8960 9880
1912 3293 4702 6090 7248 8970
2053 3376 4750 6093 7272 9044
2221 3672 4751 6157 7385 9090
2296 3708 4821 6193 7570 9143
2315 3847 5000 6219 7935 9176

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 145603
2nd Prize Rs.7000/- 32414
3rd Prize Rs.3500/-
17732 28026 32860 34690 38722
43501 44057 64629 77981 83058
4th Prize Rs.200/-
0695 3172 4195 4396 4670 5441 5565
5684 5930 7424
5th Prize Rs.100/-
1780 3777 4303 5259 5536 6394 6679
6830 6973 8240
6th Prize Rs.50/-
0053 1613 2835 4756 6856 7708 8856
0214 1617 2941 4769 6893 7741 8962
0219 1666 3141 5057 6911 7748 9026
0355 1728 3191 5230 6937 7830 9143
0372 1767 3287 5304 6971 7860 9235
0406 2043 3571 5461 7205 7892 9397
0565 2161 3599 5508 7387 7994 9658
0601 2266 3818 5600 7430 8105 9695
0696 2302 4329 5785 7464 8145 9770
0702 2304 4437 5992 7494 8150 9935
0730 2326 4461 6132 7531 8153
1080 2417 4491 6318 7594 8262
1157 2465 4518 6360 7595 8357
1292 2647 4569 6568 7696 8604
1339 2726 4704 6688 7706 8847

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:23/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 258449
2nd Prize Rs.7000/- 69832
3rd Prize Rs.3500/-
14419 25370 36518 47230 58934
69601 71420 71835 82234 93120
4th Prize Rs.200/-
0486 0604 1534 1536 1691 5078 5482
6321 6565 7131
5th Prize Rs.100/-
1358 3528 6407 7279 7309 8062 8482
8804 9336 9654
6th Prize Rs.50/-
0163 1321 2734 4158 5929 7272 8981
0166 1440 2766 4362 5939 7274 9013
0184 1475 2771 4398 6159 7295 9017
0225 1533 2805 4575 6293 7384 9379
0281 1551 3081 4911 6553 7563 9490
0334 1621 3474 4918 6557 7824 9507
0428 1715 3501 5137 6564 8030 9536
0672 1806 3522 5211 6574 8048 9658
0813 1917 3577 5555 6643 8236 9803
0898 2038 3644 5569 6932 8461 9932
0951 2077 3685 5659 7008 8491
1016 2151 3884 5766 7048 8583
1026 2612 3887 5775 7078 8606
1104 2636 3927 5840 7106 8790
1143 2717 3942 5841 7235 8894

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 824434
2nd Prize Rs.7000/- 79125
3rd Prize Rs.3500/-
13813 24710 35403 46552 57783
68602 79664 81557 92221 92923
4th Prize Rs.200/-
0665 0951 1066 2133 2376 3268 4057
6559 7166 8342
5th Prize Rs.100/-
0418 1347 1449 1546 1771 1973 3722
6436 8976 9753
6th Prize Rs.50/-
0330 2083 3650 4634 5689 7411 8569
0621 2235 3746 4642 5857 7419 8816
0681 2255 3753 4721 5875 7436 8831
0763 2390 3760 4745 5896 7457 9051
0830 2417 3824 4754 5976 7861 9314
0848 2437 4091 4858 6013 7883 9532
0885 2638 4133 5096 6032 8182 9605
0973 2653 4156 5176 6190 8205 9748
1065 2687 4246 5245 6318 8254 9898
1129 2723 4348 5337 6348 8322 9982
1270 2872 4373 5434 6462 8339
1407 2879 4380 5446 6498 8408
1977 2998 4421 5456 6653 8419
2009 3106 4448 5464 6826 8437
2036 3216 4507 5647 6900 8483

# మాలిక..అమెరికా

భావజాలంపై చర్చను తాను అర్థంచేసు కుంటానని, ప్రనపంచంలోనే రెండు ప్రజాస్వామ్య వ్యవస్థ బంధాన్ని గౌరవించడానికి మీరంతా ఇలా రావడం సంతోషంగా ఉందన్నారు. ఆలోచనల్లో మీ మధ్య పోటీ ఉన్నా దేశంకోసం మాట్లాడే సమయంలో అందరూ ఏకం కావాలని మోడీ సూచించారు. ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి వంటిదని భారత్ అమెరికాలు ప్రపంచానికి మంచి భవిష్యత్తును ఇవ్వడంతోపాటు భవిష్యత్తు తరాలకు మంచి ప్రపంచం అందిస్తాయని అన్నారు. గత ఏడాది భారత్ 75వ స్వాతంత్ర్య దినోతవం జరుపుకుందని గుర్తుచేసారు. 2500 రాజకీయ పార్టీలు, 22 అధికారిక భాషలు, వేల మాండలీకాలు ప్రతి వం దమైళ్లకు మారిపోయే ఆహారపు అలవాట్లు ఉన్నా ఇప్పటికే మేం ఒకే స్వరంగా మాట్లాడతామన్నారు. ప్రపంచంలోని అన్ని మతాలకు భారత్ పుట్టినిల్లు వంటిదన్నారు. గత పదేళ్లలో భారత్మూలాలున్న వందమంది సభ్యులు సేవలు అందించారు. ప్రతి ఒక్కరూ భారత అభివృద్ధి, ప్రజాస్వామ్యాన్ని వైవిధ్యాన్ని అర్థంచేసుకోవాలని కోరారు. భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశమని, తాను తొలిసారి అమెరికాకు వచ్చేనాటికి భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉందని, ఇపుడు ఐదో స్థానానికి పెరిగిందన్నారు. భారత్ ఎదిగితే ప్రపంచం మొత్తం పెరుగుతుందన్నారు. భారత్లో మహిళలు వేగంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని దేశ త్రివిధ దళాల్లోపనిచేయడంతోపాటు వైమానికరంగంలో అత్యధిక మహిళా పైలట్లు ఉన్నారన్నారు. భారత్ చేపట్టిన అంగారక యాత్రకు మహిళే నాయకత్వం వహించిందని, మహిళారంగాన్ని బలోపేతంచేస్తే దేశంలో సమూల మార్పులు వస్తాయన్నారు. ఐరోపాలో యుద్ధం బాధాకరమని మోడీ అనానరు. పేద దేశాలు ఈ యుద్ధం తాకిడికి తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సార్వభౌమత్వాలను, ప్రాదేశిక సమగ్రతలను గౌరవించాలని సూచించారు. ఇండోపసిఫిక్లో దౌర్జన్యాలు, ఘర్షణలు చీకటి మేఘాలు కమ్ముతున్నాయన్నారు. ఈప్రాంత సుస్థిరత్వమే ఇండియా అమెరికా భాగస్వామ్యానికి కేంద్రంగా ఉందని అన్నారు. అమెరికా చట్టసభల్లో ప్రవాస భారతీయుల సంఖ్య మరింతగాపెరగాలని అవకాశాలను అందిపుచ్చుకోవాలనిసూచించారు.

## కత్తులతో పొడిచి వైఎస్సార్సీ కార్యకర్త హత్య

దాన్ని మనసులో ఉంచుకొని ప్రత్యర్థులు కాపుకాచి శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో శ్రీనివాసులురెడ్డి సంధ్యా సర్కిల్లో ఓ జిమ్కు వెళ్లి ఇంటికి వెళ్లడానికి మొదటి అంతస్తులో నుంచి కిందికి వస్తుండగా బురకాలో వచ్చిన నలుగురు వ్యక్తులు దారుణంగా పొడిచారు. ఈ ఘటనలో శ్రీనివాసులురెడ్డి అక్కడికక్కడే కుప్పకూలి తీవ్ర రక్తస్రావంతో పడిపోగా నిందితులు పారిపోయారు. అయితే తుది శ్వాసతో కొట్టుమిట్టాడుతున్న శ్రీనివాసులురెడ్డి హత్య చేసిన వారు పారిపోతుండడం చూసి లేచి కొద్దిదూరం నడిచి కుప్పకూలిపోయాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అతని భార్య మౌనిక హత్య జరిగిన ప్రాంతానికి చేరుకొని స్థానికులు, పోలీసుల సహాయంతో రిమ్స్కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి రిమ్స్లోని మృతదేహాన్ని పరిశీలించి హత్య జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి హత్యచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొనే విధంగా ఆదేశించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే గతంలో శ్రీనివాసులురెడ్డితో కలిసి భూ దందాలు, సెటిల్ మెంట్కు పాల్పడిన అదే పార్టీకి చెందిన అతని వర్గానికి చెందిన వారిలో ఇరువురు ఈ హత్యకు ప్రధాన పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. రాజారెడ్డివీధికి చెందిన ఇతని సన్నిహితుడు, అలాగే దేవుని కడపకు చెందిన మరో వ్యక్తి కూడా ఈ హత్యకు ప్రధాన సూత్రదారులుగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీనివాసులురెడ్డి, మరికొందరు రిమ్స్ పరిధిలో సి.కె.దిన్నె మండలం పబ్బాపురం, సిద్దవటం మండలం భాకరాపేట తదితర ప్రాంతాల్లో ఈ భూ కబ్జాలకు పాల్పడి సెటిల్మెంట్లు, దందాలకు పాల్పడినట్లు హత్య జరిగిన తీరును బట్టి రిమ్స్ మార్చురీ వద్ద వల్లూరు గ్రామానికి చెందిన కొందరు చర్చించుకోవడం గమనార్హం. సమాచారం తెలుసుకున్న కడప వన్టౌన్ సీఐ నాగరాజు, ఎస్సై మధుసూదన్రెడ్డి, వారి సిబ్బంది అక్కడికి చేరుకొని స్థానికంగా ఉన్న సీసీ పుటేజీని పరిశీలించి జిమ్ సెంటర్, ఇతర ప్రాంతాల్లో హత్య జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే కడప డీఎస్పీ షరీఫ్ ఘటనా స్థలానికి చేరుకొని సీఐతో చర్చించి ముద్దాయిలతను త్వరలో అదుపులోకి తీసుకొనేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీనివాసులురెడ్డికి 16సంవత్సరాల క్రితం ఖాజీపేట మండలం తిప్పాయపల్లెకు చెందిన మౌనికతో వివా హం జరిగింది. శ్రీనివాసులురెడ్డికి భార్య మౌనికతో పాటు కుమారులు పెద్ద మహదీప్రెడ్డి, ప్రభాస్రెడ్డి అనే ఇద్దరు కుమారులున్నారు. మహదీప్ 9,ప్రబాస్రెడ్డి 7 తరగతి చదువుతున్నారు. సమాచారం రిమ్స్ మార్చురీ వద్ద భార్య, తల్లి, బంధువుల రోధనలు మిన్నంటాయి.

**శ్రీనివాసులురెడ్డి హత్యకు నారా లోకేష్ కుట్ర:** శ్రీనివాసులురెడ్డి హత్యలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాత్ర ఉన్నట్లు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్రెడ్డి ఆరోపించారు. ఇటీవల కాలంలో జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన కడప నగరంలో తన కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ హత్యకు కుట్ర జరిగినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఆలయ నిర్మాణాలకు రూ.120కోట్లు

రు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణా, తమిళనాడు,పాండిచ్చేరి రాష్ట్రాలలో 139కోట్ల రూపాయలతో పురాతన ఆలయాల పున:నిర్మాణం చేశామని తెలిపారు. 2,273ఆలయాలు, గోశాలలు, భజనమందిరాలు నిర్మాణానికి 227కోట్లు కేటాయించామని చెప్పారు. రాజకీయ ఆరోపణలు తప్ప ఒక్క దాతకూడా విరాళాలపై ఆరోపణలు చేయలేదన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఆరోపణలుచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీవాణి ట్రస్ట్ నిధుల వ్యవహారంపై కొందరు పీఠాధిపతులు, విహెచ్పి నేతలు తనను కలిసినపుడు అన్ని పత్రాలు, బ్యాంకు ఖాతాలు, బ్యాలెన్స్ మొత్తం వివరాలు చూపినట్లు తెలిపారు. ఎవరైనా నిరాధార ఆరోపణలు చేసే ముందు లక్షలాదిమంది భక్తుల మనోభావాలు దృష్టిలో ఉంచుకోవాలని ఇఒ ధర్మారెడ్డి కోరారు.

## వారం - వర్జ్యం

24-6-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
షష్ఠి సా.06-32; పుబ్బ పూర్తి
వర్జ్యం మ.01-36 ల 03-21
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రశాంతత కరువవుతుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కర్కాటకం:** వ్యాపారులకు శ్రమ అధికం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** చోర భయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**తుల:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**వృశ్చికం:** ప్రశాంతత కరువవుతుంది. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**ధనుస్సు:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**కుంభం:** ఉన్నతాధికారం లభిస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. సామాన్య ధన లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 24 జూన్, 2023


# యలమంచిలి నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



## పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయోత్సవ సభలో ఎలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు రొంగలి జగన్నాథం ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధితులుగా పాల్గొన్న విశాఖ, అనకాపల్లి విజయనగరం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపి బి సత్యవతి, ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, పెట్ల ఉమాశంకర్‌గణేష్, గొల్లబాబురావు, ఆదీప్‌రాజ్ మాజీ డీసీసీబి చైర్మన్ తేజా, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేటి ప్రసాద్ మునిస్పల్ చైర్మన్ రమాకుమారి ఇతర ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంచీ మానవత్వం పెరుగుతున్న గతమెంతో ఘనమైనది

## ఇప్పుడు మనుషులను చూడండి వారిలో నీతినియమాలు లేవు అనడం సబబు కాదంటున్న సైకాలజిస్టులు : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

గతంలోనే జనం లక్షణంగా ఉండేవారు కాలం గడుస్తున్న కొద్దీ మనుషులు అధ్వాన్నంగా తయారువుతున్నారు అనే మాటలు వింటూనే ఉన్నాం ప్రతి తరంలోనూ గడచిన రోజులు మంచివి నడుస్తున్నవి చెడ్డవి అనే భావన కొనసాగుతూనే ఉంది మరి ఇలా పోయిన రోజులే మనుషులు నీతిమంతంగా ఉన్న కాలమనే అభిప్రాయం ఎందుకు బలంగా కొనసాగుతోందనే అంశంపై ప్రసిద్ధ సైన్స్ పత్రిక నేచర్‌లో ఒక పరిశోధనా వ్యాసం ప్రచురితమైంది పైన చెప్పినట్టు ప్రస్తుత సమయం చెడ్డదని, గతంలోనే మనుషులో నీతి ఉండేదనే వాదనలో నిజం లేదనే వాదనను ఈ వ్యాసంలో వివరించారు. ఇప్పటి తరం యువత లేదా వ్యక్తులు పాత తరాలతో పోల్చితే లోపభూయిష్టంగా నీతిబాహ్యంగా ఉన్నరనే నమ్మకం లేదా విశ్వాసం క్రీస్తు పూర్వం 624 నుంచి ప్రపంచ మానవాళిలో ఉందని జాన్ ప్రాక్టకో జొనాధన్ డబ్ల్యూ స్కూలర్ అనే పరిశోధకులు ఇది వరికే తేల్చిచెప్పారు. తాజాగా నేచర్ పత్రికలో ప్రచురించిన మిగతా 9లో

# అభివృద్ధే సీఎం జగన్ ధ్యేయం

## పరిశ్రమల శాఖా మంత్రి అమర్‌నాధ్





9లో

# భారతదేశ చరిత్రలో ఎన్నడు గడప గడపకు మన ప్రభుత్వం వంటి కార్యక్రమం జరగలేదు

## పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్





విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

భారతదేశ చరిత్రలో ఎన్నడు గడపగడపకు మన ప్రభుత్వం వంటి కార్యక్రమం జరగలేదు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ కార్యక్రమాలు చెప్పిన సందర్భంలేదు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు సరిగా తిరిగక పోతే ఎమ్మెల్యే సీట్లు ఉండవని సీఎం జగన్మోహన్‌రెడ్డి చెప్పారన్నారు. అంతధైర్యంగా చెప్పిన నేత మరొకరు లేరు అని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఏపీలో భూముల విలువలు తగ్గాయిని చంద్రబాబు కేసీఆర్‌కు చెప్పరంటా ఒకసారి అచ్చుతాపురం కేసీఆర్ వస్తే ఎకరా రేటు ఎంత ఉందో తెలుస్తుందన్నారు. అచ్యుతాపురంలో ఎకరా అమ్మితే తెలంగాణాలో 150 ఎకరాల కొనవచ్చు అని అన్నారు. టీడీపీ నేతల భవిష్యత్తుకే గ్యారెంటీ లేదు, టీడీపీ నేతల ప్రజల భవిష్యత్తుకు ఏమి గ్యారెంటీ ఇస్తారు అని ప్రశ్నించారు. కేజీ బంగారం బెంజ్ కారు అంటూ ప్రజలను చంద్రబాబు మోసం చేస్తారు. సీఎం విజయాన్ని అడ్డుకునే సత్తా చంద్రబాబు ఆయన చెంచా అయిన పవన్‌కళ్యాణ్‌కు లేదన్నారు.

**ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు**

175 రోజుల్లో 83 సచివాలయల్లో పూర్తి చేసుకున్నాము గడప గడపకు అతి ముఖ్యమైన కార్యక్రమం పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. చంద్రబాబు హాయాంలో జన్మభూమి కమిటీలకు డబ్బులు ఇస్తేనే పథకాలు అందేవి అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు. అంటే దానికి దివంగత నేత రాజశేఖరరెడ్డి సెజ్ ఏర్పాటు చేసి యువతకు మహిళలకు ఉద్యోగ ఉపాధి ఆవకాశాలు లభించాయి. అచ్చుతాపురంలో భూములు రెట్లువిపరీతంగా పెరిగాయి అని అన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో పరిశ్రమలు వచ్చాయి అని తెలిపారు. పేదలకు ఇచ్చిన ఇల్ల స్థలాల ఖరీదు 10 లక్షల వరకు ఉంటుందన్నారు.

# వరాహావతారంలో శ్రీ జగన్నాథుడు



విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

స్థానిక టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్రలో భాగంగా శుక్రవారం శ్రీజగన్నాథుడు వరాహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీస్వామివారి రథయాత్రలో భాగంగా శుక్రవారం శ్రీ జగన్నాథుడు వరాహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం మిగతా 9లో

# జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతీ కుటుంబానికి లబ్ధి

## ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు



విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మిగతా 9లో

# గిరిప్రదక్షిణ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ త్రివిక్రమ వర్మ





9లో

# గిరి ప్రదక్షణ భక్తులకు మౌలిక వసతులు కల్పించండి

## జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మి నరసింహస్వామి గిరిప్రదక్షణ భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జివిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన లుంబిని పార్క్ సీతమ్మధార కైలాసపురం మురళినగర్ గోపాలపట్నం పాత గోశాల పాలవంచ మిగతా 9లో

# ఎస్ఈబీ సీఐ శ్రీనివాస్ ఇంటిపై ఏసీబీ సోదాలు

## ఆదాయానికి మించి ఆస్తులను గుర్తించిన ఏసీబీ అధికారులు

## కొనసాగుతున్న సోదాలు...





9లో

# జగనన్న సురక్ష కార్యక్రమంపై సమీక్షించిన కె కె రాజు



విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం జూలై 1వ తేదీ నుంచి జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంపై శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు విశాఖ ఉత్తర నియోజకరవర్గం పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ముఖ్య నాయకులుతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, మిగతా 9లో

# ఘోర రోడ్డు ప్రమాదం



9లో

లారీని ఢీకొట్టిన బొలేరో - ఇద్దరు బీహారీ యువకుల మృతి

# మత్తు పదార్థాల నివారణకు వ్యవస్థలన్నీ సమిష్టిగా పనిచేయాలి

## స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కృషి భేష్

## విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ



9లో

# తాగి బండి నడిపారో...!

## - డ్రంకెన్ డ్రైవర్లపై కొరడా - పలువురికి రెండు రోజుల జైలు



9లో

## గిరిజన సంక్షేమ ఆశ్రమాలకు సరఫరా కానున్న టాటాసాల్ట్ తిరస్కరణ

### నాణ్యత లోపించడంతో పిఒ ఆదేశాలు:జిసిసి డిఎం డి.సింహాచలం



పాడేరు,జూన్ 23,ప్రభాతవార్త: అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాలకు టెండర్‌దారుడు సరఫరా చేసిన సాల్ట్ నాణ్యత లోపించడంతో పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశాలు మేరకు సరఫరా చేసిన టెండర్‌దారుడికే తిరిగి సరుకును పంపించేస్తున్నామని గిరిజన సహకార సంస్థ (జిసిసి) పాడేరుడివిజన్ మేనేజర్ సింహాచలం పేర్కొన్నారు.ఈనెల 6వ తేదీన పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాలకు విద్యార్థులకు భోజనానికి కావలసిన సరుకుల సరఫరాకు టెండర్లను ఆహ్వానించామని డిఎం తెలిపారు.అయితే టెండర్‌దారులు టెండర్ రోజు శాంపిల్ తీసుకువచ్చిన నాణ్యమైన వాటిని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, (జిసిసి డిఎం)తాను ఖరారు చేసామన్నారు.అయితే టెండర్ దక్కించుకున్న టెండర్‌దారులు ఆశ్రమ వసతి గృహాలకు సరఫరా చేసే టాటా సాల్ట్ నాణ్యత లోపించి నాసిరకంగా ఉండటంతో సాల్ట్‌ను టెస్ట్ చేయగా నాణ్యత లోపించి ఉందని దీంతో పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న పాడేరు, చింతపల్లి డివిజన్ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాలకు సరఫరా చేయనున్న టాటా సాల్ట్‌ను తిరస్కరిస్తూ (రిటర్న్) తిరిగి పంపించనున్నామని డిఎం సింహాచలం తెలిపారు.ఆశ్రమ పాఠశాల వసతి గృహాలకు నాణ్యత లేకుండా ఎటువంటి సరుకులు సరఫరా అయినా వెంటనే టెండర్ దారులకు పంపించడం జరుగుతుందని డిఎం స్పష్టం చేసారు. పాడేరు, చింతపల్లి జిసిసి డివిజన్ పరిధిలో 500 వందల క్వింటాళ్ళ 50 టన్నులు నాణ్యత లోపించిన టాటా సాల్ట్‌ను రిటర్న్ చేస్తున్నామని సింహాచలం తెలిపారు.శుక్రవారం ఆశ్రమ వసతి గృహాలకు సరఫరా నిమిత్తం పాడేరు జిసిసి గోదాములకు సరుకులు రావడంతో వాటిలో నాణ్యత ఉందా?లేదా ? అనే దానిపై గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, డిఎం సింహాచలం, గోదాము సూపరింటెండెంట్ సత్యనారాయణ పరిశీలించి నాణ్యతపై తనిఖీలు చేసారు. ఈ తనిఖీల్లో సాల్ట్ నాణ్యత లోపించడంతో సాల్ట్‌ను రిజక్ట్ చేసారు.

## న్యాయం జరిగే వరకు పోరాడతాం: బి.ఆర్.టి.ఎస్ బాధితులు



గోపాలపట్నం, జూన్ 23 ప్రభాతవార్త

పెందుర్తి–సింహాచలం కారిడార్ బి.ఆర్.టి.ఎస్.రహదారి విస్తరణ బాధితులు శుక్రవారం స్థానిక కల్యాణ మండపంలో సమావేశము అయ్యారు. బాధితులు సంఘం అధ్యక్షుడు జరిగిన సమావేశం 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం పాటు అన్ని పార్టీలకు చెందిన నాయకులు హాజరై భవిష్యత్ వ్యూహంపై చర్చించారు. పోరాటం చేస్తే తప్ప న్యాయం జరగదు అని టిడిపి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు పాశర్ల. ప్రసాద్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా విస్తరణ పనులు చెబడితే ఆందోళనకు చేయక తప్పదు అని నాయకులు పేర్కొన్నారు. అధికారులు మభ్యపెట్టి తమ పనులు చేసుకుంటారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా భాదితులు భవనాలు, స్థలాలు కోల్పోతున్నవారికి 4 టిడిఆర్‌లు ఇవ్వాలని, నార్మాణాలు నష్టపోయినవారికి స్థలం ప్రస్తుత మార్కెట్ విలువ, స్థలం పోయినవారికి స్థలం ఇవ్వాలని అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్థానిక నాయకలు, యర్ర.వరహానరసింహం, కర్రి. అప్పలస్వామి పంచదార్ల. శ్రీనివాసరావు, మజ్జి. సూరిబాబు, సతివాడ.శంకరరావు, కోలుసు. ఈశ్వరరావు, సిరిపురపు. కృష్ణ, గంట్ల. కిరణ్‌బాబు, తదితరలు పాల్గొన్నారు.

## పాయకరావుపేట నుంచి అనిత ఎలా గెలుస్తారో చూస్తాం

### టిడిపికి జనసేన నాయకులు గెడ్డంబుజ్జి సవాల్



పాయకరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో పాయకరావుపేట నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్ధిగా అనిత పోటీచేస్తే ఎలా గెలుస్తారో చూస్తామని టిడిపికి జనసేన నాయకులు గెడ్డంబుజ్జి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక విలేఖరులకు గెడ్డం బుజ్జి తెలియచేస్తూ పాయకరావుపేటలో నిర్వహించిన బసు స్సుయాత్ర సందర్భంగా జరిగిన బహిరంగసభలో మాజీమంత్రి బండారుసత్యనారాయణమూర్తి మాట్లాడుతూ 2009లో టిడిపి ఈనియోజకవర్గంలో ఓడి పోవడానికి చిరంజీవి కారణమైతే 2019లో టిడిపి ఓడిపోవడానికి ఆయన తమ్ముడు పవన్‌కళ్యాణ్ కారణమని బండారు సత్య నారాయణ మూర్తి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని గెడ్డం బుజ్జి అన్నారు. మరి 2014లో అనిత గెలుపొందడానికి జనసేన, బిజెపి కారణం కాదా, ఆవిషయం బండారుసత్యనారాయణమూర్తి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. సీనియర్ టిడిపినాయకులు బండారు సత్య నారాయణ మూర్తి చిరంజీవి ఫ్యామిలీపై ఇలాంటి అనుచిత వాఖ్యలు చేయడం తగదన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్ధిగా అనిత పోటోచేస్తే ఎలా గెలుస్తారో చూస్తామని అన్నారు.

## మిల్లెట్స్‌సాగుచేసే రైతులకు మద్దతుధర ఇచ్చి ఆదుకోవాలి

### ఎంఎస్‌పిచైర్మన్ విజయ్‌పాల్ శర్మకు వినతిపత్రం



పాయకరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త

మిల్లెట్సు సాగుచేసే రైతులకు మద్దతుధర ఇవ్వాలని అలాగే వారికి ఎరువులు పురుగులమందు లకు సంభందించి సబ్సిడీలు ఇచ్చి ఆదుకోవాలని న్యూఢిల్లీ కృషిభవన్ అగ్రికల్చరల్ కాస్టు అండ్ ప్రైస్ కమీషన్ (ఎంఎస్‌పి) చైర్మన్ విజయ్‌పాల్‌శర్మకు బిజెపి ఉత్తరాంధ్రా కిసాన్మోర్చాజోనల్ ఇంచార్జ పాకలపాటిరవిరాజు, స్టేట్‌కిసాన్ మోర్చాఉపాధ్యక్షులు గొంతినభక్తసాయిరాం ఇచ్చిన వినతిపత్రం ద్వారా కోరినట్లు తెలియచేసారు. శుకృవారం విశాఖపట్నంలో డెలిగేట్సుతో సమావేశం అయ్యేందుకు విచ్చేసిన ఎంఎస్‌పి చైర్మన్ విజయ్‌పాల్‌శర్మను స్వయంగా వీరు కలిసారు. ఇంటర్నేషనల్ స్థాయిలో రైతులు సాగుచేసే మిల్లేట్సుపై ప్రధాని నరేంద్రమోడీ సహకారం ఉందన్నారు. దీంతో మిల్లెట్సు సాగుచేసే రైతులకు మద్దతుధర అలాగే ఎరువులు పురుగులమందులపై సబ్సిడీలు ఇవ్వాలని కోరారు. పంటలు పండించే రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకునే విషయంలో ప్రధానమంత్రి మోడీ చిత్తశుద్ధితో ఉన్నట్లు తెలిపారు. పంటలు పండించే రైతులకు దిగుబడులను బట్టి ప్రాంతాలవారీగా ఎంఎస్‌పిలను నిర్ణయించాలని ఎంఎస్‌పి చైర్మన్ విజయ్‌పాల్‌శర్మకు విజ్ఞప్తిచేసినట్లు వీరు తెలియచేసారు.

## గంజాయి నియంత్రణే పోలీసులు లక్ష్యం : అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా



రాజవొమ్మంగి, జూన్ 23, ప్రభాతవార్త

మన్యప్రాంతంలో పూర్తిగా గంజాయిని నిర్మూలించడంపై దృష్టి సారించామని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీగా బాధ్యతలను చేపట్టిన తరువాత మొట్టమొదటిగా రాజవొమ్మంగి, జెడ్డంగి పోలీస్‌స్టేషన్లను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. రెండు పోలీస్‌స్టేషన్లలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో జరిగిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా చేసినా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయి నిర్మూలనలో భాగంగా వాహన తనిఖీలను విస్తృతంగా చేస్తున్నారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఏరియా డామినేషన్ విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న ఇరువురు ఎస్ఐలు, సిఐలను ఎస్పీ అభినందించారు. కేసులు ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమస్యలను ప్రజలు నేరుగా పోలీసులకు తెలియజేయవచ్చునని అన్నారు. 24 గంటలు ప్రజలకు సేవ చేయడానికి పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అడహళి, రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ బాజీలాల్, ఎస్ఐలు తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, కె.షరీఫ్, అడిషినల్ ఎస్ఐలు జాన్‌కుమార్, యం.యస్.ఎన్.రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న సురక్షపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించండి : యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, జూన్ 23, ప్రభాతవార్త

ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు విస్తృతంగా అవగాహన కల్పించాలని రాజవొమ్మంగి యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ సచివాలయంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన జగనన్న సురక్షపై యంపిడిఓ సమావేశాన్ని నిర్వహించారు. అర్హత ఉండి పథకాలు అందలేదని ఎవరూ అనకూడదని యంపిడిఓ తెలిపారు. నూతనంగా నిర్మించి ప్రారంబానికి సిద్ధమైన సచివాలయం, రైతుబరోసా కేంద్ర భవనాలను యంపిడిఓ చూసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, డిజిటల్ అసిస్టెంట్ చెక్కా రమేష్‌బాబు, వెటర్నరీ అసిస్టెంట్ చప్పా వీరబాబు, సెక్రటరీ శ్రీనివాస్, తంటికొండ సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ సోముల కిషోర్‌కుమార్, వలంటీర్లు పాల్గొన్నారు.

## చిరుచైతన్యం..గ్రామపరిసరాలు పరిశుభ్రం

### స్వచ్ఛంధంగా పరిసరాలశుభ్రంలో వైఎన్‌పాకలు గ్రామస్థులు

కొయ్యూరు, జూన్23, ప్రభాతవార్త

ఎవరో వస్తారని, ఏదోచేస్తారని ప్రతీచిన్నపనికీ ప్రభుత్వంపై ఆధారపడకుండా మనపని మనం చేసుకోవడంలో తప్పులేదన్న చిరుచైతన్యం కలిగిన మండలంలోని వైఎన్‌పాకలు గ్రామస్థులు శుక్రవారం గ్రామంలోని పరిసరాలను శుభ్రంచేసుకున్నారు. గ్రామంలోగల పిచ్చిమొక్కలను తొలగించివేసారు. ఈ వినూత్న కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన చింతపల్లి ఎంపిపిచైర్మన్ జైతిరాజులమ్మ మాట్లాడుతూ-వర్షాకాలంసీజన్ ప్రారంభమైనందున వ్యాధులతీవ్రత పెరిగే ప్రమాదముందని, దీనినిగుర్తించి గ్రామాల్లో పరిసరాలు శుభ్రంచేసుకుంటే దోమలు తగ్గుముఖంపట్టి, యాధృచ్చికంగానే వ్యాధులు ప్రబలడం తగ్గుతుందన్నారు. ప్రతీగ్రామంలో కూడా ఇలాగే పరిసరాలపరిశుభ్రత పాటించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఇజిఎస్ టిఎ రాజు, విఆర్వోలు దేవుడురాజు,గంగరాజు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విజయన్న, వైవి సుబ్బారెడ్డిలను కలిసిన: ఎమ్మెల్యే గొల్లబాబూరావు



నక్కపల్లి, జూన్ 23 ప్రభాతవార్త

వైకాపా రాష్ట్రప్రధానకార్యదర్శి, రాజ్యసభసభ్యులు విజయసాయిరెడ్డి, టిటిడిబోర్డుచైర్మన్ ఉత్తరాంధ్రా వైకాపా కన్వీనర్ వైవిసుబ్బారెడ్డిలను పాయకరావుపేట ఎమ్మెల్యే, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీవెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు విజయవాడలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన గడపగడపకు కార్యక్రమం అనంతరం వారిని కలిసి పార్టీకి సంభందించిన పలు విషయాలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావుతో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాలరామారావు, సీనియర్ పార్టీ నాయకులు శ్రీపతిరాజు, నక్కపల్లిమండల సీనియర్ నాయకులు శీరంనర్సింహమూర్తిలు ఉన్నారు.

## డిసిహెచ్‌సిని కలిసిన వైకాపా నేత వీసం



నక్కపల్లి, జూన్ 23 ప్రభాతవార్త

వైద్యవిధాన పరిషత్ కోఆర్డినేటర్ రమేష్‌కుమార్‌ను పట్టణ, మున్సిఫల్ అడ్మినిస్ట్రేట్ ప్రభుత్వశాఖ డైరెక్టర్ దక్షిణనియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ గురువారం కలిసారు. కోఆర్డినేటర్ రమేష్‌కుమార్ నక్కపల్లి డిసిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ముందుగా వార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వైద్యసేవలపై రోగులను అడిగితెలుసుకున్నారు. సకాలంలో సేవలు అందుతున్నాయని చెప్పడంతో సంతృప్తి వ్యక్తంచేసారు. ఆ సమయంలో వీసం రామకృష్ణ ఆయన దృష్టికి పలుసమస్యలను తీసుకువచ్చారు. ఏకేసు వచ్చినా సక్రమంగా వైద్యులు చూడటం లేదని అనకాపల్లికి పంపిస్తున్నారని ఇది సరైన పద్ధతికాదని ప్రభుత్వం ఎన్నోవిధాలుగా వైద్యసేవలు అందిస్తుంటే ఇక్కడ మాత్రం ఈపద్ధతి కొనసాగుతుందని చెప్పడంతో సూఫరింటెండెంట్ జనార్ధన్ పలువురు వైద్యులను సిబ్బందిని హెచ్చరించారు. మరోసారి ఇదేపద్ధతి కొనసాగితే క్షమించేదిలేదన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నామని అవకాశం ఉంటే డిగ్రీ ఇంటర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడమని వీసం రామకృష్ణ మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసంనానాజీలకు తెలిపారు. వీసం రామకృష్ణతోపాటు ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జెడ్‌పిటిసి గోసలకాసులమ్మ, అదనపు ఉపాధ్యక్షులు వెలగాఈశ్వరరావు, జిల్లావిద్యార్థి విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టిహరిబాబు, వైకాపానాయకులు మనబాలతాతారావు, తళ్ళాభార్గవ్, అల్లాడకొండబాబు, కొల్నాటిబుజ్జి తదితరులు ఉన్నారు.

## వాళ్ళిద్దరూ సొంతగూటికే చేరారు



నక్కపల్లి, జూన్ 23 ప్రభాతవార్త

గతంలో తెలుగుదేశంపార్టీలోనే ఉన్న పార్టీలు మారిన ఇద్దరు వ్యక్తులు తిరిగి మళ్ళీ సొంతగూడు టిడిపికే చేరారు. నక్కపల్లి మండలం పెద్దదొడ్డిగల్లుకు చెందిన గణసాల రామకృష్ణ అలాగే ఉద్దండపురం గ్రామానికి చెందిన పొడగట్ల వెంకటరమణ వీరిద్దరూ ఆదిలో టిడిపిపార్టీలోనే ఉండేవారు. అయితే వీరిద్దరూ వేర్వేరు పార్టీలలో చేరారు. గతరోజు టిడిపి బస్సుయాత్ర బహిరంగ సభలో టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత న్యాయకత్వంలో కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ మాజీమంత్రి పోలిట్ బ్యూరోసభ్యులు కళావెంకట్రావు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో వీరిద్దరికీ పార్టీ చిహ్నంగల కండువాలను వేసి పార్టీలోనికి సాధరంగా ఆహ్వానించారు.

## అమ్మో.. ఎంతపెద్ద లారీయో



నక్కపల్లి, జూన్ 23 ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిపై గురువారం భారీగా ఉన్న లారీవెళ్ళడంతో ఈలారీని చూసిన వారంతా అమ్మో..ఎంతపెద్దలారీయో అంటూ ఆశ్యర్యచకితులయ్యారు. విశాఖపట్నంనుంచి రాజమండ్రివైపుగా వెళుతున్న భారీలారీ పరిశ్రమలకు సంభందించిన భారీట్యాంకులను తీసుకువెళ్ళడంతో ట్రాఫిక్‌కు తీవ్రఅంతరాయం వాటిల్లింది. జాతీయరహదారి గుండా వెళుతున్న భారీలారీ కారణంగా విద్యుత్‌సరఫరాకు ఇబ్బందులు వాటిల్లాయి. ఇంతపెద్దలారీని తాము ఇదే ప్రప్రధమంగా చూస్తున్నట్లు లారీని చూస్తున్న వారంతా తెలియచేసారు.

## భవిష్యత్ గ్యారంటీపై చేపట్టే చైతన్యయాత్ర విజయవంతం చేయాలి



మాకవరపాలెం జూన్ 23 ప్రభాతవార్త

అంధ్రప్రజల భవిషత్‌కు గ్యారంటీ అంటూ తెలుగుదేశంపార్టీ నాయకులు చేపట్టిన చైతన్య యాత్ర పాల్గొని విజయవంతం చేయాలని టిపిపి శ్రేణులకు అర్.వై.పాత్రుడు పిలుపు నిచ్చారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని తామరం ప్రభాకర్‌రాజు నివాసంలో మండల టిడిపి అధ్యక్షులు పాత్రుడు అధ్వర్యంలో మండల కమిటి సమావేశం జరిగింది. ఈసందర్భంగా పాత్రుడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో జూన్24వ తేది ఉదయం శెట్టిపాలెం శివారు వెంకన్నపాలెం(రాజుపేట)లో ఉదయం 9 గంటలకు యాత్ర ప్రారంభమౌ తుందన్నారు.అక్కడ నుంచి శెట్టిపాలెం మీదిగా దుంగలవానిపాలెం కూడలి బీమబోయినపాలెం రాచపల్లి సెంటర్ తామరం మాకవరపాలెం మీదగా ప్రధాన రహదారి గుండా పెదబొడ్డేపల్లి నుంచి నేరుగా నాతవరం మండలవం డి.యర్రవరంలో రైతుల టిపిపి నేతలు చర్చించడం జరుగుతుందన్నారు. మాకవరపాలెం మండలంలో ప్రారంభమయ్యే చైతన్యయాత్ర టిడిపి సీనియర్ నాయకులకు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొని వారికి ఘనస్వాగతం పలకాలని పాత్రుడు పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో భాగంగా రాచపల్లి కామేశ్వరి అమ్మవారి ఆలయంలో టిడిపి పెద్దలు ప్రత్యేకపూజలు నిర్వహించడం జరుగుతుందని పాత్రుడు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ప్రతీ టిడిపి కార్యకర్తల పార్టీ అభిమానులు తరలిరావాలని అర్.వై.పాత్రుడు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టిడిపి అధికారి ప్రతినిధి శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు టిడిపి మాజీ జెడ్పీటిసి సభ్యులు రుత్తల శేషుకుమార్ పార్టీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి సర్పంచ్ దుంగల వెంకటరమణ టిడిపి నాయకులు సీనియర్ నాయకులు రుత్తల జోగిపాత్రుడు సుర్లగౌరీశంకర్‌రావు శింగంపల్లి వెంకటరమణ చిరంజీవిరాజు తెలుగు యువత సభ్యులు పైలశ్రీను వెంటగిరి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పర్యటనతో అధికార యంత్రాంగంలో కదలిక

మాకవరపాలెం జూన్ 23 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో గురువారం జరిగిన జిల్లా కలెక్టర్ రవిపటాన్‌శెట్టి పర్యటనతో సమస్యలు పరిష్కారం ఎలా ఉన్నా అధికార యంత్రాగంలో కదలిక మాత్రం స్పష్టంగా కనిపించింది. జిల్లా కలెక్టర్ మండలంలోని బూరుగుపాలెం వస్తున్నటు ముందుగానే అధికారిక సమాచారం రావడంతో అధికారులు ముందుగానే అప్రమత్తమయ్యారు.దీంతో పైడిపాల సంప కేంద్రం స్మశానవాటిక మద్య బురుగుపాలెంలో ఎక్స్‌వేటర్ సహయాంతో పంచాయితీ కార్యదర్శి చెత్తతోలగించడం అక్కడ వారికి అశ్చర్యం కలిగించింది. రోడ్డుమద్యలోనే చెత్త మట్టితో కూరుకు పోవడంతో వాహణాలు సైతం రాకపోకలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని పంచాయితీ వారు ఒక్కసారిగా అదరా బాదరాగా చెత్త,మట్టి భారీ వాహనాలతో తోలగిస్తుంటే ఏమిజరుగుతుందో అక్కడవారి అంతా అయోమయంగా అనిపించింది.జిల్లా కలెక్టర్ వస్తున్నారంటే బూరుగుపాలెం పిహెచ్‌పిలో ఎప్పుడే ఒకరు ఇద్దరు మించి ఉండని సిబ్బంది పూర్తిస్థాయిలో హాజరవడమే కాకుండా అసుపత్రిలో రోగులు కోస ం కేటాయించయిన మంచాలు సైతం ఉతికిన బట్టలతో తళతళ మెవరడం కలెక్టర్ సైతం అశ్చర్యం కలిగించింది.జిల్లా కలెక్టర్ మూడు నెలలకు ఒకసారైనా మండలంలో ఏదైన ఒక ప్రాంతం పర్యటిస్తే అప్రాంతంలో ప్రజలకు అధికారులు సేవలు అందుబాటులో ఉంటాయని కొందరు అభిప్రాయ పడుతున్నారు. ప్రాధిమిక అరోగ్యకేంద్రాలు ఏవిధంగా పనిచేస్తున్నాయో కనీసం జిల్లా డిఎంహెచ్,పాఠశాల పనితీరుపై విచారనకు జిల్లా విధ్యాశాఖ అధికారి,అంగనవాడి కేంద్రాలు నిర్వహణపై ఐసిడిఎస్ పి.డి ఉపాదిపథకం పనితీరుపై డుమా పి.డి పర్యవేక్షణ ఉండే పాలనలో కొంత మార్పు వచ్చే అవకాసం ఉంటుంది.అలా కాకుండా జిల్లా కలెక్టర్ పర్యటలోనే భాగంగానే జిల్లా అధికారులు పర్యటించడం విడ్డూరం. ఇప్పటికైనీ క్షేత్రస్థాయిలో పర్యటించే కలెకర్టర్ గారు ఇది గమనించి శాఖల పరంగా అయాఅధికారులు పర్యటన చేసే అదేశాలు ఇస్తే పాలన మెరుగుపడి ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాబులోనికి వస్తాయని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## వరివిత్తనాలు పంపిణీ

నక్కపల్లి, జూన్ 23 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు పిఎసిఎస్ పరిధిలో ఉన్న రైతులకు ఖరీఫ్‌లో భాగంగా వరివిత్తనాలను అర్హతగల రైతులకు పిఎసిఎస్ అధ్యక్షురాలు సూరకాసుల రామలక్ష్మి గోవిందుల చేతులమీదుగా పంపిణీచేసారు. ముందుగా సొసైటీ పరిధిలో ఉన్న 22మంది రైతులకు వ్యవసాయరుణాలను అందచేసారు. సొసైటీ కార్యదర్శి వీరప్పడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అగ్రికల్చరల్ అధికారి గాయత్రి, రైతులు రావిబాబూరావు, ఈశ్వరరావు, సత్తిబాబు, శ్రీను, బుజ్జి, నాగేవ్వరరావు ఉన్నారు.

## రేపటి ఉదయం కోసం వైసిపి ఆరాటం: జెడ్పీటీసి సుర్ల వెంకట గిరిబాబు



గొలుగొండ జూన్ 23, ప్రభాతవార్త

రేపటి తరం భవిష్యత్‌కు వైఎస్ఆర్‌సిపి అరాటపడుతుదని జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు అన్నారు. అరిల్లోవ అటవీ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు వద్ద రెండవరోజు మండల పార్టీ నాయకులతో కలసి సంభరాలు చేసారు. మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైసిపి జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణనాయుడుతో కలసి మాట్లాడుతూ ఈ ప్రాంతా ప్రజల చిరకాల వాచంగా ఉన్న రోడ్డు అదునీకరణ పనులకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ నాల్గు సంవత్సరాలు పోరాటంలా పనిచేసి అనుమతులు తెచ్చారన్నారు. ఇంతటి కార్యక్రమంను మండల పార్టీ తరుపున పండగవాతావర్ణంలో సంభరాలు చేయాని తీర్మాణించి ప్రతీరోజు నాయుకులు కార్యకర్తలు ఇక్క ఉండి పనులు చేయస్తారని అన్నారు. బ్రిటీష్ పాలకులు వేసిన రోడ్డుపైనే ఇప్పటి వరకు పలు అంస్థలు పడుతూ ప్రయానం సాగిస్తున్నామని అన్నారు. వైసిపి ప్రభుత్వం ద్వారా నేడు అకష్టాలకు కాలుచెల్లుతుందని ప్రజలు, ప్రయాణికులు సురక్షితమైన ప్రయానం చేసేలా అదునీకణ పనులు జరగుతునా న్నయన్నారు. మండల ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తించి మఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహనరెడ్డి నాయకత్వంకు బాసటనగా నిలవాలన్నారు. ఇంతటి మహోన్నతమైన కార్యక్రమంలో తాము పాలుపంచుకోన్నందుకు అనందంగా ఉందన్నారు. అన్ని పంచాయితీల నాయుకులు ఇక్కడకు చేరుకోని రోడ్డు వెంట వెళ్ళి ప్రయానికులకు మిటాయిలు పంచి తమ ప్రభుత్వం రోడ్డు విస్తరణకు అనుమతు ఇచ్చిదని తెలిపారు. అరు కోట్లు రూపాయలతో 3.4కిలోమీటర్లు రోడ్డు సుందరంగా తయారు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి సుర్ల అదినారాయణ, సర్పంచ్‌లు పోలిరెడ్డి రాజుబాబు, మాకిరెడ్డి విజయలక్ష్మి, భీమరెడ్డి పేరయ్యమ్మ, ఎంపిటీసి చింతల బుల్లిప్రసాద్, పలు పంచాయితీ నాయుకులు, కార్యకక్తలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షపై సచివాలయాల్లో అవగాహన



గొలుగొండ జూన్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పదకంపై గ్రామ సచివాలయాల్లో అవగాహన సదస్సులు గురువారం నిర్వహించారు. 21 గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 11రకాలైన పత్రాలు ఇంటివద్దుకే అందించే మహత్తరమైన కార్యక్రమంగా అభిర్ణించారు. ప్రజల వద్దకే అధికారలు చేరుకోని తమ కుటుంబ అవసరాలకు అనువైన పత్రాను గుర్తించి తగిన పత్రాలు అందిస్తారని అన్నారు. నాగాపురంలో సర్పంచ్ రఘురామచద్రరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంగా మఖ్యమంత్రి అన్ని సేవలు ఇంటివద్ధే అందిచే జగనన్న సురక్ష సద్వినియెగం చేసుకోవాలని కోరారు. అలాగే అన్నిశాఖల అధికారలు ఇంటివద్ధే పత్రాలు అందిస్తున్నారని ప్రతీ ఇంటిలో కులధృవ, అదాయ, కుటుంబ పత్రం, భూమి సమస్యలు పరిష్కారంతో పాటు 11రకాలైన పత్రాలు పోందే అవకాశం ఉందన్నారు. అయా సచివాలయాల పరిదిలో సర్పంచ్‌లు, సిబ్బంది, ప్రజలు పాల్గోన్నారు.

## తుని టిడిపి ఇంచార్జ యనమలదివ్యకు తొండంగి

### మండలం వలసపాకలలో జననీరాజనం



అన్నవరం, జూన్ 23 ప్రభాతవార్త

తొండంగిమండలం వలసపాకల గ్రామంలో శుకృవారం మీఇంటికి మీదివ్య కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి తుని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ యనమలదివ్య సీనియర్ నాయకులు రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ యనమలకృష్ణుడు హాజరయ్యారు. మందుగా వీరికి జనం నీరాజనం పలికారు. మహిళలు హారతులతో ఘనస్వాగతం తెలిపారు. ఈసంధర్భంగా ప్రతిగడపకు వెళ్ళి చంద్రబాబు రిలీజ్‌చేసిన భవిష్యత్‌కు భరోసా మ్యానిఫెస్టోని దివ్య వివరించారు. అంతేకాకుండా ఆర్ధికంగా రాజకీయంగా సామాజికంగా మహిళలకు పెద్దపీటవేసిన ఘనత నాడునేడు తెలుగుదేశంపార్టీదే అని ఈవైసిపిపాలనలో మహిళాసంక్షేమం కుంటుపడిందని దివ్య అన్నారు. పార్టీకార్యకర్తలకు అభిమానులు తమకు అండగా నిలవాలని ఆమె కోరారు. పార్టీ జెండా ప్రతికూడిలిలో ఎగరాలన్నారు. ఈకార్యక్రమంలో యనమలశివరామకృష్ణన్, పొల్నాటిశేషగిరి, మోత్కూరి వెంకటేష్, పేకేటిహరికృష్ణ, చొక్కాఅప్పారావు, చొర్కాకాశీ, అప్పనరమేష్, కొంద్రనాగేశ్వరరావు, కొల్లాసూరిబాబు, ఎడ్లవెంకటరమణ, నామాలసుభద్రరావు, నామాలబుల్లివెంకటరాజు, అడ్డాలనాగేశ్వరరావు, మురాలశెట్టి సత్యనారాయణ, వనపర్తిరాజా, కోనరాంబాబు, బంటుపల్లిఅన్వేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26న 'నాడునేడు', విద్యాకానుకపై ప్రత్యేకసమావేశం

### కొయ్యూరు ఎంపిడిఓ లాలం సీతయ్య



కొయ్యూరు, జూన్23, ప్రభాతవార్త

జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు ఈనెల26న మండలపరిషత్ కార్యాలయంలో 'మనబడి నాడునేడు', జగనన్న విద్యాకానుక' పధకాలపై అతిముఖ్యసమావేశం నిర్వహించనున్నట్టు కొయ్యూరు ఎంపిడిఓ లాలంసీతయ్య శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం హాజరు జిల్లాకలెక్టర్‌కు పంపించడం జరుగుతుందని, కావున ఈ సమావేశానికి వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, ఇంజనీరింగు అసిస్టెంట్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎఇఒ(ఎంబిఎన్ఎన్), ఎటిడబ్ల్యుఓ, ఇఒపిఆర్డీ, సిడిపిఒ, ఎపిఎం, అంగనవాడి సూపర్‌వైజర్లు విధిగా హాజరుకావాలని ఎంపిడిఓ సీతయ్య వివరించారు.

## ఎపిఎస్పీబలగాల ముమ్మర తనిఖీలు



కొయ్యూరు, జూన్ 23, ప్రభాతవార్త

ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు శుక్రవారం మండలంలో కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు ఆధ్వర్యంలో కొయ్యూరు, మంప పోలీసుస్టేషన్ల పరిధిలో పలుఅనుమానిత ప్రాంతాలలో స్నైఫర్‌డాగ్‌తో ఎపిఎస్పీబలగాలతో ముమ్మరతనిఖీలు నిర్వహించారు. మంప గ్రామశివారు నుండి బూదరాళ్ల గ్రామశివారువరకుగల రహదారి వెంబడి ఉన్న వంతెనలు, కల్వర్టులను అలాగే మండలంలోని అల్లూరి సీతారామరాజు స్మారకమందిరాలను క్షుణ్ణంగా తనిఖీచేసారు. ఇదిలా ఉండగా అకస్మాత్తుగా పోలీసులు ఇలా ముమ్మరతనిఖీలు నిర్వహించడంపై స్థానికులు ఆసక్తిగా, ఆతృతగా చర్చించుకుంటున్నారు.

## విద్యార్థులకు షెడ్ల ఏర్పాటు: హెటిరోను అభినందించిన గ్రామస్తులు



నక్కపల్లి, జూన్ 23, ప్రభాతవార్త

మండలంలోని ఉద్ధండపురం గ్రామం నుంచి ప్రతి రోజు పాయకరావుపేట తుని ప్రాంతాలకు చదువుకునేందుకు వెళ్లే విద్యార్థుల కోసం బస్సు షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వైకాపా మండల అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సర్పంచ్ వెంకటేశ్వరరావులు పట్టణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ ద్వారా హెటిరో ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు. అంతే ఈ విషయాన్ని నలుగురికి ఉపయోగపడే కార్యక్రమాన్ని కొనసాగించే విధంగా ముందడుగు వేసే చైర్మన్, రాజ్యసభసభ్యులు టీటీడి బోర్డు సభ్యులు డా. బండి పార్థసారధి రెడ్డి దృష్టికి ఫైనాన్స్ జీఎం సుబ్బారెడ్డి, సేఫ్టీ జీఎం కుల్లయ్యరెడ్డి, ఎన్ఎస్ఎన్ రెడ్డిలు కలిసి తీసుకు వెళ్లగా స్పందించిన చైర్మన్ డాక్టర్ బండి పార్థ సారధిరెడ్డి విద్యార్థుల కోసం షెడ్లు నిర్మించేందుకు ముందుకు వచ్చారు. అంతే ఉద్ధండపురం వినాయకుని ఆలయం వద్ద హెటిరో ఈ ప్రత్యేకమైన విద్యార్థులు ఉండేటట్లు షెడ్డును నిర్మించారు. శుక్రవారం అలయంలో ప్రత్యేక పూజలనంతరం జీఎంలు సుబ్బారెడ్డి, కుల్లయ్యరెడ్డి ఎన్ఎస్ఎన్ రెడ్డి, హెచ్ఆర్ సీనియర్ జీఎం రాజారెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి హాజరైన డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో హెటిరో చైర్మన్ డాక్టర్ బండి పార్థ సారధి రెడ్డి సీఎస్ఆర్ నిధుల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు వల్ల ప్రస్తుతం అనేక గ్రామాల్లో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ప్రధానంగా విద్య, వైద్య, త్రాగునీరుకి ఇచ్చిన ప్రాధాన్యత మరువలేనిదన్నారు. హెటిరో సంస్థ కొన్ని కీలకమైన ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి ఆ ప్రాంతపు ప్రజలకు ఎంతో ఉపయోగపడిందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆ గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు, పొడగట్ల పాపారావుకు వీసం రామకృష్ణ చేతుల మీదుగా సుబ్బారెడ్డి, కుల్లయ్యరెడ్డిలు షెడ్డు నిర్మాణపు చెక్కును అందజేశారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, సూరిబాబు, రాఘవులు, ప్రకాష్‌రావు హెటిరో ప్రతినిధి సిహెచ్ శ్రీనివాసరావులు, వైకాపా జిల్లా విద్యార్థి విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు ఉన్నారు.





## టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో బస్సు చైతన్య యాత్ర





విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఎలమంచిలి ఇంచార్జి ప్రగాడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏటికొప్పాకలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బస్సు చైతన్య యాత్రలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర ఇంచార్జి మల్ల సురేంద్ర, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం



ఆరిలోవ, జూన్ 23, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు పరిధిలో గల సచివాలయం-6 పాండురంగపురంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం ఆమె ప్రతి గడపకు వెళ్ళి నేరుగా ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా జగనన్న ప్రభుత్వంలో సచావాలయానికి అభివృద్ధి నిధులు 20 లక్షల రూపాయులు మంజూరు చేస్తున్నారని, ఆ నిధులతో ప్రతి ఏరియాలో కూడా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, సచివాలయం సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## లీన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ



విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

ప్రముఖ సేవా సంస్థ లీన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు కృష్ణవేణి (మీనా) జన్మదినం సందర్భంగా సుమారు 6వందల మందికి ఏన్జిజిఎస్ జివిఎంసి హై స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను స్టేషనరీలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకురాలు మీనా మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాల నుంచి అనాద పేద పిల్లలను అక్కున చేర్చుకుని వారికి కావలసిన స్టేషనరీ దుస్తులు, తదితర అవసరాలను సమకూరుస్తామని అంతేకాకుండా బ్లడ్ క్యాంపులు నిర్వహించి అత్యవసర పరిస్థితులలో రక్తం కావలసిన వారికి రక్తాన్ని అందిస్తామని ఐ మరియు మెడికల్ క్యాంపులు నిర్వహించి మందులను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరికైనా ఎప్పుడైనా బ్లడ్ విషయంలో గాని అనాథ పిల్లల విషయంలో గాని ఎటువంటి సహాయ కావల్సివచ్చినా మా ఫోన్ నెంబర్లు కు కాల్ చేయండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి లక్ష్మి, సరస, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల ఎన్సిసి ఉన్నతాధికారి ఎంవిఎన్ నిర్మల వాలంటీర్లు, రఘు, చాందిని, జయ వెంకటేశ్, రాజీ తదితరులు పాల్గొన్నారు.

## బాలల ప్రత్యేక కౌంటర్లు పరిశీలించిన ఏపిసిఆర్‌పిసి సభ్యులు సీతారాం




జగదాంబ, జూన్ 23, ప్రభాతవార్త

జగన్నాథ రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా టర్నర్‌చౌల్ట్రీలో పది రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా బాలలకు ప్రత్యేకంగా చేసిన ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం శుక్రవారం పరిశీలించారు. అనంతరం క్యూ లైన్లలో వచ్చేపిల్లలకు, దేవస్థానం ఏర్పాటు చేసిన వేడి పాలు, బిస్కెట్లు పంపిణీని ప్రారంభించారు. అనంతరం చంటి బిడ్డలతో పాలురివ్వటం తల్లులకు, 5ఏళ్లలోపు బాలలకు, దివ్యాంగ బాలలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించారు. చంటి పిల్లలకు పాలు ఇచ్చే ప్రత్యేకకేంద్రాల ఏర్పాటుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. 1098 చేస్తున్నసేవలపై ఆరా తీశారు. ప్రత్యేకంగా వైద్యసేవలు అందించేలా చర్యలు చేపట్టాలని సీతారాం సూచించారు. జిల్లేక ఉత్సవాల్లొపిల్లల బాలల హక్కుల మోక్షణ కమిషన్ సభ్యులు ఆలయంలోని అంశాలను పరిగణలోనికి తీసుకుని ఏర్పాట్లుచేయడం హర్షణీయమన్నారు. అన్ని శాఖల సమన్వయంతో దర్శనాలకొచ్చే యాత్రికులకు ప్రత్యేక దృష్టితో సేవలందించాలని సూచించారు. ఆలయ ఇఒ. రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ కమిషన్ ఆదేశాలు, జిల్లాకలెక్టర్ సూచనలు, అధికార యంత్రాంగం సమన్వయంతో పిల్లలకు, తల్లులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉత్సవాలు పరిసమాప్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో దేవస్థానం ప్రధాన అర్చకులు జగన్నాథ ఆచార్యులు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టైమ్ 100 కంపెనీల జాబితాలో మీషో

ఆరిలోవ, జూన్ 23, ప్రభాతవార్త

ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ మీషో 2023 కోసం ప్రపంచంలోని 100 అత్యంత ప్రభావవంతమైన కంపెనీల టైమ్ ప్రతిష్టాత్మక జాబితాలో చేరింది. ఇది భారతదేశ ఇ-కామర్స్ ల్యాండ్ స్కేప్‌పై అసాధారణ ప్రభావాన్ని చూపిందని మీషో ప్రతినిధి అన్నారు. ఈ సంవత్సరం దాని మూడవ ఎడిషన్‌లో, టైమ్ 100 అత్యంత ప్రభావవంతమైన కంపెనీలు జాబితా ఆరోగ్య సంరక్షణ, వినోదం, సాంకేతికత, రిటైల్ శక్తితో సహా-పరిశ్రమలను రూపొందించడంలో మనం జీవించే, పనిచేసే విధానాన్ని పునర్నిర్వచించడంలో గణనీయమైన సహకారాన్ని అందించింది. జాబితాను సంకలనం చేయడానికి, దాని గ్లోబల్ నెట్‌వర్క్ కంట్రిబ్యూటర్లు కరస్పాండెంట్లతో పాటు బయటి నిపుణులను పోల్ చేసేందుకు. అప్పుడు టైమ్ ఎడిటర్లు ప్రతి ఒక్కటి ప్రభావం, ఆవిష్కరణ, ఆశయం, విజయంతో సహా కీలకమైన అంశాలపై విశ్లేషించారు, ఫలితంగా 100 వ్యాపారాల విభిన్న సమూహం ముందుకు సాగడానికి అవసరమైన మార్గాన్ని చార్ట్ చేయడంలో సహాయపడుతుందని తెలిపారు.

## యువత చెడు అలవాట్లకు లోనుకారాదు




జగదాంబ, జూన్ 23, ప్రభాతవార్త

సింహాద్రి టీవీంటి హిమ హ్యుమానిటేరియన్ ఆధ్వర్యంలో టిఎస్ఆర్ అండ్ టిబికె కళాశాల ఆవరణలో మాదక ద్రవ్యాల నిరోధకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. మత్తుపదార్థాలకు బానిసలు కాకూడదని, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని కోరుతూ నగరంలోని ప్రతి కళాశాలలో మాదక ద్రవ్యాల నిరోధకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం చాలాగొప్ప విషయమని ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్సిపి. కిశోర్‌కుమార్ అన్నారు. సరదాకోసం స్నేహితులతో చెడుఅలవాట్లకు లోనుకారాదన్నారు. గాజువాక శాసనసభ్యుడు తిప్పల గురుమూర్తిరెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ కోసం యువత నేరాలకు పాల్పడుతున్నారన్నారు. యువత మంచి మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ మోటివేషనల్ స్పీకర్ జానీ జిల్లెపల్లి సన్నిలాలు, హిమ డైరెక్టర్ బిపిన్ మూర్తి, సింహాద్రి టీవీంటి డైరెక్టర్ టివి కృష్ణారావు, హిమ ఫౌండర్ టి.వి.డి దాస్, టిఎస్ఆర్ అండ్ టిబికె కళాశాల డైరెక్టర్ టి.బలరామకృష్ణ, కొయ్య ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిరోధకంపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలు, పోస్టర్లను విడుదల చేసి పంపిణీచేశారు.

## షుగర్ ఫ్యాక్టరీ జోలికి వస్తే సహించేది లేదు

### మాజీ ఎమ్మెల్సీ నాగజగదీష్



అనకాపల్లి, జూన్ 23, ప్రభాతవార్త

షుగర్ ఫ్యాక్టరీ జోలికివస్తే సహించేది లేదని బుద్ధనాగజగదీష్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి వివి రమణ సహకార చక్కర కర్మాగారం ఉన్న చరాస్తుల విలువ నిర్ధరించడానికి డేవిడ్ మొకం అనే ప్రవేట్ సంస్థ వారిని ప్రభుత్వం పంపడం పట్ల బుద్ధ నాగజగదీష్ మండిపడ్డారు. పరిశ్రమ శాఖ మంత్రి నియోజకవర్గంలో రైతులకు మేలు చేసే కార్మాగారం పటల వ్యవహరిస్తున్న వైఖరికి గూర్చి గతంలో అందరికీ తెలియజేశామని అయినా మంత్రి బరితెగించి ఫ్యాక్టరీ అమ్మకానికి సిద్ధపడడం సిగ్గుచేటని తన ప్రయోజనాల కోసం 13000 మంది రైతులకు నట్టేట ముంచితే చూస్తూ ఊరుకోబోమని తెలిపారు. ప్రస్తుతం రాష్ర ంలో దొంగల రాజ్యం నడుస్తుందని అందుకు తగినట్టుగానే ఫ్యాక్టరీ అధికారులు ఉద్యోగులు దొంగ చాటు వ్యవహారాలు నడుపుతున్నారని వీరినిక్షమించే ప్రసక్తే లేదని అన్నారు. గత సంవత్సరం నుంచి ఫ్యాక్టరీలో కోట్లాది రూపాయలు విలువైన సామగ్రి దోచుకోబడిందని దీనికి ప్రస్తుత విఆర్ ఎస్ ఉద్యోగులు బాధ్యత వహించాలన్నారు. దొంగచాటుగా ఫ్యాక్టరీ ఆస్తు విలువ నిర్ధారణకు వచ్చిన థర్డ్ పార్టీ వారికి రెడ్ కార్పెట్ పరిచిన ఉద్యోగులు రైతులను ఫ్యాకర్టీలోకి రాకుండా గేట్లు బిగించి తాళాలు వేసిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛంద పదవి విరమణకు తేదీ ఏప్రిల్ 4న ఆమోదం తెలిపిన ఉద్యోగికి మే 1 2022 విధుల్లోకి తీసుకొని కోట్లాది రూపయాల రైతు సొమ్ము కాజేస్తాడని ఇది రైతులకు చేసిన ద్రోహం అని అన్నారు. కార్మికులకు అక్రమగా చెల్లించిన వేతనాలు లిక్విడేటర నుంచి రికవరీ చేయాలని నాగజగదీష్ డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీని కాజేసి కుట్రకు సహకరించే ఉద్యోగులకు అతి త్వరలోనే రైతుల సత్తా ఏంటో చూపిస్తారని ఫ్యాక్టరీ ను కాపాడుకోవడానికి టీడీపీ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని రైతుల ప్రయోజనాలే తెలుగుదేశం పార్టీకి ముఖ్యమని అనకాపల్లి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ అన్నారు.

## విద్యా, వినోద, విజ్ఞాన వేదిక ఎస్ఎఫ్ఎస్ స్కూల్

### -ఎంఎస్ఎఫ్ఎస్ స్కూల్స్ జనరల్ మేనేజర్ సురేష్

### -ఘనంగా ఎస్ఎఫ్ఎస్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఆరంభం



విశాఖపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

విద్యా వినోద, విజ్ఞాన వేదికగా సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విశ్వవిఖ్యాతి నర్జిస్తున్నదని ఎంఎస్ఎఫ్ ఎస్ స్కూల్స్ జనరల్ మేనేజర్ రెవరెండ్ ఫాదర్ బి.సురేష్‌బాబు పేర్కొన్నారు. సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను ముఖ్యఅతిధిగా సురేష్ ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 50ఏళ్ళు పాటు లక్షలాది మందికి సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూలు విద్యా విజ్ఞాన రంగాల్లో సేవలు అందించిందన్నారు. ఇక్కడి విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని ఆర్జిస్తున్నారన్నారు. ఈ పాఠశాల ప్రస్తుత ప్రిన్సిపల్ ఫాదర్ మనోజ్‌జార్జ్ విద్యార్థులలో సృజనాత్మకత ప్రతిభను ప్రోత్సహించటానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. సాంస్కృతిక క్రీడా రంగాల్లో ఇక్కడ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకున్నందుకు మనోజ్ ఇక్కడ ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమైన అన్నారు. ఈ నేపథ్యంలో మనోజ్ మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో జరిగే గోల్డ్ న్ జూబ్లీ సెలబ్రేషన్స్‌కు శుభ ప్రారంభం జరిగిందన్నారు. ప్రతినెల ఒక కార్యక్రమాన్ని గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ పురస్కరించుకుని నిర్వహించదలిచామన్నారు. ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులు దేశవ్యాప్తంగా ఎంతో మంది పోలీసు శాఖ రెవెన్యూ శాఖ వైద్య శాఖలో విశిష్ట సేవలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ ఎస్ స్కూల్ ముఖ ద్వారాన్ని ముఖ్యఅతిధి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ జోజి, చిన్న వాల్తేరు కోటక్ సాలేషన్ స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ విజయశేఖర్, ఫాదర్ జోసెఫ్, ఫాదర్ టివి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన



జగదాంబ, జూన్ 23, ప్రభాతవార్త

టర్నర్ చౌల్ట్రీ ప్రాంగణంలో శ్రీజగన్నాథ స్వామి వారి దశావతార మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక వేదిక పై మయూరి డాన్స్ అకాడమి విద్యార్థులు ప్రదర్శించిన కచూచిపూడి నృత్య ప్రదర్శన అందర్ని ఆకట్టుకుంది. వివిధ సంకర్తనలకు చిన్నారులు నృత్యంచేసి అందరిమన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ టి.రాజగోపాలరెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మకవేత్త ఎం.వి.రాజశేఖర్, పి.జగన్నాధాచార్యులు, నృత్య దర్శకురాలు టి.ఉష విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇఒ రాజగోపాల్ రెడ్డి నృత్యకళాకారులకు ప్రశంసాపత్రాలు అందచేసారు.

## ఆడపిళ్ళల హాస్టళ్ళలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

### విదసం ఐక్యవేదిక విజ్ఞప్తి



జగదాంబ, జూన్ 23, ప్రభాతవార్త

ఆడపిల్లల హాస్టళ్లు, రెసిడెన్సియల్ స్కూళ్ళ కాంపౌండ్‌ల చుట్టూ సిసికెమెరాలు అత్యవసరంగా ఏర్పాటు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావును విదసం ఐక్యవేదిక కన్వీనర్ బూసి వెంకటరావు, ఐక్యవేదిక నాయకురాలు ఈతలపాక సుజాత తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో భూ కబ్జాదారులు పేట్రేగిపోతున్నారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన 3,500 గజాల విలువైన స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జానుండి కాపాడి సాంఘిక సంక్షేమ శాఖకు అప్పగించామని, అది మళ్ళీ కబ్జాదారుల గుప్పెట్లోకి పోకుండా నిరంతరం అధికారులు నిఘా ఉంచాలన్నారు. విశాఖలో రౌడీమూకలు యథేచ్ఛగా తిరుగుతూ సాక్షాత్తు ఎంపి కుటుంబాన్ని కిడ్నాప్‌కు పాల్పడడంతో నగర ప్రజలకు రక్షణ కరువయ్యిందని ఆవేదనను వ్యక్తం చేసారు. ఆడపిల్లల హాస్టళ్ళలో సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని, ఎస్సీ లబ్దిదారులకు మధురవాడలో కేటాయించిన పౌల్ట్రీ షెడ్‌లు అన్యాక్రాంతం కాకుండా చుట్టు ప్రహరీ గోడ నిర్మించి రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో విదసం ఐక్యవేదిక నాయకులు కోల హరిబాబు, ఈతలపాక సుజాత, డి.నిర్మల, కస్తూరి వెంకటరావు, బల్లకుమార్, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరమెట్ట నివాస గృహాల సమస్యల పరిష్కారానికి హామీ



జగదాంబ, జూన్ 23, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 33 వార్డు వెంకటేశ్వరమెట్ట ఏరియాలో గల నివాస గృహాల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని టిడిపి విశాఖపట్నం పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరడాక్టర్ చక్రవర్తి జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునకు ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రంను అందచేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ 2002వ సంవత్సరంలో వెంకటేశ్వరమెట్ట శ్రీవెంకట గౌరీగ్రంధాలయం వద్ద ఇమిది మంది జడ్జిలతో ఉచిత న్యాసలహా సదస్సు నేను ఏర్పాటుచేసి అక్కడున్న ప్రజలు, నేనూ సమస్యను వివరిస్తే వారు అప్పట ఎండోమెంట్ ఇఒ కమిషనర్‌ని కోర్టుకు పిలిపించి వీరంతా ఎ1920 నుంచి పక్కా రిజిష్టర్ డాకు ్యమెంట్లలో ఉన్నారని, మీ వద్ద ఏమైనా డాక్యుమెంట్లు ఉన్నాయా అని అడిగారన్నారు. ఎటువంటి డాక్యుమెంట్ చూపించకపోవడంతో అ సమస్య అక క్కడతో ఆగిపోయి, మరలా 2023లో అక్కడి వారికి నోటీసులు ఇవ్వడం, దేవాదాయ శాఖకి చెందినదని నోటీసు బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ 150 సంవత్సరాలుగా 500 కుటుంబాల జనజీవనం సాగిస్తున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం కలెక్టర్ స్పందిస్తు అక్కడ ఉన్న ంకటేశ్వరస్వామి గుడికి ప్రత్యామ్నాయంగా వేరొక స్థలాన్ని ఇస్తు అక్కడ ఉన్న నివాసితులకు రెగ్యులరైజ్ చేస్తామని హామి ఇచ్చినట్టు తెలిపారు.

## మారేడుపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం

### పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ



అనకాపల్లి, జూన్ 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సూక్ష్మస్థాయిలో కూడా కార్యక్రమాలను రూపొందిస్తోందని అధికారులు ప్రజలకు మరింత చేరువుగా వెళ్లేందుకు జగనన్న సురక్ష పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని రాష్ట్ర పథకాన్ని అమల్లోకి తీసుకు వచ్చిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. అనకాపల్లి మండలం మారేడుపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీపీ గొర్లి సూరిబాబు సర్పంచ్ సాలాపు కనకరాజు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నమంత్రి అమర్నాథ్ ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు లబ్ధిపత్రాలను అందజేశారు. ఇదే సమయంలో కొంతమంది తమకు ఇళ్ల పట్టాలు అందలేదని సాంకేతిక కారణాల వల్ల కొన్ని పథకాలు తమకు రావడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన అమర్నాథ్ అధికారులును పిలిచి రేపటి నుంచి ప్రతి ఒక్క అధికారి సూక్ష్మస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పనిచేసయానలి అర్హత ఉండి పథకాలు అందని వారు ఉండకూడదని చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కరించడం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంలో అధికారులు సిబ్బంది, చిత్త శుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. జగనన్న ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకునిముందుకు వెళుతోందని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు అందాలని సొంత స్థలాలలో ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వ అందించే ఆర్థిక సహాయం వెంటనే అందించాలని ఆయన సూచించారు. ఈనేపథ్యంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని జగనన్న ప్రభుత్వం ఇచ్చిన మాట నిలచెట్టుకుంటుందని అందుకు నిదర్శనమే ఈ నవరత్నాలని అన్నారు. స్వాతంత్రం వచ్చిన ఇన్నాళ్ళలో రాష్ట్రాన్ని పాలించిన ఏ ప్రభుత్వం అయినా ఇన్ని పథకాలను ప్రజలకు అదించిందా అని ఆయన అన్నారు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను తెలుసుకొని వాటిని పరిస్కరించడం కోసం అనేక పథకాలను అమలుచేస్తున్నారని విద్యా వైద్య, వ్యవసాయం రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసకువచ్చారని అమర్నాథ్ చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలకు మంచి చేస్తున్న జగన్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టితో గెలిపించి రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లె సూరిబాబు, మారేడుపూడి సర్పంచ్ తాసిల్దార్ గంగాధర్, రూరల్ సీఐ రవికుమార్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక పరిపుష్టికి బ్యాంకులే మూలం

### -జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి -వ్యవసాయం వ్యాపారం, చిరుపరిశ్రమలు అభివృద్ధికి సహకరించాలి - బ్యాంకుల సహకారం అవసరం



అనకాపల్లి, జూన్ 23, ప్రభాతవార్త

ఏ ప్రాంతమైన ఆర్థికంగా పరిపుష్టి సాధించాలంటే బ్యాంకులే కీలకమని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో నాల్గవ త్రైమాసికంలో బ్యాంకులు సాధించిన లక్ష్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం కౌలు రైతులు స్వయం సహాయక సంఘాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మొదలైన వాటికి తగిన రుణాలు అందించి బ్యాంకర్ల జిల్లా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని పిలుపు నిచ్చారు. జిల్లా వేగంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం బ్యాంకు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇకపై సమావేశాలకు పూర్తి సమాచారంతో బాధ్యత గల అధికారులు పాల్గొనాలని ఆదేశించారు. విద్యార్థులు ఉద్యోగుల రైతులకు మహిళా సంఘాలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు. వాటి అభివృద్ధికి నిపుణులతో అధ్యయనం చేయించాలన్నారు. జగనన్నతోడు సద్వినియోగం, టిడ్కో పీఎంఐజిపి సిఎంఎంఎస్‌వై, పిఎంఎఫ్‌ఎంఈ రుణాలపై సమీక్ష జరిపి వేగంగా గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు బ్యాంకు జిల్లా ప్రతినిధి పూర్ణిమ నాబార్ట్ జిల్లా అధికార శ్రీనివాసులు డిడిఎమ్ నాబార్డ్ జి ఆర్ సామంత్‌కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ బ్యాంకు అధికారులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అందరిని ఆకట్టుకున్న 'మెలోడి' సినీ సంగీత విభావరి



జగదాంబ, జూన్ 23, ప్రభాతవార్త

డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మెలోడిక్రియేటర్స్ నిర్వహించిన సినీ సంగీత విభావరి అందరిని అకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎస్‌కెఎంఎల్ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు, భారత్ వికాస్ పరిషత్ జాతీయస్థాయి ప్రతినిధి ఆర్‌సి జైన్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన పలువురు గాయనీ, గాయకులు పలు సినీగీతాలను మధురంగా ఆలపించి అందరి మనసులకు హాయిని నింపారు. నగరంలో పలు స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు సంఘ సేవకులుగా పేరుగాంచిన సమయమంతుల సోమరాజును సంస్థ తరుపున ప్రముఖుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. మెలోడీక్రియేటర్స్ అధ్యక్షుడు సిహెచ్‌వి సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త, సంస్థ కార్యదర్శి ఎంవి రాజశేఖర్, వాగేధ్వి సత్యనారాయణ, వి.ప్రభాకర్, ఎంఎస్ మాధవ్, పుండరీకుమార్, ఫణిస్వామి, చెన్నాతిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావ్యంగా ఆలపించిన స్వర గీతికలు



జగదాంబ, జూన్ 23, ప్రభాతవార్త

స్వరగీతిక సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో విశాఖ పౌరగ్రంధాలయంలో ఎన్టీఆర్, ఎఎన్ఆర్ చిత్రగీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఇందులో రాజారావు, లయ పాడినచేయి చేయి తగిలింది, బొమ్మిడి సత్యనారాయణ, రమణిపాడిన రేపంటి రూపంకంటి, మహమ్మదకాన్, సుజాత పాడిన నా కళ్ళు చెబుతున్నాయి, రాంబాబు, ఆదిలక్ష్మి పాడిన కోలో కోలోయన్న, వెంకటేష్‌మాష్టారు మనుపల్లా పాడిన వయసు ముసురుకొస్తున్నది తదితర పాటలు అందరిని అలరించాయి. ఎస్ఎస్ఎన్‌రాజు మాధురి పాడిన రవివర్మకే లోకేష్ పాడిన సంభవం నీకే సంభవం ఈ కార్యక్రమంలో చెన్నా తిరుమలరావు, శివసాయి గోపాలరావు, సన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్

ఈస్ట్‌పాయింట్ కాలనీ బ్రాంచ్-13321, డోర్ నెం. 8-23-1, జిసిసి బిల్డింగ్, ఉడా పార్కు ఎదురుగా, ఈస్ట్‌పాయింట్ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017. ఫోన్ నెంబర్: 0891-2546759, ఇ-మెయిల్ ఐడి: ubin0813320@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

(1). శ్రీ గొల్లు వైష్ణవి, ఫ్లాట్ నెం. 3B, బ్లాక్ ఎ, పార్కులేన్ రెసిడెన్సీ, ఈస్ట్ పాయింట్ కాలనీ, విశాఖపట్నం-530017, (2) శ్రీమతి గొల్లు శారద, ఫ్లాట్ నెం. 3B, బ్లాక్ ఎ, పార్కులేన్ రెసిడెన్సీ, ఈస్ట్ పాయింట్ కాలనీ, విశాఖపట్నం-530017, (3) శ్రీ అల్లు వెంకట వరప్రసాదరాజు, ఫ్లాట్ నెం. A4, బ్లాక్ ఎ, పార్కులేన్ రెసిడెన్సీ, ఈస్ట్ పాయింట్ కాలనీ, విశాఖపట్నం-530017.

డియర్ సర్ / మేడమ్

విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈస్ట్ పాయింట్ కాలనీ బ్రాంచ్ నందలి శ్రీ గొల్లు వైష్ణవి అనే పేరు గల లోన్‌ఖాతా తేది 29.05.2023న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.05.2023 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 28,65,898.66 (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు అరవై ఆరు పైసలు) మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (లక్షలలో) | మొత్తం బకాయి (రూ॥) |
| --- | --- | --- |
| ఎడ్యుకేషనల్ లోను (టర్మ్ లోను) | రూ. 30.00 లక్షలు | రూ. 28,65,898.66 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ. 28,65,898.66 (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు అరవై ఆరు పైసలు) మరియు తేది 01.06.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

(విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 3743/2002, గొల్లు శారద పేరునగల ఆస్తి): గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, వాల్తేరు వార్డు, టి.ఎస్.నెం. 124 భాగం & 125/2A1, డోర్ నెం. 6-22-7/88, మొత్తం 4000.00 చ॥గ॥ లేదా 3344.52 చ॥మీ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 70.00 చ॥గ॥ లేదా 58.529 చ॥మీ॥ స్థలం వాటాతో మరియు అందులోని "పార్కులేన్ రెసిడెన్సీ", లెవెల్-III, బ్లాక్-ఎ, 2వ అంతస్తులో 1470 చ॥అ॥ విస్తీర్ణం, సెల్లార్‌లో ఒక కారు పార్కింగ్ గల ఆర్‌సిసి ఫ్లాట్ నెం.బి. స్థలానికి హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఈస్ట్ కోర్టు అపార్ట్‌మెంట్స్, ఉత్తరం: సన్-ఎన్ సీ అపార్ట్‌మెంట్స్. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.ఎ, దక్షిణం: ఓపెన్ స్పేస్ ఫేసింగ్ 40 అ॥ రోడ్డు, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: 7 అ॥ వెడల్పు ఉమ్మడి వరండా.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 05.06.2023,
స్థలం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం


## చింతపల్లిలోని ఆధార్ కేంద్రాన్ని గిరిజనులకు కేటాయించాలి



చింతపల్లి, జూన్ 23, ప్రభాతవార్త

చింతపల్లిలోని ఆధార్ కేంద్రాన్ని గిరిజనులకు కేటాయించాలని ఆదివాసీ మేధావు ల వేదిక రాష్ట్ర కార్యదర్శి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి అన్నారు. శుక్రవారం వివిధ దినపత్రికలలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు ఆధార్ కేంద్రాన్ని సీజ్ అనే వార్తకు ఆయన స్పందిస్తూ చింతపల్లి ఆధార్ కేంద్రం ఇంతవరకు గిరిజనేతరుల చేతుల్లో ఉందన్నారు. ఆధార్ కార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు మండలంలోని సుదూర గ్రామాల నుండి గిరిజనులు వచ్చినా సమస్య పరిష్కారం అయ్యేదికాదు సరికదా! రోజులు తరబడి ఆధార్ కేంద్రం చుట్టూ తిరగవలసి వచ్చేదన్నారు. ఆధార్ కేంద్రం నిర్వాహకులు దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పివో స్పందించి గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లేక కంప్యూటర్ పరిజ్ఞానం, నైపుణ్యం కలిగిన ఎంతో మంది వున్నటువంటి వారిని గుర్తించి అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ పరంగా ఎటువంటి అవకాశ మార్గాలు వున్నా మొదటగా గిరిజనుల నుండి ధరఖాస్తు అహ్వా నించాలని ఆయన డిమాండు చేశారు. ఇప్పటికీ ఐటిడిఎలో ఏం జరుగుతుందో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొందని, అన్నీ అయిపోయిన తర్వాత నామకార్థానికి నోటిఫికేషన్లు ఇస్తున్నారు తప్ప గుట్టు చప్పుడు కాకుండా కేటాయింపులు లోలోపల ఎప్పుడో జరిగి పోతున్నాయని ఆయన ఆరోపించారు. చింతపల్లి ఆధార్ కేంద్రాన్ని గిరి యువతకు కేటాయించి ఆధార్ కష్టాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.

## జగనన్న పాలనంతా పేదల పక్షమే : పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



చింతపల్లి,జూన్ 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు బంధువని, ఆయన పాలన అంతా పేద పక్షాన్నే సాగుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం అన్నవరం గ్రామ సచివాలయం పరిధిలోని పనసలపాడు, నేరేడు వీధి, భరంగ్‌బంధ, అన్నవరం, గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 243 గడపలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఈ నాలుగేళ్ల కాలంలో పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి గడపలోనూ ఎంత మొత్తంలో సంక్షేమ లబ్ధి చేకూరిందో వివరించారు. స్థానికులు ఆమె దృష్టికి తీసుకొచ్చినటువంటి సమస్య లను కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. ఈ సందర్భంగా శుక్రవారం నుంచి ప్రారంభమైన జగనన్న సురక్ష గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికీ మిగిలిన పోయి పరిష్కారం కాని సమస్యల ను జగనన్న సురక్ష కార్యక్రమంలో పరిష్కారం లభిస్తుందన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా మీ ఇళ్లకు వచ్చే ప్రజా ప్రతినిదులు, వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ అధికారుల దృష్టికి సమస్యలు తీసు కొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోరుకుంటుంటే దాన్ని వ్యతిరేకిస్తున్నది ప్రతిపక్షాలని తెలి పారు. పేదవాడెప్పుడూ పేదవాడిగానే ఉండాలని చంద్రబాబునాయుడు ఆలోచనని, అందుకే పేదలకు ఇచ్చే ఇళ్ల దగ్గర నుంచి గడపగడపకు అందించే సంక్షేమ పథకాల వరకు అన్ని అడ్డుకునేందుకు శత విధాలా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. భారతదేశంలో మరెక్కడా లేని విధంగా ఎంతో పారదర్శ కమైన పాలన అందిస్తూ ఇప్పటికీ పరిష్కారం కానీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధం కావ డం ఇదే తొలిసారి అన్నారు. ఇప్పటికే 99.05 శాతం హామీలను అమలు చేసిన ప్రభుత్వం మిగిలిన 05 శాతం సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్న వరం సర్పంచ్ పాంగి సన్యాసిరావు, స్థానిక ఎంపీటీసీ కొర్ర సూరిబాబు, గ్రామ పెద్దలు వంతల మంజు, ఎంపీపీ కొరబు అనూష, దేవి వైస్ ఎంపీపీ గోపి నాయక్ శారదా, జడ్పిటిసి పోతురాజు బాలయ్ మండల అధ్యక్షులు మోరి రవి, మండల కన్వీనర్ పాంగి గుణబాబు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దురియా పుష్పలత, ఎంపీటీసీలు మఠం రాజులమ్మ, మీనా కుమారి, ఎంపీటీసీ మోహన్‌రావు, నాయకులు బెన్ని బాబు బొజ్జన దొర, సోషల్ మీడియా కన్వీనర్ కురసా తిరుపతి, తాజాంగి వైస్ సర్పంచ్ గెమ్మెల రవి, నాయకులు వంతల వినీత్, చంటి, ఎంపిటిసి పాంగి బాబురావు, కోఆప్షన్ సభ్యులు నాజర్ వలీ, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రత్యక్ష ప్రారంభోత్సవ కార్యక్రమం



పద్మనాభం, జూన్ 23, ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో సీఎం చేతుల మీదుగా శుక్రవారం లాంఛనంగా ప్రారంభించిన జగన్ అన్న సురక్ష కార్యక్రమాన్ని పద్మనాభ ఎంపీపీ కె.రాంబాబుతో పాటు సర్పంచులు ఎంపీటీసీలు మండల అభివృద్ధి అధికారులు వీక్షించుట జరిగింది. ఈ కార్యక్రమాన్ని పద్మనాభం మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల కార్యాలయంలలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన జగనన్న సురక్ష ప్రత్యక్ష ప్రచారాన్ని ప్రదర్శించడం జరిగింది.

## నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుకు ఆహ్వానం : ప్రిన్సిపాల్ కే.సంజయ్

పీఎం పాలెం, జూన్ 23, ప్రభాతవార్త

కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయలో 2024-25 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశం కోసం 20 జనవరి 2024న నిర్వహించబోయే ప్రవేశ పరీక్షకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే.సంజయ్ తెలియజేశారు.అభ్యర్థులు నవోదయ విద్యాలయ సమితి వెబ్‌సైటు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయ్.జీవోవి.ఇన్ నుండి వున్న లింకు ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, 10 ఆగస్టు 2023 లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ప్రస్తుత విద్యా సంవత్సరం లో జిల్లాలో ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5 వతరగతి చదువుతూ ఉండాలని, 2023-24 కంటే ముందు 5వ తరగతి ఉత్తీర్ణత పొందినవారు, గతంలో పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అనర్హులు అని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు 1-5-2012 నుండి 31/7/2014 మధ్యలో జన్మించి ఉండాలని, 3,4,5 తరగతులు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి ఉండాలని చెప్పారు. పూర్తి వివరాలకు సమాచార సంచికను నవోదయ విద్యాలయ సమితి వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అని అన్నారు.

## ఆషాఢమాసం మొదటి శుక్రవారం భక్తులతో కిటకిటలాడిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం



పీఎం పాలెం, జూన్ 23, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాఢ మాసం మొదటి శుక్రవారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు జరిపించారు. సాయంత్రం అమ్మవారికి సుగంధ ద్రవ్య పంచామృత జలాభిషేకాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మ, శ్రీరామ్ ప్రకాశం జరిపించారు. పి.ఎం.పాలెం వాస్తవ్యులు అప్పారావు, మహాలక్ష్మి, కుటుంబ సభ్యుల ధన సహాయంతో ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాదం భక్తులు దరికి ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఆలయ ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, పిళ్లా వెంకటరమణ, పొట్నూరి హరికృష్ణ, కేశనకుర్తి అప్పారావు, పిళ్లా మోహన్ శివ కృష్ణ, గ్రామ పెద్దలు పీస రామారావు, బావిశెట్టి సత్యనారాయణ ముఖ్య సభ్యులు పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, గూడేల కామేశ్వరరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యుత్ ఛార్జీల పెంపుదలను వ్యతిరేకించండి

### ఆరు రకాల బిల్లులను ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలి -సిపిఎం, సిపిఐ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స పిలుపు



పాడేరు,జూన్23,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ భారాన్ని వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పిలుపు నిచ్చారు. పాడేరు సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సిపిఎం పార్టీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు పాల్గొన్నారు. సిపిఐ మండల కార్య దర్శి కూడా రాజారావు అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ స్థిర చార్జీలు, కస్టమర్ చార్జీలు, విద్యుత్ సుంకం, ట్రూ అప్ చార్జీలు, 2014 సంవత్సరం నుండి 2019 వరకు, అక్కడినుండి 2021 సంవత్సరంలో ఇంధన కొనుగోలు సర్దుబాటు, 2023లో ఇంధన కొనుగోలు సర్దుబాటు చార్జీల పేరుతో, అసలు కరెంట్ బిల్లు కాకుండా, బిల్లు పై మరో ఆరు రకాల అదనపు బిల్లులు వేసి విద్యుత్ వినియోగదారుల జేబులు ఖాళీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చేయలని విధించింది. విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో మరో భారం,విద్యుత్ వినియోగదారుల పై వేయబోతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి ఇంటికి ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించనున్న ప్రభుత్వం, స్మార్ట్ మీటర్ల డబ్బులను 10 సంవత్సరాల పాటు 120 నెలలు వినియోగదారుల బిల్లులో వేసి వసూలు చేయనున్న ప్రభుత్వం ఆదానికి సేవలో జగన్ సర్కార్ పనిచేస్తుందని విమర్శించారు. ఇప్పటికే నూతన విద్యుత్ విధానం పేరుతో 20వేల కోట్లు విద్యుత్ వినియోగదారుల నుండి గుంజుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,పాలకులు ప్రైవేట్ విద్యుత్ సంస్థలతో చేసుకున్న అక్రమ ఒప్పందాలు, బొగ్గు సరఫరా, అవినీతి కార్పొరేట్లకు మేలు చేసే చర్యలు, విద్యుత్ సంస్థల అపసవ్య విధానాలు వెరసి తడసి మోపెడవుతున్న విద్యుత్ భారాలన్నారు. విఫలమైన విద్యుత్ సంస్కరణలు, సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రత్యక్షంగా భరించాలి, విద్యుత్ నియంత్రణ మండలి ప్రయోజనాలను పరిరక్షించడంలో విద్యుత్ నియంత్రణ మండలి విఫలమయిందని ఆరోపించారు. ప్రజలంతా సంఘటితమై మరో విద్యుత్ పోరాటా నికి సిద్ధం కావాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ సిపిఎం మండల కార్యదర్శి ఎల్.సుందర్రావు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె ప్రభుదాస్ జన వేదిక నాయకులు ఆనందరాజు సిపిఐ సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## లగిసపల్లిలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం : కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

### బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ



పాడేరు, జూన్ 23,ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటికి బిజెపి కార్యక్ర మంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని, కేంద్ర పథకాలను రాష్ట్రప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం లగిసపల్లి గ్రామంలో బీజేపీ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తున్న నిధులతో కూడిన కరపత్రాలను రామకృష్ణ పంపిణిచేశారు,గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం కోసం నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. 2023 జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉచితంగా బియ్యాన్ని పంపిణి చేస్తున్నారని అన్నారు. అలాగే గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులకోసం రూ.55 కోట్ల నిధులు విడుదల చేసారన్నారు. రైతుల కోసం పిఏం కిసాన్ పథకం కింద యేటా రూ.6 వేలు అందిస్తున్నారని అన్నారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా డెలివరీ ఐనా బాలింతలకు 2017 నుండి ఇప్పటి వరకు రాష్ట్రంలో 14,32,329 మంది మాతృ మూర్తులకు రూ.647 కోట్లు నేరుగా వారి ఖాతాలకు జమ చేశారని రామకృష్ణ పేర్కొన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను కరోనా వచ్చిన దేశంలో అభివృద్ధి, సంక్షేమం విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీ పడలేదన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో మరోసారి నరేంద్ర మోదీ నాయకత్వానికి ప్రజలు మద్దత్తు ఇచ్చి ఆశీర్వాదించాలని ఆయన కోరారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, లగిసపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఒకటవ తేదీ నుండి ఇంటికే అంగన్వాడీ సరుకులు

### జిల్లాలో రూ.1.37 లక్షల మందికి లబ్ధి : జేసి శివ శ్రీనివాసు



పాడేరు, జూన్ 23, ప్రభాతవార్త

జూలై ఒకటవ తేదీనుండి అంగన్వాడీ సరుకులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు లబ్ధిదారుల ఇంటికే పంపిణీ చేయాలని సం యుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు సరఫరాదారులను, ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఐసిడిఎస్ అధికారులు, సరఫరదారులతో నిర్వహించిన సమావేశంలో జేసి మాటాడుతూ జిల్లాలో 19 అంగన్వాడీ ప్రాజెక్టుల పరిధిలో 1791 అంగన్వాడీ కేంద్రాలు, 1423 మినీ అంగన్వాడీ కేంద్రాలు పరిధిలో సున్నా నుండి ఆరు సంవత్సరాల పిల్లలు 1,15,757 మంది, గర్భిణీలు, బాలింతలు 21,680 మంది కలిపి మొత్తం 1,37,437 మంది లబ్ధిదారులు ఉన్నారని, వారందరికీ టేక్ హెూం రేషన్ కింద ప్రభుత్వం మంజూరు చేసిన బియ్యం, కంది పప్పు, పామాయిల్, గుడ్లు, పాలు, రాగిపిండి తదితర సరుకుల కిట్లను ఇంటికే పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా సరఫరాదారులు సకాలంలో కిట్లను సంబంధిత ప్రాజెక్టులకు పంపించాలని, కిట్లు అందిన వెంటనే ఆయా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో గల లబ్ధిదారులకు పంపిణీ చేయాలని జేసి ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎన్.సూర్యలక్ష్మి, పలువురు సిడిపిఓలు, సరఫరాదారులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో అర్హులందరికీ లబ్ధి : మండల ప్రత్యేకాధికారి గోవింద రాజులు



పాడేరు,జూన్23,ప్రభాతవార్త

జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని, ప్రతి ఇంటి సమస్య పరిష్కారం అవుతుందని మండల ప్రత్యేకాధికారి జిల్లా పౌర సంబంధాల అధికారి పి.గోవింద రాజులు పేర్కొన్నారు. శుక్రవారం జి.మాడుగుల మండల కార్యాలయంలో తహశీల్దార్, ఎంపిడిఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో జగనన్న సురక్ష పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిపిఆర్ఓ గోవిందరాజులు మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ వారికి కేటాయించిన గృహాలను సందర్శించి ఆయా కుటుంభ సభ్యుల అవసరాలను గుర్తించి వారిచే దరఖాస్తు చేయించాలని, ఆ దరఖాస్తులను సంబంధిత డాక్యుమెంట్లతో డిజిటల్ సహాయకుల ద్వారా సచివాలయంలో ఆన్‌లైన్ చేయించాలని, తదుపరి విఆర్ఓ, తహసిల్దార్ లాగిన్ ద్వారా ధృవ పత్రాలు అందజేయటం జరుగుతుందని వివరించారు. ఇప్పటికే అనేక పథకాలు అమలు చేసి తద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్న ప్రభుత్వం, అర్హత కలిగిన ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోరాదన్న ముఖ్యమంత్రి ఆశయ సాధన లక్ష్యంగా అందరం కలసి పని చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు కావలసిన 11 రకాల ధృవ పత్రాలను ఈ నెల రోజులు ఉచితంగా అందజేయటం జరుగుతుం దని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో గల 18 సచివాలయాల పరిధిలో శిభిరాలు నిర్వహించటానికి షెడ్యూల్ తయారు చేయటం జరిగిందని, తహశీల్దార్ ఎంపిడిఓ రెండు బృందాలుగా ఆయా గ్రామాలు సందర్శిస్తారని తెలిపారు. ఆయా గ్రామాలలో స్థానిక ప్రజా ప్రతి నిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రత్యేకాధికారి కోరారు. ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గూర్చి, పథకాలు అందని వారు దరఖాస్తు చేసుకోవటం గూర్చి వివరించారు. అదేవిధంగా తహశీల్దార్ మాట్లాడుతూ సచివాలయాల ద్వారా అందించే వివిధ ధృవపత్రాల గూర్చి, దరఖాస్తుతో జత చేయవలసిన డాక్యుమెంట్ల గూర్చి వివరించారు.

## డయేరియాతో చిన్న అగ్రహారంలో బాలుడు మృతి

### ముగ్గురు బాలికల సంతానం తర్వాత బాలుడు పుట్టడంతో ఆనందంలో కుటుంబం

### అంతలోనే అనంత లోకాలకు కుమారుడు చేరడంతో తీవ్ర ఆవేదనలో కుటుంబీకులు



గూడెంకొత్తవీధి, జూన్ 23, ప్రభాతవార్త

మండలంలో మారుమూల గ్రామమైన చిన్న అగ్రహారం గ్రామంలో డయేరియా విజృంభించి వాంతులు విరోచనాలతో కొర్ర శంకర్ (7) రెండవ తరగతి విద్యాభ్యసిస్తున్న బాలుడు మృతి చెందినట్లు తండ్రి బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆవేదనకు గుర వుతూ ముగ్గురు ఆడ సంతానం అనంతరం మగ సంతానముగా శంకర్ జన్మించడం జరిగిందని అల్లారుముద్దుగా పెంచుకొని ప్రేమ ఆప్యాయతతో చూసుకునే కుమా రుడు డయేరియా అనే మహమ్మారితో మరణించడం తీవ్రంగా కలచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కలసి వస్తూ కలకాలం ఉంటాడనుకున్నా కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో కుటుంబ మంతా శోకసంద్రంలో మునిగిపోయింది. సంబంధిత వైద్యశాఖ అధికారులు స్పందించి ఇటువంటి మరణాలు పునరావృతం కాకుండా తక్షణమే గ్రామానికి వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

## తల్లి కూతురు మరణంతో పెద్ద అగ్రహారంలో విషాద ఛాయలు

### తల్లి మరణవార్త విని రోధిస్తూ స్పృహ కోల్పోవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో కుమార్తె మృతి



గూడెంకొత్తవీధి,జూన్ 23,ప్రభాతవార్త

మండల కేంద్రానికి అతి మారుమూల గ్రామమైన పెద్ద అగ్రహారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన కొత్తమ్మ(80) మరణించడంతో అదే గ్రామానికి చెందిన తన కుమార్తె కొర్ర పూర్ణమ్మ(45) తల్లి మరణించడంతో బోధిస్తూ ఆపస్మారక స్థితిలో స్పృహ కోల్పోయింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన జీకేవీధి ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం చింతపల్లి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారులు నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించాలని సూచించారు అంబులెన్స్ సహాయంతో నర్సీపట్నం ప్రాంత ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో దౌనూరు ప్రాంతంలో ఆమె మృతి చెందారు. మరణ వార్త విన్న గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి ఒకే రోజులో తల్లి కూతురు మరణించడంతో కుటుంబ సభ్యులలో తీవ్ర ఆందోళన నెలకొంది. మార్గమధ్యంలో మృతి చెందిన కొర్ర పూర్ణమ్మకు భర్త ఇద్దరు పిల్లలు ఉండడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం విలవిలలాడిపోయింది. ఈ సంఘటనతో తేరుకొలేని పరిస్థితిలో గ్రామస్తులు కుటుంబీకులు ఆవేదనతో కన్నీటి పర్యంతమవుతున్నారు. తల్లి కూతురు మరణంతో దిక్కులేని వారిగా మిగిలిపోయామని అధికార యంత్రం స్పందించి సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అభివృద్ధికి అండగా జగనన్న పాలన



మాడుగుల, జూన్ 23, ప్రభాతవార్త

అభివృద్ధికి, సంక్షేమానికి అండగా రాష్ట్రంలో జగనన్న పాలన సాగుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మాడుగుల మండలం పోతనపూడి సచివాలయం పరిధిలో గల పెంటయ్యపా లెం కొండయ్య పాలెం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టా లని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే జగనన్నకు అండగా నిలవాలని కోరారు. అలాగే జులై ఒకటి నుంచి నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమం కూడా ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచుకోవాలని అవసరమైన ధ్రువపత్రాలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ రాష్ట్రం జగనన్న సారథ్యంలో అభివృద్ధి దిశగా ముందు సాగుతుందని గ్రామాలకు కనీస సౌకర్యాలు అయిన రహదారి మంచినీరు విద్యుత్తు కాలువ నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి దేనిని చెప్పారు. ముకుందపురం ఆర్ఎంపీ రోడ్డు నుంచి బంగారుమెట్టు వరకు కోటి 90 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణానికి మంత్రి ముత్యాలనాయుడు శంకుస్థాపన చేశారు. అలాగే సచివాలయం పరిధిలో రహదారులు కాలువలు నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు చేశారు. కొండయ్యపాలెంలో యాదవులు నిర్మిస్తున్న శ్రీకృష్ణ దేవాలయ ప్రాంగణంలో సామాజిక భావన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులు ఆదేశించారు. ఎంపీపీవీ రామధర్మజ, మండల ఉపాధ్యక్షుడు కే శ్రీని వాసు, మండల వైసీపీ అధ్యక్షుడు టి రాజారామ్, మండల సచివాలయ కన్వీనర్ బి శ్రీనివాసు, స్థానిక సహకార సంఘ అధ్యక్షుడు కే చల్లమనాయుడు, జడ్పిటిసి కే రమణమ్మ, పలువురు మండల స్థాయి అధికారులు పార్టీ ప్రతినిధులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సచివాలయాలలో జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : జెడ్పిటిసి కిముడు శివరత్నం

గూడెంకొత్తవీధి, జూన్ 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో జూలై 1 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గూడెంకొత్తవీధి జెడ్పిటిసి కిముడు శివరత్నం తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఈ క్యాంపులలో 11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని నిర్ణయించింది. ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. జగనన్నకు చెబుదాంకు అనుబంధంగా సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల పాటు ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ క్యాంపుల ఏర్పాటుకు సంబంధించి గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 24 నుంచి వాలంటీర్లు, సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. కుల, నివాస ధృవీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధృవీకరణ, డేట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్సీ), కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు వంటి 11 సర్వీసులు ఈ క్యాంపులలో ఉచితంగా అందజేస్తారు. వినతుల స్వీకరణ, రిజిస్ట్రేషన్లు, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్టులకు వేరువేరు డెస్క్‌లను ఏర్పాటు చేస్తారు.అయితే, మ్యుటేషన్ ఆఫ్ ట్రాన్సాక్షన్‌కు సంబంధించి పాస్ పుస్తకాల జారీకి స్టాట్యుటరీ చార్జీలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

నక్కపల్లి, జూన్ 23, ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందులు తాళలేక రైలు కిందపడి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నర్సీపట్నం రోడ్డు గుల్లిపాడు రైల్వే రహదారి మార్గం మధ్యలో ఉన్న పెద్ద బోదిగల్లం శివారు అప్పల పాయకరావుపేట రైల్వే ట్రాక్ సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఒక వ్యక్తి రైల్వే ట్రాక్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని తన వయసు(40) సంవత్సరాలు ఉంటుందని, సమీపంలో ఉన్న రైల్వే సిబ్బంది సమాచారం అందజేయగా సంఘటన స్థలానికి చేరుకున్న తుని రైల్వే ఎస్సై షేక్ అబ్దుల్ మా రూఫ్ విచారణ చేపట్టారు. మృతుడు వద్ద ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా ఎస్సై నక్కపల్లి పట్టణంలోని కొత్తపేటకు చెందిన మునసల నాగేశ్వరరావు(40)గా గుర్తించారు. ఆ మేరకు బంధువులకు సమాచారం అందించగా ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడు ఉంటాడని విచారణలో తేలిందని ఎస్సై స్థానిక విలేకరులకు గురువారం తెలిపారు. బంధువులు కోసం కాకినాడ జిల్లా తుని గవర్నమెంట్ ఆసుపత్రిలో మృతదేహాన్ని భద్రపరిచి విచారణ చేపట్టామని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైకాపా నాయకులు వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ సిపిఎం జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు, వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు, హాకీ కార్యదర్శి కొలనాటి తాతాజీ తదితరులు చేరుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## బోయపాలెంలో గడపగడపకు కార్యక్రమం



భీమునిపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

మండలంలోని గంభీరం పంచాయితీ బోయిపాలెం గ్రామంలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ గంభీరం పంచాయతీలో నాలుగేళ్లలో రూ.11కోట్ల 58 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందజేస్తున్నామని ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ తెలియజేసి లబ్ధి పొందిన లబ్ధిదారులు ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైనేజ్ సమస్య ఉందని శాసనసభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. గ్రామానికి చెందిన పాట లక్ష్మి తాము ఇంటికి దరఖాస్తులు పెట్టుకున్న మంజూరు కాలేదని శాసన సభ్యులు దృష్టికి తీసుకొచ్చారు. దరఖాస్తులు తీసుకొని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవరాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు జడ్పిటిసి కోరాడ వెంకటరావు, ఎంపీపీ డా.మజ్జి శారదా ప్రియాంక, స్థానిక వైస్ ఎంపీపీ బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ, పాద్రంకి శ్రీను బంక సత్యం, మని శంకర్ నాయుడు మండలంలో ఉన్న వైఎస్సార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పందనకు వెల్లువెత్తిన అర్జీలు.. 170 ఫిర్యాదులు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జూన్ 23, ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 170 ఫిర్యాదులు అందాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్‌శ్రీవాత్స వలతో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు జగనన్న సురక్షా కార్యాక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పెదబయలు మండలం బొంగరం గ్రామ పంచాయితీ మొట్టల గుమ్మి గ్రామం ఉపాధి హామీ పనుల్లో వి.ఆర్.పి టి.చిన్న తల్లి సక్రమంగా మఫస్టర్లు నమోదు చేయడం లేదని గ్రామస్తులు టి.విశ్వనాధం, టి.చిన్నారావు, పవన్ కుమార్ ఫిర్యాదు చేశారు. జి.కె. వీధి మండలం జర్రైల పంచాయితీ గునుకురాయి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, జర్రైల గ్రామానికి డిఆర్ డిపో భవనం మంజూరు చేయాలని సర్పంచ్ వి.నాగరాజు వినతిపత్రం సమర్పించారు. డుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయితీ దూదుగుడ గ్రామానికి తాగునీటి సదుపాయాం కల్పించాలని కోరారు. పోతంగి పంచాయతీకి చెందిన కమ్మిడి నిర్మల, కించు మండ గ్రామానికి చెందిన బి.చిన్నయ్య అటవీ హక్కుపత్రాలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం పెదలోచలి పంచాయతీ గొడ్డు గుంరాల బంధ గ్రామస్తులు పంతల చిరంజీవి, పొంగి సుందర రావు గొడ్డు గుంరాల బంధ గ్రామం నుండి పనసల పాడు గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని కోరారు. చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయితీ పాత మాడెం బంద గ్రామస్తులు ఎం.అప్పారావు, వి.రామన్న, ఎం.మత్స్యరాజు మాడెం బంద కొత్తవీధి నుండి మాడెం బంద పాతవీధికి రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఎపిఓ వి.ఎస్. ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, పంచాయితీ రాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్, పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, జిల్లా పంచాయితీ అధికారి కొండల రావు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.సలీం భాషా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా, డిఎల్‌పిఓ పి.ఎస్. కుమార్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు



మాడుగుల, జూన్ 23, ప్రభాతవార్త

మాడుగులలో జరుగుతున్న జగన్నాథ స్వామివారి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన శుక్రవారం స్వామివారు నరసింహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఐదు రోజుల శనివారం స్వామివారు వామన అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఈనెల 29 వరకు ఈ ఉత్సవ నిర్వహిస్తారు.


## పైలాను సత్కరించిన కింతలి వల్లాపురం టిడిపి నాయకులు



మాడుగుల, జూన్23, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అందిస్తున్న సేవలను కొనియాడుతూ మాడుగుల మండలం కింతలి వల్లాపురం పంచాయితీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సత్కరించారు. మాడుగుల మండలం గురువారం కింతలివల్లాపురం వచ్చిన పైలాను తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ మజ్జి బాబ్జి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పైలాను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఎటువంటి పదవి పొందకపోయినా,తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధికి రూ.కోటి రూపాయలను విరాళంగా అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి నియోజకవర్గంలో ఎవరు విన్నవించినా ఆలయాల నిర్మాణం దగ్గర నుంచి, ఉత్సవాలు నిర్వహణతో పాటు ఆధ్యాత్మిక, విద్యా, క్రీడా కార్యక్రమాల కోసం లక్షలాది రూపాయలను విరాళంగా అందించి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఏ ప్రమాదంలో వున్నా పేదలను ఆదుకుంటున్నా రని అన్నారు. పైలా వంటి నేతలు అరుదుగా ఉంటారని వారు కొనియాడారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ తనవంతు భాద్యతగా తెలుగుదేశం పార్టీ కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. కింతలి వల్లాపురంకు ఎటువంటి సహకారం కావాల్సి వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాళపురెడ్డి కొండబాబు, నక్కా కొండబాబు, కూసర్ల భీమన్న దొర, బంటు నాయుడు, యుద్ధం రాజు, అప్పాలు, కలవలపల్లి సోమన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో మత్తుపదార్థాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ




చోడవరం,జూన్ 23,ప్రభాతవార్త

ఈనెల 26న ప్రపంచ మత్తుపదార్థాల నిరోధక దినోత్సవం సందర్భంగా శుక్రవారం చోడవరం పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. స్థానిక డిగ్రీ కళాశాల నుంచి కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి కొత్తూరు జంక్షన్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వల్ల జరిగే నష్టాలను అనారోగ్య పరిస్థితులను వివరించారు. అలాగే ఈ మత్తుపదార్థాలు ఉన్న సమాజానికి దేశానికి జరిగే నష్టాన్ని వివరిస్తూ ఈ విషయంలో యువత మరింత జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలు బారినబడి బంగారు భవిష్యత్తుని పాడు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాబట్టి ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సూర్యనారాయణ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచీ మానవత్వం పెరుగుతున్న గతమెంతో ఘనమైనది

5వ పేజీ తరువాయి

వ్యాసంలో మాత్రం పోయినవే మంచి రోజులనే భావన నిజం కాదని మనస్తత్వవేత్త ఆడమ్ మాస్ట్రోయినీ పేర్కొన్నారు. మనుషులు పతనమౌతున్నారు. అప్పట్లో తలుపులకు తాళాలు వేయకపోయినా జనం రాత్రిళ్లు నిశ్చింతంగా నిద్రపోయేవారు ఇప్పటి పిల్లలను చూడండి ఎంత దిగజారిపోతున్నారో వంటి మాటలు సత్యదూరమని వాటిలో నిజాయితీ లేదనే నమ్మకంతో తాను ఈ వ్యాసం రాశానని మాస్ట్రోయినీ చెప్పారు. అసలు లోకం చెడిపోతోందనే వాదనలో నిజానిజాలు నిగ్గుతేల్చడానికి హార్వర్ట్ యూనివర్సిటీ సైకాలజిస్ట్ డాన్ గిల్బర్ట్‌తో కలిసి మాస్ట్రోయినీ అధ్యయనం చేయగా అది నిజం కాదని రుజువైంది మరి నేడుమానువులు నీతినియమాలు తప్పుతున్నారనే భావనే ఎందుకు విశ్వవ్యాప్తంగా అంటువ్యాధిలో వ్యాపించింది? అనే విషయంపై వారు పరిశోధన చేశారు. వాస్తవానికి అమెరికా ఐరోపా దేశాలు సహా ప్రపంచమంతటా మానవులకు కీడుచేసే అనేక ఆచార సాంప్రదాయాలను తొలగిస్తున్నారు. గతంలో ఉన్న బానిసత్వం ఇప్పుడు రద్దయింది. ఇలా పాలకులు పౌరులు ఎన్నో ప్రగతిశీల చర్యలు తీసుకుంటున్నారు. నేటి ప్రపంచం గతానితో పోల్చితే చాలా అందంగా ఉందని ఈ ఇద్దరు పరిశోధకులు తమ అధ్యయనంలో గుర్తించారు. వర్తమానంపై ఎందుకీ చిన్నచూపు? గతంపై ఎందుకు సదభ్రియం ?ఇప్పటి ప్రజల్లో నైతిక ప్రమాణాలు పడిపోవడం లేదని మంచి మానవత్వం పెరిగాయిని అనుకుంటే గతమెంతో ఘనమైనదనే భావన ఎందుకు బలంగా విస్తారించి ఉంది? అనే ప్రశ్న ఉదయిస్తుంది కొన్ని మానసిక ఆలోచనా ప్రక్రియల వల్ల ఇలాంటి భ్రాంతి (గతం గొప్పదనే) జనంలో ఉందని మాస్ట్రోయినీ గిల్బర్ట్ విశ్లేసించారు. మనకు లభించే రోజూవారీ సమాచారంలో వ్యతిరేక వార్తలే ఎక్కువగా పాఠకులను ఆకట్టుకుంటాయి సమాజంలోని చెడు, కీడుకు సంబంధించిన వివరాలు గణాంకాలపైనే జనం ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఫలితంగా లోకంలో అంతా అనైతిక అంశాలే కనిపిస్తాయి. నేటి ఫౌరుడి ప్రవర్తన లోపభూయిష్టమైందనే భ్రావన మొదడును ఆక్రమిస్తుంది. ఇక గతంలో అంతా మంచి జరిగిందనే అభిప్రాయానికి కారణాలు కూడా వీరద్దరూ అధ్యయనం చేశారు జరిగిపోయినదానికి సంబంధించి లోపభూయిష్టమైన మన జ్ఞాపకశక్తి కారణంగా గతమంతా గొప్పగా మంచిగా కనిపిస్తుంది. ఇదివరకు జరిగిన చెడు మంచి సంఘటల విషయంలో ప్రజలు చెడు పరిణామాలను సానుకూల విషయాలుగా బాగా గుర్తు పెట్టుకుంటారు. అంటే జరిగినదంతా మంచి విషయంగానే గుర్తుంటుంది. కాలం గడిచేకొద్దీ వ్యతిరేక ఘటనలతో ముడిపడిన ఉద్వేగం బలహీనమౌంతుంది. ఇలా అవాంఛనీయ ఘటనల్లో ని దుర్మార్గం పలచబడిపోయి కొద్ది కాలానికి జనం మరిచపోయే స్థాయికి చేరుకుంటుంది. ఈ కారణంగానే గడిచిన రోజులు నీతినియమాలతో నిండినవనే మూడనమ్మకం కొనసాగుతోంది. దీన్ని వల్ల మానవాళికి కీడు జరిగిన రోజులను తేలికగా మరిచిపోతున్నాం, అందుకే వర్తమానంలో పాత విలువలు, నైతిక విలువల ఆచారణ లేదని గతించినవే గొప్ప రోజులనే భ్రమలో ఆధునిక మానవుడు బతుకుతున్నాడని మనస్తత్వవేత్తలు మాస్ట్రోయమినీ గిల్బర్ట్ పై వ్యాసంలో తేల్చిచెప్పారు.

# వరాహావతారంలో శ్రీ జగన్నాథుడు

5వ పేజీ తరువాయి

శ్రీస్వామివారికి మేలు కోలుపు నాదస్వరం నిత్యపూజ లలిత సహస్రనామార్చన జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వామివారి భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఫెస్టివల్ ఆఫీసర్ దేవదాయశాఖ ఏసీ కె శిరీష, ఈఓటి రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం శ్రీ జగన్నాథ స్వామి వారు నృసింహావతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతీ కుటుంబానికి లబ్ధి

5వ పేజీ తరువాయి

అన్నారు. శుక్రవారం సీతమ్మధార బాలయ్య శాస్త్రి లేఔట్‌లో గల విశాఖ ఉత్తఉర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో శాచురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికి మంచి చేసిన జగనన్న ప్రభుత్వం అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా పొరపాటున ఇంకా ఎవరైనపా మిగిలి ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటినీ జల్లెడ పట్టి మరీ వారికి లబ్ధి అందించేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. అలాగే ఎవరికైనా సర్టిఫికేట్లు అవసరమైతే జనన మరణ కుల ఆదాయ సిసిఆర్సి కార్డులు రేషన్‌కార్డు డివిజన్ హోస్ హోల్డ్ డివిజన్ మొదలైన 11 రకాలు సర్వీస్ ఫీజు కూడా లేకుండా ఉచితంగా వారికి అందేలా చేస్తుందనిఅన్నారు. ఈ పత్రిక సమావేశంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్‌రావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్ కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు, పి ఉషశ్రీ కె కామేశ్వరి, రెయ్యి వెంకటరమణ, చల్ల రజిని కెవిఎన్ శశికళ వార్డు అధ్యక్షులు నీలి రవి, పీలా వెంకటలక్ష్మి, దుప్పలపూడి శ్రీనివస్, మాజీ కార్పొరేటర్లు, బులుసు జగదీష్, వెంగళరావు పోతు సత్యనారాయణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంపై సమీక్షించిన కె కె రాజు

5వ పేజీ తరువాయి

ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, కార్పరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు, పి ఉషశ్రీ కె కామేశ్వరి రెయ్యి వెంకటరమణ, చల్ల రజిని కె వి యన్ శశికళ, వార్డు అధ్యక్షులు నీలి రవి, పీలా వెంకటలక్ష్మి, దుప్పలపూడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు బులుసు జగదీష్, కె వెంగళరావు, పోతు సత్యనారాయణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, డైరెక్టర్లు రయుడు శ్రీను, ప్రసాద్ సీనియర్ నాయకులు అమర్‌రెడ్డి, గంగామహేష్, వసంతల అప్పారావు, గోవింద్ చిరంజీవి కర్రిరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఈబీ సీఐ శ్రీనివాస్ ఇంటిపై ఏసీబీ సోదాలు

ఆరిలోవ, జూన్ 23, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా పొందూరులో స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ పెద్దకాపు శ్రీనివాసరావు విధులు నిర్వహిస్తూ ఓ వ్యక్తి నుండి 15 వేలు లంచం డిమాండ్ చేయడంతో ఈ నెల 8వ తేదిన అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) వలలో చిక్కిన విషయం తెలిసిందే. ఏసీబీ డిఎస్పి బి.వి.ఎస్.ఎస్ రమణమూర్తి ఆధ్వర్యంలో శ్రీనివాస్ ఇంటిపై ఏసీబీ సిబ్బంది భాస్కర్‌రావు, హరితో పాటు సిబ్బంది శుక్రవారం సోదాలు నిర్వహించారు. విశాఖసిటీనగర్‌లో పాటు మరో రెండు ప్రాంతాలలో శ్రీకాకుళం ఏసీబీ అధికారులు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో పెద్ద ఎత్తున అవినీతి ఆస్తులను గుర్తించినట్లు డిఎస్పి రమణమూర్తి తెలిపారు. బోడవరం గ్రామంలో ఒక భవనం, అప్పన్న దొరపాలెం పంచాయితీ, కొత్త వలస మండలంలో రెండు ఖాళీ నివాస స్థలాలు, గంభీరం పంచాయితీ, ఆనందపురం మండలంలో ఒక ఖాళీ నివాస స్థలం, అమ్మవట్టం గ్రామం, సబ్బవరం మండలంలో ఒక ఖాళీ నివాస స్థలం, తిరువాడ గ్రామం, మాడుగుల మండలం వద్ద ఒక ఎకరం వ్యవసాయ భూమి, బ్యాంక్ బాలెన్స్ సుమారు 20 లక్షలు, బంగారు వస్తువులు సుమారు 83.99 గ్రాములు, ఇంటో నగదు సుమారుగా 2లక్షలు, కేజీ వెండి, ఇంట్లో ఖరీదైన గృహోపకరణాలతో పాటు రూ.1కోటి విలువ చేసే సొమ్ము లభ్యమైనది, సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని, పూర్తి వివరాలు అప్పుడే వెల్లడించబేమని రమణమూర్తి తెలిపారు. అవినీతిశాఖలోనే ఆయన ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారన్నారు. శ్రీనివాస్‌పై గతంలో అనేక ఆరోపణలు ఉన్నాయని, పాడేరులో గంజాయి అక్రమ రవాణాకు సహకరించారని వచ్చిన ఉన్నతాధికారులు ఆయనపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# గిరి ప్రదక్షణ భక్తులకు మౌలిక వసతులు కల్పించండి

5వ పేజీ తరువాయి

అడవివరం, ముడసర్లోవ హనుమంతవాక, సాగర్‌నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షణ వస్తారని సుమారు 32 కిలోమీటర్లు నడక మార్గాన్ని శుభ్రం చేయాలని రోడ్లు పక్కన చెత్త కుప్పలు భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని పూర్తిగా పాడైన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని నడిచే మార్గంలో వీలైనంత ఎక్కువగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు నడిచే మార్గంలో 100 ప్రాంతాలలో కొండపై 10ప్రాంతాలలో తాగునీరు ఏర్పాటు చేయాలని ప్రతి పోట ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మధ్యాహ్నం మజ్జిగ ప్యాకెట్లు పది ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని అలాగే 13 ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు 18 ప్రాంతాలలో ప్రథమ చికిత్స కేంద్రాలు 7 ప్రాంతాలలో 108 వాహనాలను ఉంచాలని అలాగే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత సీఎంఓహెచ్ నరేష్‌కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్‌కుమార్, వేణుగోపాల్ రాజు, కృష్ణారావు, క్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, కృష్ణ మల్లయ్య నాయుడు కనకమహాలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజనీర్లు ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు హోంగార్డుల కుటుంబాలకు కారుణ్యనియామకాల కింద ఉద్యోగ అవకాశం

### రెండు కుటుంబాలను ఆదుకున్న జిల్లా ఎస్పీ మురళీకృష్ణ




అనకాపల్లి, జూన్ 23, ప్రభాతవార్త

విధి నిర్వహణలో మరణించిన ఇద్దరు హోంగార్డుల కుటుంబాలకు వారు చేసిన సేవలనుగుర్తించి కారుణ్య నియామకాల కింద ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. అనకాపల్లి జిల్లా హోంగార్డ్స్‌గా పనిచేస్తూ ఇటీవల కాలంలో విధి నిర్వహణలో చనిపోయిన హోంగార్డ్స్ హెచ్‌జి 628 చక్రంపాటిపద్మనాభరావు వారి కుమార్తె రోహిణికి, హెచ్‌జి 178 ,వంతల భృషు వారి భార్య లక్ష్మికి అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ కారుణ్యనియామకం కింద ఉద్యోగం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వారికి ఉద్యోగ ఉత్తర్వుల పత్రాలను అందచేసారు. కుటుంబ ఆధారంకోసమే లేదా జీతం తెచ్చిపెట్టే ఒక ఉద్యోగం కోసమే కాకుండా ప్రజలకు సేవ చేస్తున్నామనే భావంతో విధులు నిర్వహించాలని వారికి సూచించారు. ఉద్యోగంలో చేరే మొదటిరోజు ఎంతటి ఉత్సాహంతో విధులకు హాజరవుతారో అదే ఉత్సాహం చివరవరకు కొనసాగాలని కోరారు.జిల్లా ఎస్పీ ఇచ్చిన సలహాపై వారు స్పందిస్తూ విధి నిర్వహణలో రాజీపడమని, సమాజంలో పోలీస్ యొక్క విలువలను నుమడింపచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, డిఎస్పీలు పి.నాగేశ్వరరావు, మళ్ల మహేశ్వరరావు , ఎ. బి.శరద, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సతీష్, వెంకట్రావు పాల్గొన్నారు.

# ఇకప్రతీ గురువారం బాలరేవులలో వారపుసంత

## పిఎసిఎస్అధ్యక్షుడు సుమర్లసూరిబాబు నేతృత్వంలో ఏర్పాట్లు



కొయ్యూరు, జూన్23, ప్రభాతవార్త

ఇకపై ప్రతీగురువారం మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయితీ బాలరేవుల గ్రామంలో వారపుసంత నిర్వహించనున్నారు. ఈమేరకు కొయ్యూరు పిఎసిఎస్ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు నేతృత్వంలో ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం బాలరేవుల గ్రామంలోని వారపుసంత నిర్వహించనున్న ప్రదేశాన్ని శుభ్రంచేసారు. అంతేగాక పలువురు వ్యాపారస్థులకు ఇప్పటికే సమాచారమిచ్చారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షుడు సూరిబాబు మాట్లాడుతూ–బూదరాళ్ల పంచాయితీలోగల సుమారు 20కిపైగా గ్రామాలకు బాలరేవుల వ్యాపార కేంద్రంగానూ, దగ్గరగానూ ఉంటుందని, ఇక్కడ వారపుసంత నిర్వహించడంవలన గిరిజనులు నిత్యావసరసరుకులు కొనుగోలుచేసుకునేందుకు, అలాగే గిరిజనులు తాము పండించిన ఫలసాయాలను, అటవీఉత్పత్తులను విక్రయించుకునేందుకు వీలుగా ఉటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఇచ్చిన డబ్బు అడిగినందుకు హత్య-జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



అనకాపల్లి, జూన్ 23, ప్రభాతవార్త

ఇచ్చిన డబ్బులు అడిగినందుకే రాజాన కన్నబాబును హత్యచేసారని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. శు క్రవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న మాట్లాడుతూ రౌడీషీటర్ రాజన్న న్నబాబు విశాఖపట్నంలో అనేక కేసులలో ముద్దాయని గతంలో విశ్యాఖపట్నంలో బహిసరిస్తే అనకాపల్లిలో తన తల్లితోపాటు నివసిస్తున్నాడని సెటిల్మెంట్లో కూడా తలదూరుస్తాడని తెలిపారు. మృతుడు, ముగ్గురు స్నేహితులు కలిసి బుధవారం చోడవరంలో గండి శ్రావణి అనే మహిళ భూములు సెటిల్మెంట్లో తల దూర్చారన్నారు. అనంతరం ముగ్గురుకలిసి అనకాపల్లి వస్తూ వెంకన్నపాలెం దగ్గర మద్యం కొనుగోలు చేసుకుని ఊడూరు దగ్గరలో పార్టీ చేసుకున్నారు. అనంతరం లక్ష్మణరావు అనే స్నేహితుడికి ఇచ్చిన లక్ష రూపాయలను రాజన్న కన్నబాబుని అడిగాడు కోపగించుకున్న లక్ష్మణరావు తలపై బలంగా కొట్టాడు. రెండో వ్యక్తి అయిన దుర్గారావు కత్తితో పొడవడం వలన మృతిచెందాడు. వెంటనే ముగ్గురు పరారయ్యారు. గురువారం బహిర్భూమికి వెళ్ళిన ప్రజలు ఖాళీప్రదేశంలో మృతదేహాన్ని చూసి పోలీసులుకు సమాచారం అందించారు.ఎస్పీ మురళీ కృష్ణ ఆదేశాల మేరకు క్రైమ్ ఎస్పీ సత్య నారాయణ ఆధ్వర్యంలో అనకాపల్లి డిఎస్పీ సుబ్బరాజు పర్యవేక్షణలో రూరల్ సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో నిందితులను 24 గంటల్లో పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా తక్కువ సమయంలోనే నిందితులను పట్టుకున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ అభినందించారు.

# శుక్రవారం కశింకోట మండల సమావేశం

కశింకోట,జూన్ 23 ప్రభాతవార్త

కశింకోట మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి జరపబడినది అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వివి.రవికుమార్ తెలిపారు.ఈ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షతను కలగా అక్కిి గున్నయ్యానాయుడు అధ్యక్షతను జరుగునని చెప్పారు.ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న ఎంపీటీసీలు సర్పంచులు ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బి జే పి ఆద్వర్యంలో డా.శ్యాంప్రసాద్ ముఖర్జి 70వ వర్ధంతి వేడుకలు



కశింకోట,జూన్ 23 ప్రభాతవార్త

కశింకోట మండలం కశింకోటలో బి.జే.పి ఆద్వర్యంలో డా.శ్యాంప్రశాద్ ముఖర్జి 70వ వర్దంతి సందర్భంగా కశి ంకోటలో ద్వారపురెడ్డి పరమేశ్వర రావు ఆద్వర్యంలో జిల్లా అధ్యక్షులు డా.పరమేశరరావు డాక్టర్ శ్యాంప్రసాద్ జీవిత విషేషాలు తెలియజేశారు.కాశ్మీర్ లో బలిదానం గూర్చి పూర్తిగా వివరించారు.పుష్ప మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శిస్టి.అప్పారావు,ఎమ్.ఎమ్ నాయుడు,కొల్లి కృష్ణరావు,గొన్నాబత్తుల అచ్చుతరావు,నడిపల్లి చిన అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీషిరిడీసాయినాథుని 25వ వార్షికోత్సవ వేడుకలు

పాయకరావుపేట రూరల్, జూన్ 23 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ శ్రీదుర్గాలమ్మ చెట్టు ప్రాంగణంలో ఉన్న శ్రీషిరిడీసాయినాధుని 25వ వార్షికోత్సవం పురస్కరించుకుని జరగనున్న భక్తికార్యక్రమాలకు భక్తులంతా పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాల్సిందిగా ఆలయకమిటీ నిర్వాహకులు తెలియచేసారు. ఈసందర్భంగా జరగబోయే కార్యక్రమాలను కరపత్రాలలో లిఖించి అందరికీ అందచేసారు. నేటిరోజు శుకృవారం సాయంత్రం గ్రామపురవీదుల్లో బాబావారి పల్లకీ ఊరేగింపు కార్యక్రమంతో 24వతేదీనుండి 26వతేదీవరకూ జరిగే కార్యక్రమాలు వివరించారు. 24వతేదీన ఉదయం 5.15నిమిషాలకు కాకాడహారతి ఉదయం 7గంటలకు పంచామృతఅభిషేకం గణపతిపూజ, పుణ్యాహవాచనం. పంచపాలకారాధన, 108సద్గురువుల ఆవాహనం, బ్రాహ్మణరుత్విక్ కరుణ మండపం, ఆవాహితసర్వదేవతా ఆవాహనం గోపూజా అనంతరం మహామృత్యుంజయహోమం జరగనున్నట్లు తెలిపారు. 25వతేదీ ఆదివారం ఉదయం5.15లకు కాకాడహారతి ఉదయం 8గంటలకు పంచామృత అభిషేకం, మండపంపూజ, దత్తహోమం అలాగే సద్గురుహోమం జరుగుతాయన్నారు. 26వతేదీ సోమవారం 5.15ల కు కాకాడహారతి అనంతరం 108కలశాల ఊరేగింపు శ్రీషిరిడీసాయిబాబా అభిషేకం జరగనున్నట్లు తెలిపారు. లక్ష్మీగణపతిహోమం, రుద్రహోమం, మహాపూర్ణాహుతి జరుగుతాయన్నారు. సాయంత్రం 6.15నిమిషాలకు హారతి అనంతరం సహస్రదీపాలంకరణ జరగనున్నట్లు తెలిపారు.

# చీడికాడలో వైఎస్సార్ పశు బీమాపై అవగాహన సదస్సు

మాడుగుల, జూన్ 23, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ పశువైద్యశాల వద్ద శుక్రవారం వైఎస్సార్ బీమా పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని 40 మంది పాడి రైతులు, గొర్రెల పెంపకం దారులకు, పందులు పెంపకం దారులకు, వైఎస్సార్ పశుభీమా పథకం గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ బి.ప్రసాదరావు హాజరై రైతులకు, గొర్రెల, మేకల పెంపకం దారులకు వైయస్సార్ పశు బీమా పథకం అమలు కోసం పాడి రైతులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా మగ పశువులకు కూడా ఈ బీమా వర్తిస్తుందన్నారు. మూడేళ్లకు 30,000 భీమాకుగాను రైతు వాటా 384 రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. గొర్రెలు మరియు మేకలకు బీమా చేసిన మొత్తం 6,000 వేలు కాగా రైతు వాటా ఏడాదికి 36 రూపాయలు చెల్లించాలని తెలియజేశారు. సమావేశంలో మాడుగుల పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు, డాక్టర్ వి.చిట్టి నాయుడు మాట్లాడుతూ, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ బాను బాబు, చిడికాడ మాడుగుల వైద్య అధికారులు, ఆయా మండలాల పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాడి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైచర్లపాలెంలో పంచాయితీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధర్మశ్రీ

చోడవరం, జూన్ 23, ప్రభాతవార్త

చోడవరం మండలంలోని మైచర్లపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఈ.జి.ఎస్.) నిధులు సుమారు రూ.17 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ నూతన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ బూరె మాణిక్యం అధ్యక్షత న ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సి.ఎం.జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్న వై.సి.పి. ప్రభుత్వానికి మరొక సారి ప్రజా సేవ చేసుకునే అవకాశం ఇవ్వ వలసిందిగా కోరారు. సి.ఎం. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు గ్రామాల్లోని ఆదాయ, కుల, ధృవీకరణ పత్రాలు, అర్హులైన వారికి ఫించను, ఇళ్లు, రేషన్ కార్డులు వంటి 11 రకాల పౌర సేవలను పరిష్కరిస్తారు అని తెలిపారు. అలాగే మైచర్ల పాలెం గ్రామంలో సుమారు కోటి రూపాయలుకు పైగా విలువైన ప్రభుత్వ పథకాలను అమలు చేసినట్లు తెలియజేశారు. వాటిల్లో రహదార్లు, విద్యుత్, త్రాగునీటి సమస్యలు ఉన్నాయన్నారు. కొనాం రిజర్వాయర్ కాలువ కు చెక్ డ్యాం నిర్మించి, సాగునీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యేదువాక సత్యారావు, ఎం.పి.పి. గాడి కాసమ్మ, గ్రామ సర్పంచ్ బూరె మాణిక్యం, ఉప సర్పంచ్ వేపాడ అప్పారావు, ఎం.పి.టి.సి, దాముునాపల్లి సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు బూరె శంకర్రావు, ధర్మిశెట్టి కనకమ్మ, నానుబిల్లి అర్జున నర్సింగరావు, కోన కనకారావు, మైచర్ల అప్పారావు, వాలంటీర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భవనానికి శంకుస్థాపన

చోడవరం, జూన్ 23, ప్రభాతవార్త

చోడవరంలో ఎనిమిదో వార్డు ఇందిరా కాలనీలో ఎంపీ గ్రాంట్ రూ.5 లక్షలతో నిర్మించి తలపెట్టిన సామాజిక భవనానికి అనకాపల్లి జిల్లా వైసిపి అధ్యక్షులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శుక్రవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వైవి సత్యారావు, సర్పంచ్ బండి శ్రీను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూబాబు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, ఎంపీటీసీ పొట్నూరు అరుణ, ఎంపీటీసీ శ్యామ్, వార్డు మెంబర్ పొట్నూరు అప్పారావు, చిన్నం నాగరాజు, నర్సింగరావు, అల్లడా భవాని, ఎర్ర దేవి, దూది సత్తిబాబు, శీలం సత్యనారాయణ, జుంజూరు అప్పారావు, చవితిని బాబూరావు, పిఆర్‌డి ఈ ప్రసాద్ జైఈ శాంతారావు, సిఐ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి నారాయణరావు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణకు వ్యవస్థలన్నీ సమిష్టిగా పనిచేయాలి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

మత్తు పదార్థాల నివారణకు వ్యవస్థలన్నీ సమిష్టిగా పనిచేయాలని నగర పోలీసు కమిషనర్ డా.సి.ఎం. త్రివిక్రమ వర్మ పిలుపునిచ్చారు. డ్రగ్ ఫ్రీ అవేర్నెస్ క్యాంపెయిన్ పోస్టర్‌ను ఆయన శుక్రవారం తమ కార్యాలయంలో ఎస్ఈబి అధికారులతో కలిపి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణలో స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో సమర్థవంతగా కృషి చేస్తుందని అన్నారు. ఇతర డిపార్ట్‌మెంట్ల సహకారంతో మరిన్ని మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. సాయంత్రం సమయంలో దాడులు పెంచడం ద్వారా మత్తు పదార్థాలు వినియోగాన్ని అరికట్టే విధంగా మరింత సమర్థంగా పని చేయాలని స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సెబ్ డిప్యూటీ కమిషనర్ బాబ్జిరావు, జాయింట్ డైరెక్టర్ బమ్మిడి శ్రీనివాసరావు, ఏఈఎస్ బి శ్రీనాథుడు, వినీషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ త్రివిక్రమ వర్మ

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

వరాహలక్ష్మీ నరసింహ స్వామి గిరి ప్రదక్షిన ఏర్పాట్లను నగర పోలీసు కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ పరిశీలించారు. జూలై 2న జరగబోయే గిరి ప్రదక్షినకు వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు ఎదు రవకుండా, గిరి ప్రదక్షిణ ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. గిరి ప్రదక్షినకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా పక్క రాష్ట్రాల నుండి కూడ లక్షలాది మంది భక్తుల వచ్చే అవకాశం ఉన్నందున భక్తులు ప్రదక్షిన చేయు అన్ని ప్రాంతాలలో పార్కింగ్‌తో పాటుగా భక్తులకై చేసిన వసతి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధాన రహదారుల మీదుగా ప్రదక్షిన చేయు ప్రాంతాలు, సింహాచల పుష్కరిని, తొలిపావంచా ఇతర జనసమ్మర్ధం అధికంగా ఉండే అవకాశాలున్న ప్రాంతాలను పరిశీలించి బందొబస్తూ ఏర్పాట్లను సూచించారు. అనంతరం సింహాచలం కొండను పరిశీలించి, భక్తులు ప్రయాణించే దేవస్థానం బస్సులో ప్రయాణించారు. కొండపై బస్సులు నిలిపే ప్రదేశాలు, బస్ కాంప్లెక్స్‌ను, బస్సులు తిరుగు ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఘాటీ రోడ్డులో బస్సులకు అంతరాయాలు ఏర్పడకుండా తగు సూచనలు జారీచేసారు. సింహాచలం దేవస్థానం కొండపై దర్శనం చేయు భక్తుల క్యూ లైన్లు,బ్యారికేడింగ్లూ భక్తులు దర్శనం అనంతరం క్రిందకు వెళ్లే ఏర్పాట్లు పరిశీలించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ తలేత్తకుండా చూడాలని అధికారులను ఆదేశిం చారు. గిరి ప్రదక్షిన ప్రశాంతముగా జరిగేలా సిబ్బందికి విధులు నిర్వర్తించాల్సిన ప్రాంతాలను నిర్దేశించి, పోలీసు, ఆలయ అధికారులకు సమన్వయంతో గిరి ప్రదక్షిన విజయవంతం చేయాలనీ తెలిపారు.

# తాగి బండి నడిపారో..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, నేరాలను అరికట్టడానికి, శాంతిభద్రతలను పరిరక్షించడానికి అటు ట్రాఫిక్ పోలీసులు ఇటు లా అండ్ ఆర్డర్, క్రైమ్ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నారు. పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి మందుబాబులను గుర్తించి కొరడా ఝుళిపిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని కోర్టుకు హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో విశాఖ సెకండ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ మందుబాబులకు రెండు రోజుల జైలు శిక్ష, మూడు వందల జరిమానా విధించారు. అదే విధంగా గత ఏడాది నుండి విశాఖ నగరంలో అనేక డ్రంకెన్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారికి 2 నుండి 5 రోజులు జైలు శిక్ష విధించారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడినచో జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని, కావునా డ్రంకెన్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని విశాఖ ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. కావున త్రాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తుందని, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ జైలు శిక్షల ద్వారా భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నగర పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలోని కూర్మన్నపాలెం ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బిహారీ యువకులు మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు నగరంలోని షీలా నగర్ స్పీడ్ వైస్ లాజిక్ స్టిక్స్‌లో పనిచేస్తున్నారు. అచ్చుతాపురంలో అభిజిత్ ఫైర్ ఎలాసిస్ కార్పొరేషన్ లోడింగ్‌లో రిపేర్ చేయడానికి 11గం.ల ప్రాంతంలో ఐదుగురు వెళ్లారు. తిరిగి విశాఖ వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న బొలేరో వాహనం అతివేగంగా ఒక లారీని ఢీకొంది. దీంతో సునీల్ గిరి(20), సాంగ్ వాజ్(20) అనే యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మహమ్మద్, రాజుఖాన్ అనే వారికి తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న దువ్వాడ పోలీసులు క్షతగాత్రుల్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాల్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బొలేరో వాహన డ్రైవర్ నిద్రమత్తు కూడా ప్రమాదానికి కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. బీహార్ నుంచి వచ్చిన వీరంతా హెచ్‌పీసీఎల్ సహా పలు సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# అభివృద్ధే సీఎం జగన్ ధ్యేయం

యలమంచిలి, జూన్ 23, ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్నింటా ముందంజలో ఉండేలా పాలన సాగిస్తున్నారని పరిశ్రమల శాఖామంత్రి అమర్నాథ్ అన్నారు. శుక్రవారం అచ్యుతాపురంలో యలమంచిలి నియోజకవర్గ గడపగడపకు మన ప్రభుత్వం విజయోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. వేలాదిమంది ప్రజలు కార్యకర్తలు నడుమ అట్టహాసంగా కార్యక్రమాన్ని జరిపారు. స్థానిక ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైవి సుబ్బారెడ్డి ఎంపీ సత్యవతి నియోజకవర్గ నేతలు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారన్నారు ప్రజారంజక పాలనే ధ్యేయంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు. ప్రధానంగా నూతన పరవడి కలిగిన పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచారన్నారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి ఎంపీ సత్యవతమ్మ ప్రభుత్వ పనితీరును కొనియాడారు. ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో ప్రతి కుటుంబాన్ని సందర్శించమన్నారు. అర్హత కొలమానంగా కోట్లాది రూపాయలు సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందించిన ఘనత ముఖ్య మంత్రి దేనన్నారు. కరణం ధర్మశ్రీ బొడ్డేటి ప్రసాద్ నాలుగు మండలాలకు సంబంధించిన ఎంపీపీలు జడ్పీటీసీలు, ఎమ్మెల్యే అదీప్ రాజ్ గొల్ల బాబురావు యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.


# గుండెపోటుతో మృతి చెందిన బీరం ఎంపీటీసీ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల సాయం

## చెక్కును అందించిన పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

పాడేరు, జూన్ 23,ప్రభాతవార్త



గుండెపోటుతో అకాల మరణం చెందిన జి.మాడుగుల మండలం బీరం ఎంపీటీసీ కొటారి పెద్ద బాలన్న కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఆ ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కును పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి శుక్రవారం పెద్ద బాలన్న భార్య, లక్ష్మి కుమార్తె నమోమి కుమారుడు రాంబాబు పెదనాన్న కర్రన్న కుటుంబ సభ్యులకు పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. కొటారి పెద్ద బాలన్న అకాల మరణం విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి గతంలో తీసుకెళ్లిన విషయం తెలిసిందే. దీనిపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. తాజాగా ప్రకటించిన ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందజేసిందనీ సంబంధించిన చెక్కును పెద్దబాలన్న కుటుంబానికి భాగ్యలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పెద్ద బాలన్న మృతి చెందిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే ఎంపీటీసీ గుండెపోటుతో మరణించడం బాధాకరమని ఆ కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించాలని ఉద్దేశంతో వెంటనే రూ.10లక్షలు ప్రకటించారని తెలిపారు. నాయకులు కష్టాల్లో ఉంటే భుజం తట్టి వెళ్లిపోయిన సందర్భాల్లో చూశాం గాని ఈ విధంగా ఆర్థిక సాయం అందించి నటువంటి రాజకీయ పార్టీలను ఇప్పటివరకు చూడలేదన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుడుముల సత్య నారాయణ, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, గెమ్మెలి సర్పంచ్ సిదరి కొండబాబు, లువ్వా సింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, కె.కొడపల్లి సర్పంచ్ మాతే వెంకట రమణ, భీరం మాజీ సర్పంచ్ తుర్రే కృష్ణమూర్తి, సింగర్భ సచివాలయం కన్వీనర్ వండ్లబు సూర్యప్రకాష్ నాయుడు, భీరం సచివాలయం కన్వీనర్ వంతల రమణ, సోషల్ మీడియా కన్వీనర్ సాగేని లక్ష్మీపడల్, వైసీపీ సీనియర్ గావే రమణబాబు, బుటరీ భగవాన్, తుర్రే రాంబాబు, నుర్మని శ్రీనివాస్ నాయుడు, కొర్ర సోంబాబు, మణుగూరు బాలన్న తదితరులు పాల్గొన్నారు.



# వడ్డాదిలో గడప గడపకి మన ప్రభుత్వం

చోడవరం, జూన్ 23, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం చోడవరం నియోజకవర్గ పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఆయన గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో మరల వాటిని పొందాలన్నా మరిన్ని సంక్షేమాలు అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. జెడ్‌పిటిసి దొండరాంబాబు తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీతం కళాశాల ఆధ్వర్యంలో కృత్రిమమేధస్సుపై వెబినార్



మాధవధార, జూన్ 23, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల, విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భీమవరం ఆధ్వర్యంలో సంయుక్తంగా ప్రారంభీకులకు ప్రాంప్ట్ ఇంజనీరింగ్ అనే అంశంపై ఒక రోజు వెబినార్ నిర్వహించారు. ఈ వెబినార్‌కు ప్రముఖ వ్యవస్థాపకుడు కృత్రిమ మేధస్సు స్టార్టప్‌లకు సలహాదారుడు డా.అభినవ్ దయాళ్ ముఖ్య ప్రసంగీకులుగా హాజరయ్యారు. ఆయన విద్యార్థులతో ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌లో పునాది జ్ఞానం, నేటి సాంకేతిక ప్రకృతి దృశ్యంలో దాని ఔచిత్యం, బాగా రూపొందించిన ప్రాంప్ట్, ప్రధాన సూత్రాలు, ప్రాంప్ట్‌లను సమర్థవంతంగా రూపొందించడానికి, ఆప్టిమైజ్ చేయడానికి, సాంకేతికతలు, వ్యూహాలు మెరుగైన ఫలితాల కోసం ప్రాంప్ట్‌లను ఎలా పరీక్షించాలి, మెరుగుపరచాలి, నిజజీవిత అనువర్తనాలు, విన్నూతన ప్రాంప్ట్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్‌ల గురుంచి వివరించారు. ఈ వెబినార్‌లో సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డి.వి.రామమూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.వేణుమాధవ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దార్లపూడిలో ప్రారంభమైన తెదేపా చైతన్య రథం బస్సుయాత్ర

యలమంచిలి, జూన్ 23, ప్రభాతవార్త



భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఉత్తరాంధ్ర చైతన్య రథం బస్సుయాత్ర శుక్రవారం యలమంచిలి నియోజకవర్గానికి సంబంధించిన దార్లపూడిలో ప్రారంభమైంది. అనకాపల్లి జిల్లాకు సంబంధించిన సీనియర్ నాయకులు విద్యార్థులు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు. దార్లపూడిలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం ఎటు గొప్పగా షుగర్ ఫ్యాక్టరీ వద్ద సెల్ఫీ కార్యక్రమంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. రాజమహేంద్రవరంలో గత నెలలో నిర్వహించిన మహానాడులో ప్రకటించిన తొలి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర నాయకులు భవిష్యత్ గ్యారెంటీ పేరుతో యాత్రను నిర్వహిస్తున్నారు దీని ప్రకారం శుక్రవారం శుక్రవారం ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ వద్ద సెల్ఫీ కార్యక్రమంతో ప్రారంభమైన ఈ బస్సు యాత్ర ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ ఈ ప్రభుత్వం రాగానే మూతపడిందని తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం రాగానే షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు తెలిపారు అనంతరం ఏటికొప్పాక గ్రామంలో గల బండిమాంబ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. పేట బయ్యవారంలో ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమంలో కమిడికల వెంకట్రావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి అంటే ఏదీ సాధించలేదని ప్రజల మీద మోయలేని పన్నుల భారం ఉందని త్వరలోనే తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. అనంతరం పులపర్తి పురుషోత్తపురం మీదుగా ఎలమంచిలి టిడ్కో భవన నిర్మాణం దగ్గర సెల్ఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు గత ప్రభుత్వంలోని ఎంపిక చేసిన లబ్ధిదారులను తీసివేసి ఈ ప్రభుత్వం తమకు నచ్చిన వారిని ఇచ్చిందని ఇది చాలా దారుణమని ఇప్పటికీ లబ్ధిదారులకు ఇల్లులు మంజూరు చేయలేదని అన్నారు. అనంతరం సెల్ఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. యలమంచిలి పట్టణంలో ఎన్నో ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న హైవేపై వద్ద సెల్ఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బస్సు యాత్రలో ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ చిరంజీవి రావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి నాయకులు పప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్యే అనకాపల్లి టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు, గవిరెడ్డి రామానాయుడు, ఆనం వెంకట్రావు, కాండ్రకోట చిరంజీవి, విజయనగరం తెలుగుదేశం పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌కే అవమానమా : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు


భీమునిపట్నం, జూన్ 23, ప్రభాతవార్త



విద్యావేత్త, దార్శనికుడు, క్షిపణి శాస్త్రవేత్త, ప్రథమ పౌరినిగా దేశానికే వన్నెతెచ్చిన భారతరత్న ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ జీవితం ఎంతో ఆదర్శనీయమని, అందుకే ఆతని పేరుమీద తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ప్రతిభా పురస్కారాలను ప్రకటించి అత్యున్నత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆ పురస్కారాలను అందిస్తూ జరుగుతుండగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. శుక్రవారం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడారు. వైకాపా అధికారంలోకి వచ్చి జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఎటువంటి అభివృద్ధి చేయకపోయినా పథకాల పేర్లు మార్చడంలో మాత్రం ముందుంటున్నారని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిత్యం తపించే అబ్దుల్ కలామ్ పేర్లను కూడా ఈ ప్రభుత్వం వదలడం లేదని ఎద్దేవా చేశారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో అబ్దుల్ కలామ్ పేరుమీద అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అబ్దుల్ కలామ్ ప్రతిభా పురస్కారాలను అందించిందని అన్నారు. అటువంటి కలామ్‌ది దేశానికి చేసిన సేవలకు గాను గత ప్రభుత్వం గుర్తిస్తే ఆ పేరును తొలగించడానికి ఈ వైకాపా ప్రభుత్వానికి ఎందుకొచ్చిందో అర్థం కావడం లేదని అన్నారు. ఈ పురస్కారాలను మొదట్లో అబ్దుల్ కలామ్ పేరు ఉండేది, జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టారని ఏకంగా ఇప్పుడు జగన్ రెడ్డి పేరుమీదకు మార్చుకోవడం పెద్దలను అగౌరవ పర్చడమేనని అన్నారు. విశాఖపట్నం బీచ్‌లో ఉన్న కలామ్ వ్యూపాయింట్‌కు కూడా వైఎస్ఆర్ వ్యూ పాయింట్ అని మార్చారని, విజయవాడలో ఉన్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టారని అన్నారు. ఈ వైకాపా ప్రభుత్వానికి సంబంధం లేని అభివృద్ధి పనుల విషయంలో గాని, సంక్షేమ పథకాల విషయంలో గాని మహానుభావుల పేర్లు మార్చి వారిని అగౌరవ పర్చడం మంచిపద్దతి కాదని అన్నారు. విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అనేవి ఎప్పటినుంచో ఉన్నాయని, విద్యను ప్రోత్సాహించడం కోసం గత ప్రభుత్వాలు చేసే ప్రయత్నాలని అన్నారు. పురస్కారాలు జగన్ రెడ్డి కొత్తగా ఇచ్చేవి కావన్న విషయం గుర్తుంచుకోవాలని గంటా నూకరాజు హితవు పలికారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుదేలయిందని అన్నారు.సబ్జెక్ట్ టీచర్ల కొరత కారణంగా ఎంతోమంది విద్యార్థులు పెయిల్ అయ్యారని, దాని కారణంగా 30 మంది విద్యార్థులు ఈ ఏడాది ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితికి కారణం ఈ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు.


## శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

భీమునిపట్నం, జూన్ 23, ప్రభాతవార్త



భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ హిందూ జాతీయ వాది, మాజీ కేంద్ర మంత్రి శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా భీమిలి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ భీమిలి అర్బన్ మండల అధ్యక్షులు కంటుభుక్త సునీత ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రామానాయుడు మాట్లాడుతూ ఏ లక్ష్యం కోసం అయితే శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆరోజున బలిదానం అయ్యారో దానిని భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోడీ ప్రభుత్వం 370వ అధికరణను తొలగించి వారికి ఘనమైన నివాళి అర్పించిందని తెలిపారు. ఆయన స్థాపించిన భారతీయ జన సంఘ్ 1980లో భారతీయ జనతా పార్టీ గా రూపు దిద్దుకోని ఇప్పుడు ప్రదాని మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు వున్న రాజకీయ పార్టీగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి అర్బన్ మండల ఉపాధ్యక్షులు పోలుబోతు విజయ, అప్పికొండ ఆదినారాయణ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చెన్నా రాము, బిజెపి నాయకులు డొకర సూర్యనారాయణ, డొకర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పద జ్యూట్ మిల్ భూములను కొనుగోలు చేసి నష్టపోవద్దు : టీడీపీ జిల్లా కార్యదర్శి పిట్టా సురేష్



భీమునిపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

కోర్టు వివాదాల్లో ఉన్న చిట్టివలస జ్యూట్ మిల్ భూములను కొనుగోలు చేసి ప్రజలు నష్ట పోవద్దని టీడీపీ జిల్లా కార్యదర్శి పిట్టా సురేష్ అన్నారు. జీవీఎంసీ ఒకటో వార్డు చిట్టివలస కొత్త పేట లోని టీడీపీ వార్డు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్మికులకు పూర్తి నష్ట పరిహారం చెల్లించకుండా ఆస్తులను అమ్మకం చేస్తున్న మిల్లు యజమానిపై వివిధ కోర్టుల్లో పలు కేసులు వున్నాయని, ఇందులో ఏడు కేసుల్లో అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయ్యింది అని అన్నారు. అయినప్పటికీ దళారులు ప్రమేయంతో నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ లు వేస్తూ వాటిలో లొసుగులను కప్పిపుచ్చుతూ అమాయక ప్రజలకు వీటిని అధిక ధరలకు అంటగట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై దళారీలు అమ్ముతున్న ఈ భూముల్లో ప్రభుత్వ బంజర్లు, నదీ గర్భాలు, చెరువులు కోనేరులు, గ్రామకంఠం స్థలాలు ఉన్నాయన్నారు. ఈ భారీ భూ కుంభకోణం అధికార పార్టీ కనుసనల్లోనే జరుగుతుందన్నారు. చిట్టివలస జూట్ మిల్ యాజమాన్యం చేస్తున్న ఈ భూకబ్జాలు అన్నింటికీ అధికార యంత్రాంగం ఏ విధంగా సహకరిస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ పక్క నష్టపరిహారం చెల్లించకుండా కార్మికులను ఇప్పటికే మోసం చేసిన యాజమాన్యం, ఇప్పుడు కొత్తగా ఆస్తుల అమ్మకం పేరిట అనేక మంది ప్రజలను కూడా దారుణంగా మోసం చేస్తున్న విషయాన్ని ఆధారాలతో సైతంగా జిల్లా కలెక్టర్కు మరియు ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వివాదాస్పద స్థలాలు కొని మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న జూట్ మిల్ క్వార్టర్ నుంచి కార్మిక కుటుంబాలను ఖాళీ చేయించాలని యాజమాన్యం చూడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న ఈ క్వాటర్లపై మిల్లు యాజమాన్యానికి ఎలాంటి హక్కు లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. క్వార్టర్లో నివాసం ఉంటున్న కార్మికుల కుటుంబాల జోలికి వస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఒకటో వార్డు అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు, రెండోవార్డ్ అధ్యక్షుడు బడిగంటి నీలకంఠం, సీనియర్ నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, తమ్మిన సూర్యప్రకాశ్, పిల్ల రాజేష్, జోగ సన్యాసిరావు, దిండి వెంకటేష్, మద్దిల సుబ్బారావు, పల్లా అప్పల కొండ, అడ్డగర్ల రవి కుమార్, పిట్టా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకానికి అర్హత ఉన్న వారిని గుర్తించండి : సర్పంచ్ లక్ష్మి



భీమునిపట్నం, జూన్ 23,ప్రభాతవార్త

సంక్షేమ పథకానికి అర్హత ఉన్న ప్రతి పేదవారిని గుర్తించి జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేయాలని ఆనంద పురం సర్పంచ్ చందక లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఆనందపురం గ్రామం రైతు భరోసా కేంద్రములో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని కానీ అర్హులై ఉండి కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఏ సంక్షేమ పథకమైన రానీ వాళ్ళు ఎవరైనా ఉన్నట్టయితే వెంటనే ఆ పరిధిలో ఉన్న వాలంటీర్లు గుర్తించి సచివాలయం సిబ్బందికి తెలియచేసి జులై ఒకటో తారీకున అనందపురం గ్రామంలో జరుగుతున్న జిల్లాస్థాయి జగనన్న సురక్ష కార్యక్రమంలో తెలియజేసి వాళ్లకి లబ్దిపొందే విధంగా ప్రతి ఒక్క వాలంటరీ, సచివాలయం సిబ్బంది పనిచేయాలన్నారు. గ్రామ వైస్ సర్పంచ్ రమణమ్మ, షిణగం రామారావు, పంచాయితీ సెక్రెటరీ శ్రీరామమూర్తి గ్రామ నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను వేగవంతం చేయండి : ఎంఈఓ బాబురావు

హుకుంపేట, జూన్ 23, ప్రభాతవార్త



నాడు-నేడు పథకం ద్వారా నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక ఎంఈఓ బాబురావు ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని మాసాడ గ్రామాల్లో నాడు-నేడు పథకం ద్వారా నిర్మిస్తున్న నూతన పాఠశాల భవనలను ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన బోడిగాపుట్టు పాఠశాల తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ బోడిగాపుట్టు పాఠశాలలో ఉపాధ్యాయులు అందరూ విధిగా హాజరవుతున్నారని, మధ్యాహ్న భోజన పథకం అమలుపై పిల్లల తల్లిదండ్రులకు అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా జరుగుతుందని, దీనికి సంబంధించిన రిజిస్టర్లన్నీ సక్రమంగా ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారని ఎంఈఓ చెప్పారు. ఆ గ్రామస్తులు కూడా ప్రతిరోజు ఉపాధ్యాయులు సక్రమంగా సకాలంలో పాఠశాలకు హాజరై విధులు చేపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు

హుకుంపేట, జూన్ 23, ప్రభాతవార్త

జగనన్న సురక్ష పథకంతో అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు అందుతాయని, ఇక అందరి సమస్య పరిష్కారం అవుతుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. శుక్రవారం జగనన్న సురక్ష పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రాలలోని ఎంపిడీవో కార్యలయంలో ఎంపిడీవో వెంకటరావు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శిలు, గ్రామ వాలింటిర్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై గ్రామ వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి జగనన్న సురక్షపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా మారుమూల గ్రామల గిరిజనుల సమస్యలు తీరనుందని అన్నారు. గ్రామల్లో వాలింటీర్లు వాళ్ళకు కేటయించిన గృహాలను సందర్శించి ఆయ కుటుంబసభ్యుల అవసరాలను గుర్తించి వారిచే దరఖాస్తు చేయించాలని ఆ దరఖాస్తులను సంబంధిత డాక్యుమెంట్లతో సచివలలయంలో ఆన్లైన్ చేయించి వారికి కావల్సిన ధృవపత్రాలు అం దించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన కోరారు. అనంతరం నిత్యం ప్రజల మధ్య ఉంటు ప్రజలకు సేవ చేస్తున్నందుకు గుర్తించి వాలంటీర్లకు అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు, జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం, వాణిజ్య విభాగం జిల్లా అధ్య క్షుడు ఒంటుబు సామ్యేల్, మండల తహశీల్దార్ రాజ్యాలక్ష్మి, సొసైటీసీ బ్యాంకు చైర్మెన్ రామకృష్ణా, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎం.విశ్వేశ్వరరావు. ఐసిడిఎస్ సీడీపీవో బాలచంద్రామణి దేవి, ఈవోపీఆర్ డి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మేభ త్రాగునీటి స్కీమ్ అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### మేభకు త్రాగునీటి సదుపాయం కల్పించాలి

హుకుంపేట, జూన్ 23, ప్రభాతవార్త



మండలంలోని, సూకూరు పంచాయితీ, మేభ గ్రామంలో 9 లక్షల నిధులతో, నిర్మాణం చేపట్టిన త్రాగునీటి గ్రావిటీ స్కీమ్ పైప్‌లైన్ నుఅసంపూర్తిగా నిర్మించి, గ్రాంట్ సొమ్మునంత కాజేతపై తక్షణమే విచారణ జరిపి, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేభ గ్రామస్తులు ఐటీడీఏ గ్రీవెన్స్‌లో కలెక్టర్ సుమీత్ కుమార్, ఐటీడీఏ పీఓ అభిషేక్‌లను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ గ్రామంలోని గిరిజన ప్రజల దాహం తీర్చేందుకు రూ.9లక్షల రూపాయలు మంజూరైతే పంచాయితీ సెక్రెటరీ వాటర్ ట్యాంక్ కట్టి, పైపులు వేసి, ఊట వద్ద కుండి నిర్మించకుండా, నిధులు డ్రా చేసుకుని, అసంపూర్తిగా నీళ రాకుండా చేశారన్నారు. సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుని, గ్రామానికి నీళ్లు అందించాలని కోరారు. లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతగిరి, సీపీఎం పార్టీ జడ్పీటీసీ దీసరి గంగరాజు, హుకుంపేట గ్రామస్తులు కూడ బాలన్న, జన్ని మత్స్య రాజు, బోయిని ప్రవీణ్, బోయిని మత్స్య రాజు, నందోలి రామారావు, నందోలి ఈశ్వర్ రావు, కొర్ర రాజుబాబు పాల్గొన్నారు.

## చేతగాని ప్రభుత్వానికి చరమగీతం పాడాలి : రాష్ట్ర టిడిపి మాజీ అధ్యక్షులు కళా వెంకట్రావు



ఎస్.రాయవరం, జూన్ 23, ప్రభాతవార్త

చేతగాని మాటలతో ప్రజలను మోసం చేసి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, చేతగాని ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని రాష్ట్ర తెదేపా మాజీ అధ్యక్షులు కళా వెంకట్రావు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీకి తెదేపా చేతిలో ఓడిపోతామనే భయం పట్టుకుందని ఆయన అన్నారు.మండల కేంద్రమైన ఎస్.రాయవరం గ్రామంలో జరిగిన భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల చంద్రబాబు నాయుడుకు యువనాయకుడు లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి వైకాపా శ్రేణులకు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. ఈ దుష్ట ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక రెండు లక్షల నలభై వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి వచ్చిన తర్వాత యువత చేతిలో చిప్ప పెట్టిన ఘనుడు ఈ ముఖ్యమంత్రి అని అన్నారు. ఈ సమావేశంలో మాట్లాడిన పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో చూసి భయపడుతున్న వైకాపా వాళ్ళు బయటికి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని, పైగా కాపీ పేస్ట్ అంటూ విమర్శిస్తున్నారని, సంక్షేమానికి, విజన్‌కి కాపీరైట్ కలిగిన చరిత్ర చంద్రబాబుదని ఆమె అన్నారు. ప్రస్తుతం ఆరు పథకాలతో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకి భయపడుతున్న ఈ పేటిఎం బ్యాచ్ రాబోయే దసరాకు పూర్తి మేనిఫెస్టోను చంద్రబాబు ప్రవేశపెట్టి సంక్షేమం అంటే, విజన్ అంటే ఏంటో చూపిస్తారని, కావున ప్రతీ ఒక్కరు తెదేపాకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, తెలుగుదేశం పార్టీ అంటే పేదల, బడుగు బలహీన వర్గాల పార్టీ అని, వచ్చే ఎన్నికల్లో మన సత్తా చూపించి ఈ రాష్ట్రాన్ని ఆ సైకో పాలన నుండి విముక్తి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షులు బుద్ధా నాగ జగదీశ్వర్రావు, మాజీ ఎమ్మెల్యేలు పప్పల చలపతిరావు, గవిరెడ్డి రామునాయుడు, విజయనగరం జిల్లా తెదేపా అధ్యక్షులు కిమిడి నాగార్జున, భీమిలి తెదేపా ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, యలమంచిలి తెదేపా ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి లాలం కాశీ నాయుడు, నాలుగు మండలాల మండల తెదేపా అధ్యక్షులు అమలకంటి అబద్ధం, పెదిరెడ్డి చిట్టిబాబు, కొప్పిశెట్టి వెంకటేష్, జానకి శ్రీను, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గుర్రం రామకృష్ణ, మాజీ ఎంపిపి వినోద్ రాజు, మండల తెదేపా మాజీ అధ్యక్షులు వెంకట్రాజు, ఎరకయ్య, కురందాసు నూకరాజు, కోన అప్పలరాజు, పాయకరావుపేట తెలుగు మహిళా అధ్యక్షురాలు రమాదేవి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సారా నివారించేందుకు ర్యాలీ

నక్కపల్లి, జూన్ 23, ప్రభాతవార్త



సారాను నివారించేందుకు ఆ గ్రామ యువత నడుం బిగించి పెద్దలందరిని ఏకం చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బంగారమ్మపేట గ్రామంలో శుక్రవారం సాయంత్రం సారాను అరికట్టేందుకు ప్రతిఒక్కరు వారివారి వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ నెల 30 తరువాత గ్రామంలో ఎవరు సారాను తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవనీ గ్రామస్థులను హెచ్చరించారు. గ్రామంలో అందరు సమక్షంలో సారాకి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసల నర్సమ్మ, ఎం.పి.టి.సి చేపల రాజుగురువులు, సచివాలయ పోలిసు ఆధికారిని సునీత, మాజీ సర్పంచ్ కొవిరి గంగాధర్, చేపల మురళి, కోడ ఏసు, కొవిరి స్వామి, పేర్ల శ్రీను, యజ్జల కాశీరావు, పేర్ల గోవిందు, సిరిపిన శ్రీను, కొవిరి మన్నియ్య, గోసల్ ఆనంద్, చేపల శివాజీ, విజయ్, మహేష్, మనోహర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బివికె పాఠశాల భవనం ప్రారంభం



అరకులోయ, జూన్ 23, ప్రభాతవార్త

అరకులోయ విజ్ఞాన భారతి (బి.వి.కె) ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో మొదటి అంతస్తు భవనమును శుక్రవారం ప్రారంభించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఏవిఎస్ ఆచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల మొదటి అంతస్తు భవనమును విశాఖపట్నం రౌండ్ టేబుల్ ఆర్థిక సహకారంతో నిర్మించమన్నారు. కాగా ఈ భవనమును భారతీయ విద్యా కేంద్ర కార్యదర్శి రెడ్డి నాయుడు అధ్యక్షతన ఏపిటియుఎస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా చైర్మన్ గంగిరెడ్డి కొరివి ప్రారంభించారు. ఇదిలా ఉండగా 2022-2023 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన పి.యామినిని పాఠశాల ప్రిన్సిపల్, ముఖ్య అతిథులు సిబ్బంది అభినందించారు. పాఠశాల భవనం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రౌండ్ టేబుల్ తదితర విభాగాల సభ్యులు, పాఠశాల కరస్పాండెంట్ పిగోపినాథ్, ప్రబంధ కారిణి సభ్యులు ఎస్.అప్పలరాం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం అవగాహన కార్యక్రమం



రంపచోడవరం, జూన్ 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం పంచాయితీ కార్యాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రంపచోడవరం, రంప, ముసిరిమిల్లి పరిధిలోని సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లతో మండల స్పెషల్ ఆఫీసర్ డి.సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సేవలు ఉచితంగా సచివాలయం ద్వారా అందించడం జరుగు తుందని తెలిపారు. ప్రతి వాలంటీర్ తమ పరిధిలోని గృహాలలో ఈ సేవలు గురించి తెలియజేయాలని గతంలో టెక్నికల్ ప్రాబ్లమ్స్ వలన అర్హులైన వారికి పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే వారందరికీ పథకాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుందని అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ది అందుకుండా మిగిలిపోకూడదు అన్న తపన తాపత్రయంతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి వాలంటీర్ తమకు కేటాయించిన గృహాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి అందేలా చూడాలన్నారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ వివాహ ధృవీకరణ పత్రాలు, ఆధార్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం, సిసిఆర్సి కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వంటి మొదలైన 11 రకాల సర్వీసులు ఏటువంటి ఫీజు లేకుండా ఉచితంగా అందజేయడమే జగనన్న సురక్ష పథకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పండా వెంకటలక్ష్మి జడ్పిటిసి, బంధం శ్రీదేవి ఎంపీపీ, కొమ్మిశెట్టి బాలకృష్ణ వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, కుమార్ తహశీల్దార్, పి.వెంకటేశ్వరరావు డిప్యూటీ తహశీల్దార్, పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## వేములపూడి ఏపి మోడల్ స్కూల్లో 7,8,9 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నర్సీపట్నం, జూన్ 23, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి ఏపి మోడల్ స్కూల్లో 7,8,9 తరగతులలో మిగులు సీట్లకు రిజర్వేషన్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు సంధ్యా రాణి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఆసక్తి గల తల్లిదండ్రులు ఏపి మోడల్ స్కూల్ వేములపూడిలో ఆఫ్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ద్వారా సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు ఏపి మోడల్ స్కూల్ వేములపూడి ప్రధానోపాధ్యాయుల వారిని సంప్రదించాలని కోరారు.

## భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలి

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, జూన్23, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు చేపట్టిన భవిష్యతుకు గ్యారంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. ఈ నెల 24న ఉదయం మాకవరపాలెం మండలం శెట్టిపాలెం వద్ద నర్సీపట్నం నియోజకవర్గంకు యాత్ర వస్తుందన్నారు. ఈ బస్సులో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంకు చెందిన సీనియర్ నాయకులు వస్తారని, అక్కడ నుంచి రాచపల్లి జంక్షన్ వద్ద గల కామేశ్వరమ్మ అమ్మ వారిని దర్శనం. అనంతరం ఈ బస్సు యాత్ర నర్సీపట్నం మీదుగా నాతవరం మండలం యర్రవరం చేరుకొని అక్కడ రైతు సదస్సు నిర్వహిస్తారన్నారు. అక్కడ నుంచి సాయంత్రం 4గం.ల నర్సీపట్నం బంగార్రాజు థియేటర్ వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బహిరంగ సభలో ప్రభుత్వ అరాచకాలను వివరించడంతో పాటు మ్యానిఫెస్టోను వివరించడం జరుగుతుందన్నారు. కావున బస్సుయాత్రను, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూన్23, ప్రభాతవార్త

అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ మున్సిపాలిటీ 20వ వార్డు కృష్ణాపురం, కల్లెంపూడి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికి హారతులు పట్టారు. అనంతరం ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అర్హులకు నేరుగా అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, మున్సిపాలిటీ జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీమం, మున్సిపల్ కమిషనర్ కనకారావు, అయ్యక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, ముస్లిం సంచార జాతుల డైరెక్టర్ చోటి, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సీపట్నం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం నందు శాకంబరీ ఉత్సవాలు

నర్సీపట్నం, జూన్23, ప్రభాతవార్త



నర్సీపట్నం శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం నందు శాకంబరీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. 28న బుధవారం దశమి సందర్భంగా ఆకుకూరలతో అమ్మవారి అలంకరణ జరుగును. 29న గురువారం ఏకాదశి సందర్భంగా పళ్ళు, కూరగాయలతో అలంకరణ చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మంది కూడా పాల్గొని ఆ అమ్మవారి కరుణాకటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ కోరారు.



## నీళ్ళు లేక విద్యార్థులకు ఇబ్బందులు

చింతపల్లి, జూన్ 23, ప్రభాతవార్త

చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు గత కొద్దీ రోజులుగా త్రాగునీరు లేకపోవడంతో గ్రామ పంచాయితీ ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు ఆశ్రమ పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థినులు ఉండగా వారికి త్రాగునీటి కోసం అధికారులు రెండు బోర్లను ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల ఒక బోరు మరామ్మత్తులకు గురికాగా మిగిలిన ఒక బోరు విద్యుత్ అంతరాయం తదితర కారణంగా అంతంత మాత్రమే నీటిని అందిస్తుంది. దీంతో విద్యార్థినులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం స్థానిక సర్పంచ్ దురియా పుష్ప లత జెడ్పిటిసి పోతురాజు బాలయ్యల దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించి హుటాహుటిన గ్రామ పంచాయితీ ట్యాంకర్లతో విద్యార్థినులకు నీటి సరఫరాను అందించారు. అయితే తమ ఆశ్రమ పాఠశాలకు శ్వాతంగా నీటి బోర్లను ఏర్పాటు చెయ్యాలని విద్యార్థులు కోరుతున్నారు.

## మన్య ప్రాంతంలో సమస్యలను పరిష్కరించాలి

చింతపల్లి, జూన్ 23, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా మన్య ప్రాంతంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సమక్షంలో వివరించడం జరిగిందని ఎంపీపీ అనూష దేవి తెలిపారు. ఈ మేరకు ఆమె ఆయన కార్యాలయం లో కలిసి ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు నివాస గృహాలు ఉండేలా చూడాలని, గర్భిణులకు, డోలీమోతలు లేకుండా, ప్రతామ్నాయ లేర్పాట్లు చేయాలని, మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యాలు కల్పించాలని, ఎంపీటీసీలకు ఎంపీపీలకు, గౌరవ వేతనం పెంచి సకాలంలో అందించాలని ఆమె సజ్జల రామకృష్ణారెడ్డిని కోరారు.

## వర్షాకాలంలో రైతులు పచ్చ రొట్ట ఎరువులు వాడాలి



పద్మనాభం, జూన్ 23, ప్రభాతవార్త

మండలంలో రైతులు వర్షాకాల సమయంలో జనము జీలుగ, పిల్లి పెసర పచ్చ రొట్ట ఎరువులు వాడడంచే నేల సారవంతమవుతుందని పద్మనాభం మండల వ్యవసాయ అధికారి ఎంవిఎస్ చలనం తెలిపారు. నేలలో కర్బన పదార్థం పెరిగి పోషకాలు లభ్యమగునని నత్రజని శాతం పెరిగినని నేలలో నీటిని నిల్వ చేసే సామర్థ్యం పచ్చ రొట్ట ఎరువుల వాడకం వల్ల నేల కోత అరికడుతుందని తెలిపారు. పోషకాలు భూమి అడుగు భాగంలోకి వెళ్లకుండా నేల భౌతిక రసాయన సామర్థ్యాన్ని పెంచుతుందని అందచే రైతులు పచ్చ ఎరువులను ఈ కాలంలో వాడాలని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల నిర్మూలనపై అవగాహన

పీఎం పాలెం, జూన్ 23, ప్రభాతవార్త



జోన్-2, 6వ వార్డులోని చంద్రంపాలెం హైస్కూల్ నందు జోనల్ కమీషనర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్-2023, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన, ఫ్రైడే-డ్రైడే, సీజనల్ వ్యాధుల నిర్మూలన, తడి, పొడి ప్రమాదకర చెత్త విభజన గురించి 3 వేల మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పీఓ రమణమ్మ, డీపీఓ ప్రసాద్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్, మలేరియా ఇన్‌స్పెక్టర్, స్టాఫ్, యుసిడి సిబ్బంది, వార్డు పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాయితీపై కంది విత్తనాలు పంపిణీ

ఇచ్ఛాపురం, జూన్ 23 ప్రభాతవార్త



జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద రైతులకు పప్పుదినుసుల సాగు పెంచేందుకు రాయితీపై కంది విత్తనాలు అందిస్తున్నట్లు వ్యవసాయాధికారి పి.శ్రీదేవి చెప్పారు. ఈ మేరకు మండలానికి 8 క్వింటాళ్ల విత్తనాలు కేటాయించగారైతు భరోసా కేంద్రానికి 44 కిలోలు చొప్పున కేటాయించారు. శతశాతం రాయితీపై వీటిని అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి ప్రతినిధి ఉప్పాడ రాజారెడ్డి, ఎంపీపీ ప్రతినిధి కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, చిట్టిబాబు, ఆనంద్, త్రినాధ్, నీలాపు సారధి, ఇసురు తులసీరాం, లిట్టు పాడి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష విజయవంతం చేయాలి

ఇచ్ఛాపురం, జూన్ 23 ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమం నెలరోజుల పాటు మున్సిపాలిటీలో విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపుకార్యాలయంలో ప్రారంభించిన కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, వైస్‌చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు బచ్చు జగన్, పి.తేజేశ్వరరావు, టెంక లోకేష్, ప్రత్తి అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## బెనుగానిపేటలో మా అంబికాదేవి మందిర ప్రతిష్ట మహోత్సవాలు

ఇచ్ఛాపురం, జూన్ 23 ప్రభాతవార్త

ముచ్చింద్ర పంచాయతీ బెనుగానిపేట గ్రామంలో మా అంబికాదేవి మందిర పునః ప్రతిష్ట కార్యక్రమాలు ఈనెల 25 నుంచి 28 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. 72 గంటల హరినామ సం కీర్తన, మహామంత్ర జపంతో పాటు ప్రతిష్ట, యజ్ఞం, పూర్ణాహుతి ఉంటుందని చెప్పారు.

## మండలానికి రూ.25లక్షల నిధులు మంజూరు

ఇచ్ఛాపురం, జూన్ 23 ప్రభాతవార్త

మండలానికి 25.50లక్షల నిధులు మంజూరైనట్లు జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ చెప్పారు. 15వ ఆర్థిక సంఘం టైడ్ శానిటేషన్ గ్రాంట్ నుంచి నిధులు విడుదల చేస్తూ జిల్లాపరిషత్‌సీఈఓ ఆర్.వెంకటరామణ్ ఉత్తర్వులుజారీ చేశారని చెప్పారు. తహశీల్దార్ కార్యాలయంలో టాయ్‌లెట్ల నిర్మాణం, లొద్దపుట్టి, పాయితారి, ముచ్చింద్ర, బలరాంపురం, కొత్త శాసనాం, కేదారిపురం, బూర్జపాడు, కీర్తిపురం, మండపల్లిలో డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు చెప్పారు.

## మోడల్ స్కూల్‌లో మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, జూన్ 23 ప్రభాతవార్త

పురుషోత్తపురం ఏపీ మోడల్‌స్కూల్‌లో 7,8, 9 తరగతుల్లో మిగులు సీట్లు భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.శివప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఈనెల 28లోపు పాఠశాలలో ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 30న ప్రవేశపరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తామని పూర్తి వివరాలకు 7013636610 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## రైతులు వ్యవసాయం చేయలేకపోతున్నారు

టెక్కలి, జూన్ 23 ప్రభాతవార్త



గత నాలుగు సంవత్సరాలుగా రైతులు వ్యవసాయం చేయలేకపోతున్నారని, మళ్లీ రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఈ ప్రభుత్వం తీసుకు వస్తుందని తెదేపా రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజ రాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ మేరకు రైతులకు అన్యాయం చేస్తున్న ప్రభు త్వ వైఖరికి నిరసిస్తూ అచ్చెన్నాయుడు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. తెదేపా ప్రభుత్వ హయాంలో సమావేశాలు నిర్వహించి రైతులకు ఎలాంటి సదుపాయాలు కల్పించాలని చర్చించేవాళ్లు కాని ఈ ప్రభుత్వానికి వంశధార కాలువలు కూడా శుభ్రం చేయడానికి తీరిక ఉడటం లేదని విమర్శించారు. నియోజకవర్గం రైతు కమిటీ నాయకులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాలు నివారణపై దృష్టి సారించాలి : ఎస్పీ

నందిగాం, జూన్ 23 ప్రభాతవార్త

రహదారి ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్‌పి రాధిక ఆదేశించారు. నందిగాం పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి వివిధ అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. గ్రామాల్లో శాంతిభద్రతలపై కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. తనిఖీల్లో టెక్కలి డిఎస్పీ బాలచంద్రారెడ్డి, సీఐ చంద్రమౌళి, నందిగాం ఎస్సై మహమ్మద్ అమీర్‌ఆలీ ఉన్నారు.

## జగనన్న సురక్షను వర్చువల్‌గా ప్రారంభం

సంతబొమ్మాళి, జూన్ 23 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెల్సిందే. జగనన్నకు చెబుదాం కొనసాగింపుగా ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు అర్హులైన వారికి రాని వారి కోసం జగనన్న సురక్ష శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్ ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. దీనిలో భాగంగా సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్ష వర్చువల్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నారని తెలిపారు. అలాగే 11 రకాల సేవల్ని ఎలాంటి సర్వీస్ చార్జీలు లేకుండా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతృప్తిస్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా నెలరోజులు పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. గృహాలను సందర్శించి కుటుంబాలతో మమేకం అవుతామని తెలిపారు. అర్హులై ఉండి ఏ ఒక్కరు లబ్ధి అందకుండా మిగిలిపోకూడదనే తపనతో ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా దాన్ని పరిష్కరించాలని చిత్తశుద్ధితో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లా జగనన్న సురక్ష ప్రారంభం జరిగిందని ఆయన ఈ సేవలను అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చలమయ్య, ఎంపీడీఓ ప్రమీల, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు కెల్ల జగన్నాయకులు (గోవింద్), సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం ప్రారంభం

సోంపేట, జూన్ 23 ప్రభాతవార్త



వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రజల కోసం ఇప్పటికే వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ఆ పథకాలన్నీ అమలు జరుగుతున్నాయా లేదో ఎప్పటికప్పుడు సమీక్ష కార్యక్రమం చేపడుతుంది. తాజాగా జగన్ సర్కార్ ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు అర్హులైన పథకాలు రాని వారి కోసం మరో కొత్త కార్యక్రమం జగనన్న సురక్ష పేరుతో గడప వద్దకే ప్రభుత్వం సేవలను అందించే బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించిన ఈ కార్యక్రమం సోంపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బి.వెంకటరమణ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఎలాంటి సర్వీసు ఫీజు లేకుండానే కుల, స్థానికత, ఆదాయం, వివాహం, జననం, మరణ సర్టిఫికెట్లతో పాటు ఆధార్‌కార్డులు, మొబైల్‌నెంబర్ మార్పు వంటి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో పాటు పీఏపీఆడీ టి.వాసు, పీఆర్ఏఈ రమేష్, ఏపీఓ ప్రమీల, ఏపీపీఓ ఎనిపీపీఓ కె.గోవిందు రాజులమ్మ, ఏపీఎం రమణమ్మ, పలాసపురం సర్పంచ్ టి.జోగారావు, వార్డు మెంబర్ ఢిల్లీ పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ లోతుగెడ్డ

కొత్తూరు, జూన్ 23 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం పారాపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ నాయకులు కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సత్వర పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి పథకం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందాలని ఒక వేళ ఎవరికైనా అందని పక్షంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పొందే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమమని అన్నారు.కార్యక్రమంలో కొత్తూరు మండల ఎంపీపీ సవర సావిత్రమ్మ, వైస్ ఎంపీపీ ఎల్.తులసీ వరప్రసాదరావు, ఎంపీడీఓ ఎం.పావని,తహశీల్దార్ చక్రవర్తి,ఈఓపీఆర్డీ కె.కృష్ణారావు, ఎస్సై శివారెడ్డి, స్థానికసర్పంచ్ కుంచాల రత్నాలమ్మ, ఎంపీటీసీ పనమి లక్ష్మీనారాయణ, కలిగాం సర్పంచ్ సవసల కోటేశ్వరరావు, మెట్టూరు బిట్ 3 ఇరపాడు సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు, మాకవరం ఎంపీటీసీ చీకటి వీర్రాజు, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్, మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, సవర రమేష్, కేపాన విక్రమ్, వివిధ శాఖల అధికారులు, గ్రామసచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సైన్స్ అవార్డులు రద్దు చేయడం శాస్త్ర పురోగతికి అవరోధం

నరసన్నపేట, జూన్ 23 ప్రభాతవార్త



సైన్స్ అవార్డులు రద్దు చేయడం శాస్త్ర పురోగతికి అడ్డుకట్ట వేయడమేనని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్ అన్నారు. నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు సైన్స్, హెల్త్ రంగాల్లో అవార్డులను నిలిపివేయాలని ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ తీసుకున్న నిర్ణయం సరి కాదని, ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని జనవిజ్ఞాన వేదిక డిమాండ్ చేస్తోంది. సైన్స్ అవార్డులను రద్దుచేయడం అంటే వారు తమ రంగాల్లోచేసిన కృషికి కనీస గుర్తింపు లేకుండా వారిని అవమానించడమేనని అన్నారు. ఇప్పటికే భారత ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నడుస్తున్న విజ్ఞాన్ ప్రసార్ సంస్థను భారత ప్రభుత్వం మూసేయాలనే నిర్ణయం తీసుకుందని, మరి ఇలాంటి చర్యలు పాలకులు తీసుకుంటూ దేశం ప్రగతి పధాన నడుస్తుందని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ఇలాంటి చర్యలను మేధావులు, శాస్త్రవేత్తలు, శాస్త్ర ప్రచార సంస్థలు ఖండించాలని జన విజ్ఞాన వేదిక విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. నరసన్నపేట పర్యటనలో భాగంగా ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు పైడి వెంకటరావు, హర్షవర్ధన్‌శర్మ, జెవివి జిల్లా నాయకులు సాయి శ్రీనివాస్, దంత లక్ష్మణరావు, కె.అశోక్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం జగనన్నకు రెండు కళ్లు

### వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆమదాలవలస, జూన్ 23 ప్రభాతవార్త



నాలుగేళ్ల జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా పరుగులు తీసిందని అభివృద్ధి, సంక్షేమం జగనన్నకు రెండు కళ్లు అని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాల వలసలో జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు ఆదిరెడ్డితో కలిపి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ 2014-19 చంద్రబాబు పాలనలో కోటి మంది ప్రజలు కటిక పేదరికంలోకి వెళ్లారని, గ్రామీణ బాలలు పౌష్టికాహార లోపంతో బాధ పడేవారని, ప్రతి ఆరుగురు చిన్నారుల్లో ఒకరు ప్రాథమిక విద్యకు దూరం కాగా, ప్రతి ఆరుగురిలో ఒక బాలిక మాధ్యమిక విద్యకు దూరమయ్యారని, సుమారు 5వేలు ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసిన ఘనుడు చంద్రబాబు అని, చంద్రబాబు విద్యాశాఖకు ప్రతి సంవత్సరం కేటాయింపులు తగ్గించేవారని, చంద్రబాబుహయాంలో 93శాతం రైతులు అప్పుల్లో ఉండే వారని, స్వయం సహాయక బృందాలలో గల 78 లక్షల మహిళలు అప్పుల్లో కూరుకుపోయి ప్రతి 5గురి లో ఒక మహిళ ఉపాధి కోల్పోయిందని, 89 లక్షల మందికి సొంత ఇల్లు గాని, భూమి గాని లేకుండా ఉన్నారని వీరందరి కోసం చంద్రబాబు ఏమీ చేయలేదని చింతాడ రవికుమార్ అన్నారు. అందుకే జగ నన్న విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా అభ్యున్నతి, పేదరిక నిర్మూలన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రాన్ని అనేక సూచికల్లో మొదటి స్థానంలో నిలిపారని రవికుమార్ అన్నారు. ప్రతిపక్షాలు రోడ్లపై విషప్రచారాలు చేస్తున్నాయని, 2014-19 చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో 6670 కిలోమీటర్ల రోడ్లు వేస్తే జగనన్న ఈ నాలుగేళ్లలో 7273 కిలోమీటర్ల రోడ్లు వేయించారని, తాను ఇచ్చిన గణాంకాలన్నీ కేంద్ర ప్రభుత్వ నీతిఆయోగ్, రిజర్వ్ బ్యాంక్, కేంద్ర సమాచార కమీషన్, రాష్ట్ర సమాచార కమీషన్, కేంద్ర వ్యవసాయ, పారిశ్రామిక శ్వేతపత్రాల నివేదికలని రవికుమార్ తెలిపారు. వైసీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు ఆదిరెడ్డి, కొప్పల ఈశ్వరరావు, ముద్దాడ ఈశ్వరరావులు పాల్గొన్నారు.

## దేవుళ్లు జోలికి వస్తే పుట్టగతులుండవు

### టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్

ఆమదాలవలస, జూన్ 23 ప్రభాతవార్త



రాజకీయ నాయకులు దేవుళ్ల జోలికి వస్తే వారికి పుట్టగతులుండవని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో నేరాలు-ఘోరాలు జరుగుతున్నాయని, అలాగే ఆమదాలవలస నియోజకవర్గంలో స్పీకర్ సీతారాం చేస్తున్నారని ప్రజలు ఇందుకేనా నీకు ఓటు వేసి గెలిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో వెంకటేశ్వరస్వామి జోలికి వచ్చిన రాజశేఖర్‌రెడ్డికి అప్పట్లో ఏమి జరిగిందో అదే పరిస్థితి నీకు వస్తుందని, దేవుళ్ల జోలికి వస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇసుక, ల్యాండ్ మాఫియా, నిరుద్యోగుల నుంచి అన్ని ప్రభుత్వ శాఖల నుంచి దోచుకున్న అవినీతి సొమ్ము ఇంకా చాలాదా అని ధ్వజమెత్తారు. శ్రీపోలపోలమ్మ కమిటీ సభ్యులు మర్ధవంతంగా పని చేయాలని అన్నారు. గుడి లాకర్ తాళాలు ఎవరికి భయపడి తాళాలు అందజేస్తే నేను స్వయంగా రంగంలోకి దిగుతానని అన్నారు. పట్టణంలో ఒక తాబేదారుడి చిట్టా తన దగ్గర ఉందని, రాబోయే రోజుల్లో తాబేదారుడు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఒక తాబిదారుడి కోసం రాజకీయ నాయకులు ఒక ప్రైవేటు దేవాలయం జోలికి వెళ్లరాదని హితవు పలికారు. శ్రీ పోలపోలమ్మ పవిత్ర అమ్మవారు కాబట్టి ఈ గుడిని ఆమె రక్షించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాడ విజయ్‌కుమార్, బోనెల అప్పారావు, తోట రాము పాల్గొన్నారు.

## వడ్డితాండ్రలో జగనన్న సురక్షపై అవగాహన

సంతబొమ్మాళి, జూన్ 23 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎంపీటీసీ ప్రతినిధి కోత సతీష్ అధ్యక్షతన శుక్రవారం అవగాహన సదస్సు సమావేశంలో సచివాలయం పరిధిలోని ప్రతి ఇంటిని జల్లెడ పట్టి వారి సమస్యలు గుర్తించాలని సచివాలయం సిబ్బందికి, గృహ సారథులకు సర్పంచ్ సూచించారు. వచ్చే నెలలో మండలస్థాయి అధికారులతో చేపట్టనున్న కార్యక్రమంలో ప్రతి ఇంటి సమస్యలు తీర్చాల్సి ఉందని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తులసి, వాసవి సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి


మందస, జూన్ 23 ప్రభాతవార్త



మండలం సిరిపురం పంచాయతీలో సర్పంచ్ గుడియా హేమలత సాహు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. అడుగడుగునా మంత్రి సీదిరికి మహిళలు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సిరిపురం పంచాయతీ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సాంకేతిక కారణాలు వల్ల ఏవైనా సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించి తక్షణమే అధికారుల సమక్షంలో పరిష్కారం కల్పించారు. రాబోయే ఎన్నికల్లో మమ్మల్ని పెద్దఎత్తున ఆశీర్వదించాలని, జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరితో పాటు ఎంపీపీ డొక్కరి దానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున సూర్యారావు, ఎంపీడిఓ తిరుమలరావు, జెడ్పీటిసి చంద్రమ్మ, ఏపిఎం గొడబ ప్రసాదరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు సురేష్ పాణిగ్రాహి, ఢిల్లీ జానకిరెడ్డి, ఉపసర్పంచ్ దున్న ముని నరేంద్ర, ఎంపీటీసీ రమేష్‌పాణిగ్రాహి, పొత్తంగి సర్పంచ్ దల్లి కిరణ్‌కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ గున్న రమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యూత్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, శక్తి కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జుత్తు జగన్నాయకులు జయంతి వేడుకలు

మందస, జూన్ 23 ప్రభాతవార్త



మందస మండలం బేతాళపురం గ్రామంలో ఉద్దాన ప్రాంత రాజకీయ చైతన్య రథసారధి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 294 మంది శాసనసభ్యుల్లో నిరుపేద శాసనసభ్యుడు, రైతుబాంధవుడు, మత్స్యకారుల యుగపురుషుడు, అసెంబ్లీలో కిడ్నీ మహమ్మారిపై తొలిసారి గళం విప్పిన నాయకుడు, అదేకిడ్నీ జబ్బుతో అనారోగ్యానికి గురై మననుంచి దూరమైన మన అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న అభివృద్ధి ప్రధాత జుత్తు జగన్నాయకులు 65వ జన్మదినం సందర్భంగా బేతాళపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సమక్షంలో రాజశేఖర్‌రెడ్డి, జగన్నాయకులు విగ్రహాల వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పలువురు నేతలు మాట్లాడుతూ జగన్నాయకులు యొక్క గొప్పతనం కోసం చెబుతూ తన ఆశీస్సులు ఎల్లప్పుడూ మా ఉద్దానం ప్రాంతంపై ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మామిడి సింహాద్రి, ఎంపీటీసీ సూరాడ వాసు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, పిఏసిఎస్ చైర్మన్ సొర ఢిల్లేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ దున్న హరికృష్ణ, మాజీ సర్పంచ్‌లు గుంటూ పార్వతి, కీలు లోకనాథం, కొమర వాసు, వైస్ సర్పంచ్ మోహన్, మాజీ ఎంపీటీసీ మామిడి కృష్ణారావు, సచివాలయం కన్వీనర్ జుత్తు పాపారావు, సీనియర్ నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌కు నగదు వితరణ

కోటబొమ్మాళి, జూన్ 23 ప్రభాతవార్త

మండలం కొత్తపేట పరిధిలోని నూతన తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు కావల్సిన సామాగ్రి నిమిత్తం పలువురు కొంత మొత్తాన్ని వితరణ చేశారు. ఈ మేరకు కొత్తపేట మాజీసర ్పంచ్ స్వర్గీయ జీరు నారాయణరావు సతీమణి చిన్నమ్ముడు 20వేల రూపాయలు అదే గ్రామానికి చెందిన కంబాల అప్పలరాజు వివాహ వార్షికోత్సవం సందర్భంగా మూడు వేల రూపాయలు అందజేశారు.

## చదువుల్లో బాగా రాణించాలి

కంచిలి, జూన్ 23 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలని శ్రీవిజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్.ఆదినారాయణ కోరారు. శుక్రవారం విజ్ఞాన్ పాఠశాలలో చదువుతున్న దాసరి ఓంకార్‌శ్రీనివాస్ 6వ తరగతి ప్రవేశం కొరకుజరిగిన నవోదయ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబర్చి జవహర్ నవోదయకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆదినారాయణతో పాటు ప్రిన్సిపాల్ ఉమా విద్యార్థికి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే ఈ పాఠశాలలో చదువుతూ నవోదయకు శిక్షణ పొంది 30 మంది విద్యార్థులకు నవోదయకు ఎంపికయ్యారని విద్యార్థులు ప్రతిభ కనబర్చడానికి ఉపాధ్యాయ సిబ్బంది కృషి ఎంతో ఉందని అన్నారు. అలాగే మండల విద్యాశాఖాధికారి శివరాంప్రసాద్ విద్యార్థిక అభినందనలు తెలిపారు.

శ్రీకాకుళం వార్త

## ప్రతి గడపకు ఆర్థిక తోడ్పాటు :స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జూన్ 23 ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి గడపకు ఆర్థిక తోడ్పాటు అందుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాల వలస మండలం సేపన్నచంద్రయ్యపేట, కంచరావు వానిపేట, కుమ్మరిపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల దాకా వివిధ పథకాల ద్వారా అందుతున్నాయన్నారు. పిల్లలచదువుల విషయానికొస్తే వారు ఎంత వరకు చదువుకున్నా మొత్తం ఖర్చంతా ప్రభుత్వం భరిస్తుందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో చిన్న చిన్న సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెండి గోవిందరావు, స్థానిక నాయకులు బొడ్డేపల్లి నారాయణరావు,పొన్నాడ కృష్ణారావు, పాతిన వరహాల నరసింహు లు, కూటికుప్పల సన్యాసిరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్న పోలీసులు

కొత్తూరు, జూన్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరులోని బత్తిలి అలికాం ప్రధాన రహదారిలో ఇటీవల కాలంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఈ మేరకు వాహనాలను నిలుపుదల చేసి గతంలో జరిమానాలు బకాయి ఉన్న వాహన చోదకులతో చాలా వరకు జరిమానాలు ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేసే విధంగా చర్యలు చేపట్టారు. అలాగే ట్రిపుల్ రైడింగ్, పత్రాలు లేకుండా రోడ్డుపై నడిపే వాహనదారులపై పెనాల్టీలు వేయడం జరిగింది. ప్రధానంగా యువతపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా వాహన తనిఖీలు జరిపారు. వాహన తనిఖీల్లో పోలీస్ కానిస్టేబుళ్లు ప్రశాంత్‌కుమార్, పాపారావు, వాలి పాల్గొన్నారు.

## పెద్దమడి బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం

మెళియాపుట్టి, జూన్ 23 ప్రభాతవార్త



మండలంలోని పెద్దమడి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా మండల వైస్‌ఎంపీపీ సవర ఆదినాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పెద్దమడి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గేదెల నిఖిత, సవర అనులను శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా గేదెల నిఖితకు అవార్డు లభించడం ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో శిఖరాలను అధిరోహించాలని అన్నారు. స్థానిక సర్పంచ్ తెంబూరు ప్రసాదరావు, విద్యాకమిటీ చైర్మన్ సవర జానకమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఇతర సిబ్బంది, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం

కోటబొమ్మాళి, జూన్ 23 ప్రభాతవార్త



రైతే రాజు, దేశానికి రైతే వెన్నెముక అన్న ప్రసంగాలు తప్పా వైసీపీ ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ ప్రారంభానికి ముందు ప్రజాప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించి వంశధార కాలువకు మరమ్మతులు రైతులకు కావల్సిన విత్తనాలు పంపిణీ చేసేందుకు సమావేశం నిర్వహించి చర్చించుకోవల్సి ఉందన్నారు. గడచిన నాలుగు సంవత్సరాలుగా ఒక్క సమావేశం కూడా నిర్వహించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలే తప్పా వ్యవసాయ యంత్రాలకు ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదన్నారు. వంశధార పనులు 2014-2019 వరకు 70 శాతం టీడీపీ ప్రభుత్వంలో పూర్తి చేశామన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్కశాతం పనులు కూడా పనులు జరగలేదన్నారు. నీరు విడిచిపెడితే వంశధార ప్రధాన కాలువకు లీకులు షట్టర్లు కూడా పోయావని అన్నారు. వంశధార కాలువపై గొల్లూరు దగ్గర అడ్డుకట్ట వేశారన్నారు. గుర్రపుడెక్కలు కూడా పెరిగించకపోవడం విచారకరమన్నారు. జిల్లాలోని మంత్రులకు ప్రణాళిక లేదన్నారు. కాలువ ద్వారా చివరి వరకు నీరు అందించే అవకాశం లేదన్నారు. ఆయకట్టు పరిధిలోని రైతులకు నీరు అందకపోతే రైతుల తరపున పోరాటం తప్పదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వంశధార ప్రధాన కాలువ,పిల్ల కాలువలల్లోని మట్టిని తొలగించాలన్నారు. టీడీపీ హయాంలో ఒక స్వర్ణ యుగమన్నారు. అధిక వర్షాలకు, దోమపోటుకు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. కావల్సిన విత్తనాలు, యంత్రాలు పంపిణీ చేశామన్నారు. ఈ సమావేశంలో టెక్కలి మండలం టీడీపీ మండల శాఖ అధ్యక్షులు బగాది శేషు, రెడ్డి అప్పన్న, అట్టాడ రవిప్రకాష్, ఎల్.చక్రవర్తి, రైతులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి, జూన్ 23 ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో పలువురు వైసీపీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి, పిఏసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామకృష్ణారెడ్డి,జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ కాళ్ల సంజీవరావు, కవిటి హేమరాజు, అక్కురాడ సురేష్, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, జెఇ హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

## జగనన్న సురక్ష రాష్ట్ర ప్రజలకు రక్ష : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జూన్ 23 ప్రభాతవార్త



అర్హులైన వారు ఏ కారణం చేతనైనా మిగిలిపోకుండా ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న మహోన్నత లక్ష్యంతో సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు సంతృప్తిస్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం తీసుకున్న వినూత్న కార్యక్రమం జగనన్న సురక్ష శుక్రవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాతపట్నంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష లాంచింగ్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి వీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాలపరిధిలో, రాష్ట్రంలోని 5.3 కోట్ల మంది పౌరులకు చేరువయ్యేలా నెల రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కుల, మత, వర్గ పార్టీలకు అతీతంగా లంచాలకు వివక్షకు తావు లేకుండా నూటికి నూరుశాతం సంతృప్తిస్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు.

## మోడల్ పాఠశాలలో మిగులుసీట్లుకు ధరఖాస్తులు

కంచిలి, జూన్ 23 ప్రభాతవార్త

కంచిలి మండలం ఎంఎస్‌పల్లి మోడల్ పాఠశాలలో 8వ తరగతి మిగిలిన సీట్లుకు ధర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠ శాల ప్రిన్సిపాల్ ఎన్. శివప్రసాద్ కోరారు. శుక్రవా రం ఆయన ఒక ప్రక టనలో ఈ నెల 28 లోపు అర్హులైన విద్యా ర్థులు పాఠశాల వద్దకు వచ్చి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 30న మోడల్ స్కూల్ లో ప్రవేశపరీక్ష నిర్వహించబడుతుందని అన్నారు. మెరిట్ ఆధారంగా విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామని చెప్పారు






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.